ప్రణతార్తిహరే నిత్యమభీష్టఫలదా భవ.

శ్రీతు...వ్యై నమస్కారాన్.

యస్య...భక్తిహీనం తులసీదేవి. యత్పూజితం మయా దేవి పరిపూర్ణం తదస్తు తే అనయా కల్పోక్తప్రకారేణ కృతయా పూజయా తులసీదేవీ సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు. మయా ఆచరితస్య వ్రతస్య ఫలసిద్ధిరస్తు.

ఇతి పూజావిధానమ్.

మదనద్వాదశీ వ్రతకథా.

శ్రీకృష్ణ ఉవాచ.—నారదాశేషధర్మజ్ఞ లోకానాం హితకారణ, కథయస్వ మహాభాగ వ్రతం సౌవర్ణిసత్తమ ౧. నారద ఉవాచ. వ్రతానాముత్తమం పుణ్యం సర్వసౌభాగ్యకారణం, సర్వసంపత్ప్రదం శీఘ్రం పుత్రపౌత్రప్రవర్ధనమ్ ౨ కార్తికే మాసి సితే పక్షే హ్యేకాదశ్యాముపోషితః, తులసీం చ మహా[illegible] పూజయిత్వా సమాహితః. ౩. పంచ పద్మాః స్థలజ్కృత్య పంచ దీపాన్ ప్రకల్పయేత్, గంధాద్యైశ్చ తస్మై నైవేద్యతాంబూలాని సమర్పయేత్. ౪. ప్రదక్షిణనమస్కారాన్ పంచ పంచ ప్రకల్పయేత్, తదాదిమాసపర్యంతం ప్రత్యహం చ సమాచరేత్ ౫. ఊర్జే మాసి సితే పక్షే హ్యేకాదశ్యాముపోషితః, ప్రాగ్వత్తులసీపూజాం కృత్వా నియమపూర్వకమ్ ౬. రాత్రౌ జాగరణం కుర్యాదథశ్చాయి జితేంద్రియః, తతః ప్రభాతవేలాయాం స్నాత్వా శుచిరలంకృతః. ౭. గుడవేన తు పిష్టేన కారయేత్ పిష్టకత్రయం, ఏకం తులస్యై దత్వా తు బ్రాహ్మణాయైక

మేవచ. ౮ ఉలూఖలేఽస్యత్సంస్థాప్య చేతుమూలేన ఘట్ట
యేత్, యావన్తః తుషరపృషతః స్వశరీరే పతన్తి హి. ౯. తావ
త్స్వబ్దసహస్రాణి స్వర్గే లోకే మహీయతే. శ్రీకృష్ణః పూర్వ
మాచరితం కైస్తు వ్రతమేతత్ఫలైషిభిః. ౧౦. తస్యోదాచరణా
త్కిం వై ఫలం ప్రాప్తం మహామునే. నారదః పురా కశ్చిన్మ
హాతేజా బ్రాహ్మణోఽభూన్మహాప్రభో. ౧౧. వేదశాస్త్రార్థ
తత్త్వజ్ఞో దేవదత్త ఇతి స్మృతః, స కదాచిద్ద్విజశ్రేష్ఠో విచి
న్త్యాస్మీత్యపుత్రకః ౧౨. ఆరాధయామి దేవేశం విష్ణుం త్రై
లోక్యపావనం, ఇతి సంచిన్త్య మనసా తపశ్చక్రేసుదుర్లభమ్.
౧౩. వృద్ధబ్రాహ్మణరూపేణ ప్రాదుర్భూత్వా తదన్తికే, తప
శ్చరన్తం తం దృష్ట్వా విష్ణుః ప్రాహ మహావిభుః. ౧౪. కిమర్థం
కృతమాశ్చర్యం తపో వద మమ ద్విజ, శ్రుత్వా తద్వాక్యమ
చిరాత్ప్రణమ్య శిరసా హరిమ్. ౧౫ దేవదేవ జగన్నాథ త్రాహి
మాం పురుషోత్తమ, అద్యమే సఫలం జన్మ త్వత్పాదాంభోజ
దర్శనాత్. ౧౬. మనీప్సితం చ సఫలం భవిష్యతి న సంశయః,
అపుత్రకో మహాదుఃఖీ శరణం త్వాం వ్రజామ్యహమ్. ౧౭.
పుత్రం దేహి మహాదేవసర్వలోకవరప్రద. నారాయణఉవాచ.
ఆయుర్హీనం సుతం వాపి సుదాం వా మృతభర్తృకామ్. ౧౮.
తయోరేకం వృణీష్వాథ దదామి తవ సువ్రత, దేవదత్తఉవా
చ. స్వగృహం ప్రాప్య భార్యాయా ఏతాం వార్తాం నివేద్యచ.
౧౯. ఉభయోరేకమిచ్ఛామి హ్యాగమిష్యామి కేశవ, ఇతి
ప్రణమ్య శిరసా జగామ స్వగృహం ప్రతి. ౨౦. నివేద్యసమ్య
గ్భార్యాగ్రై బహుధాఽఽలోచ్య చిన్తితః, భార్యోవాచ.
సుతా హి యాచ్యా భోః స్వామిన్ భర్తృహీనాపి చ త్వ

యౌ. ౨౧. తథేత్యుక్త్వా స విప్రేన్ద్రః పున స్తీరం ప్రవిశ్య చ,
నారాయణ నమస్తేఽస్తు పుత్రికాం దాతుమర్హసి. ౨౨. తథే
త్యుక్త్వా మహావిష్ణు రన్తర్ధానం యయౌ తదా, అస్పృష్ట్వా
తం మహావిప్రః పశ్చాత్స్వగృహమాగతః ౨౩. కించిత్కాలే
వ్యతీతే తు పుత్రీ జాతాస్య వై శుభా, సర్వలక్షణసమ్పన్నా
సర్వరోగవివర్జితా. ౨౪. పితుర్గృహేతు సా కన్యా వర్ధితాచ
సురూపిణీ; తతః కాలేతు సమ్ప్రాప్తే వివాహమకరోత్పితా.
౨౫ జన్మాన్తర కృతాత్పాపా త్సా జాతా మృతభర్తృకా,
జననీజనకౌ తస్యా స్తతః స్వర్గమవాపతుః ౨౬. తద్గృహే
విధవా సాపి సర్వధర్మవివర్జితా, నాస్తి నారాయణేత్యుక్తం
వదన్తీ మృతభర్తృకా. ౨౭. అతిథిం నార్చయత్యేవ కదాపి
స్వగృహాగతం, ఏవం కఠినచిత్తా సా స్థితా నిష్ఠురభాషిణీ. ౨౮.
శశ్వదుచ్చార్యతే సాధ్వ్యా మన్నామాధవయా తయా, ఇతి
తుష్టో హృషీకేశో ద్విజో భూత్వా సమాగతః. ౨౯. తామ
యాచత విష్ణుశ్చ తద్వచస్సా బ్రవీత్పునః, కాలోఽనన్నస్యాతిథే
కిమర్థమువమన్యసే. ౩౦. ఇతి బ్రువాణం తం విష్ణుం గత్వా సా లే
పాంశుకం దదౌ, తన్మధ్యే చాఢకం బీజం దృష్ట్వా హరిరవాప
యత్. ౩౧. మృతా కాలేన సా కీటో భూత్వా తత్పృష్ఠభుక్
స్థితా. తతః కదాచిత్తాం స్మృత్వా దేవీం హరిరువాచ హ. ౩౨.
ద్రష్టుం యాస్యామి హే దేవి ఏహి నారాయణాభిధాం,
ఇత్యుక్త్వాఽథ గతే విష్ణౌ సహ తేన రమా యయౌ. ౩౩.
ఆగత్య కిం సుభద్రం తే హరిరిత్యన్వయుఙ్క్త తాం, కీటఉవా
చ. ఏవం తిష్ఠామ్యహం దేవ ప్రసీద జగదీశ్వర. ౩౪. ఇతి ప్రణ
మ్య శిరసా కీటస్తూష్ణీం స్థిత స్తదా, దేవ్యువాచ. కిమర్థ మేషా

కేటోఽభూద్దేవదేవ వదస్వ మే. ౩౫. ఇతి పృష్టస్తయా విష్ణు
స్తస్యై ప్రాప్తమవోచత, తచ్ఛ్రుత్వా కమలా దేవీ తన్మోక్షం
చాప్యపృచ్ఛత. ౩౬. శ్రీభగవానువాచ ఊర్జే మాసి సితే
పక్షే ద్వాదశ్యామస్తి యద్వ్రతం, తద్వ్రతస్య ఫలం కించిద్దా
తుమర్హసి శోభనే. ౩౭. ఇత్యుచ్ఛిష్టఫలేనైవ ముచ్యతే పాప
బంధనాత్, తథేతి శ్రీప్రదా తస్యై కటోఽపి స్త్రీత్వమాప హి.
౩౮. స్త్రీరువాచ. అద్య మే సఫలం జన్మ జీవితం చ సుజీవి
తం, వ్రతాని సఫలాన్యద్య భవత్పాదాబ్జదర్శనాత్. ౩౯.
ఇతి స్తుత్వాఽథ సా నారీ శ్రియం ప్రాహ ముదా యుతా,
అహమేతద్వ్రతం దేవి కరిష్యామి వదస్వ మే. ౪౦. దేవ్యు
వాచ కార్తికే చ సితే పక్షే చైకాదశ్యాముపోష్య చ. తుల
సీం పూజయిత్వాఽథ పుష్పవస్త్రైశ్చ చూర్ణకైః. ౪౧. పుష్ప
ద్వైః ఫలజ్యోత్యా ధూపదీపాదిభిః క్రమాత్, రాత్రౌ జాగరణం
కృత్వా పురాణపఠనాదిభిః. ౪౨. తతః ప్రభాతవేళాయాం
స్నాత్వా ధృత్వాంబరం శుచిః, తులసీం పూజయిత్వాజ్య
కృత్వా వై పత్రకత్రయమ్. ౪౩. ఏకం తులస్యా ఏకం తు
బ్రాహ్మణాయ నివేదయేత్, అవశిష్టం తు యచ్చైకం నిధా
యాలయాంతే స్వయం. ౪౪. ప్రోక్ష్యస్తుమార్గైర్నారీ సా
హ్నాన్యత్పుణ్యజనాన్వితా, కీర్తనీయా మహావిష్ణోః కథాస్త
ద్గతచేతసా. ౪౫. షడ్రసోపేతమన్నం చ దద్యాద్దక్షిణయా
సహ, స్వయం చాపి హి భుంజీయాదిష్టకామార్థసిద్ధయే. ౪౬.
ఏవం పఞ్చాబ్దపర్యన్తమాచరేత్సుసమాహితః, ఆదావంతేచ
మధ్యేచ కుర్యాదుద్యాపనం ముదా. ౪౭. లక్ష్మీవిష్ణ్వోశ్చ

ప్రతిమే కుర్యాచ్ఛక్త్యనుసారతః, గోమయేనానులిప్యాథ స్థ
ణ్డిలం ప్రకల్పయేత్. ౪౮. తన్మధ్యే పంచ కుడవాన్ సంస్థాప్య
శ్వేతతణ్డులాన్, నిక్షిప్య ప్రతిమాయుగ్మం తత్ర నారాయణం
రమామ్. ౪౯. లక్ష్మీనారాయణం దేవం పూజయేత్ప్రీతిపూర్వ
కమ్. అఖండితం నవం వస్త్రమేకైకస్య పృథక్పృథక్. ౫౦.
గన్ధపుష్పాక్షతైర్ధూపైర్దీపైర్నైవేద్యసంయుతైః, నానావిధో
పచారైశ్చ పూజయిత్వా యథావిధి ౫౧ ప్రదక్షిణా నమస్కారాం
శ్చ పంచ పంచ క్రమేణతు, రాత్రౌ జాగరణం కుర్యాద్గీత వా
దనాదిభిః ౫౨. తతః ప్రభాతవేళాయాం నద్యాం స్నాత్వా
సమాహితః, గృహమాగత్య మేధావీ పునః పూజాం సమాచ
రేత్. ౫౩. ఏవంకృత్వా విధిజ్ఞాయ ఆచార్యాయ కుటుంబినే,
సుశీలాయ సుశాన్తాయ ప్రతిమాదానమాచరేత్. ౫౪.
సువాసినీద్వయం పంచదశ బ్రాహ్మణసత్తమాన్, సంతు
తుష్టాన్ భోజనాద్యైర్వస్త్రాద్యైశ్చ విశేషతః ౫౫. బ్రాహ్మ
ణాన్భోజయేత్పశ్చాత్స్వయం భుంజీత బంధుభిః, ఏవం శక్త్య
నుసారేణ విత్తశాఠ్యం న కారయేత్. ౫౬. సౌభాగ్యమతుల
తం యాతు పునఃకోటీ భవిష్యతి, ఏవమాచరితం పుత్రపౌత్రా
భీష్టప్రదం వ్రతమ్. ౫౭. తేషాం భుక్తిశ్చ ముక్తిశ్చ భవిష్యతి
న సంశయః, ఇత్యుక్త్వాఽథ మహాలక్ష్మీరంతర్ధానం యయౌ
తదా. ౫౮. ఏవం క్రమేణ సా కన్యా కృత్వా వ్రతముత్త
మం, ఇహ భుక్త్వాధికసుఖ మన్తే స్వర్గం జగామ వై. ౫౯.
యే పఠన్తీదమాఖ్యానం శృణ్వన్తి శ్రద్ధయాన్వితాః, తే సర్వే
పాపనిర్ముక్తా యాస్యన్తి పరమాం గతిమ్ ౬౦
ఇతి భవిష్యోత్తరపురాణే మధుసద్వాదశీవ్రతకథా సంపూర్ణా.

కథాప్రారంభము.

సూతపౌరాణికుండు శౌనకాదిమహర్షులం జూచి మీ కొక్క వ్రతంబు చెప్పెద వినుండని యిట్లనెను. తొల్లి యొకప్పుడు శ్రీకృష్ణుండు సత్యభామతోడ వనవిహారంబు సల్పుటకై బృందావనంబునకు వేంచేసియుండెంగా, అట్టి యెడ నారదుండు శ్రీకృష్ణదర్శనముం గోరుటకై యచ్చటికి వచ్చెను. అప్పుడు కృష్ణుండు నారదమహామునిని అర్ఘ్యపాద్యాది సత్క్రియలచే గౌరవించి; తగిన పీఠమునందుం గూర్చుండంజేసి, "మునీంద్రా! మీరు త్రిలోకసంచారులు. సకలధర్మముల నెఱింగినవారు. లోకంబునకు హితంబుచేయువారలు. కావున మీరొక్క వ్రతోత్తమంబు నా కెఱింగింప వేడెదను" అని యడుగంగా, నారదుం డిట్లనియె. ఓ యశోదానందనా, నే నిప్పుడు బ్రహ్మలోకంబునుండి వచ్చుచున్నాను. బ్రహ్మదేవుఁడు సరస్వతికి చెప్పిన యొక వ్రతంబు నీ కెఱింగించెద నాలకింపుము. ఆ వ్రతంబు వ్రతంబులలో నుత్తమంబు; ఆ వ్రతం బాచరించువారికి పుత్రపౌత్రాదులును, సకలసంపదలును గలుగును. ఆ వ్రతంబును జేయవలసినవిధానంబు చెప్పెద నాలకింపుము. ఆశ్వయుజ శుక్లపక్షైకాదశినాఁ డుపవాసంబొనర్చి, తులసీకోటయందుగా నైదువన్నెముగ్గులుపెట్టి, నైదు దీపములు వెలిగించి, యచ్చట తులసీదేవిని మహావిష్ణుసమేతముగా నారాధించి, గంధపుష్పాక్షతలతోఁ బూజించి, నైదు విధములైన భక్ష్యఫలాదులను నివేదనచేసి, నైదుతాంబూలములిచ్చి, యైదు ప్రదక్షిణములను, ఐదునమస్కారంబులను జేయవలయును. ఇట్లు, ఆశ్వయుజశుద్ధఏకాదశి మొదలు

కార్తీకశుద్ధ ఏకాదశినాఁడు పూజచేయుచుండి, ఆ యేకాదశి నాఁడు ఉపవాసముచేసి, మొదటఁ బూజచేసినట్లే శాస్త్రోక్త నియమములతో, తులసీదేవీపూజను విష్ణుమూర్తిపూజను గావించి, చాఁప మొదలైనవి పఱచుకొనక నేలమీఁదఁ బరుండి, రాత్రి జాగరణము చేయవలయును. మఱునాఁడు ద్వాదశినాఁ డుదయంబున లేచి, స్నానమాచరించి, శుభ్రవస్త్రములఁ ధరించి, యాభరణాలంకృతులై, యొకమానెఁడు బియ్యపుఁబిండితో మూఁడు పిష్టకములు (పిండిముద్దలు) చేసి, యొకటి తులసీదేవికి నివేదనచేసి, మఱియొకటి బ్రాహ్మణునికి వాయనమొసఁగి, మఱి యొక్కటి రోటిలోనుంచి, పాలుపోసి రోఁకటితోఁ దంచవలెను. అట్లు దంచునప్పుడు పాలచుక్క లెన్ని తనదేహముపైఁ బడుచున్నవో, యన్ని వేలయేండ్లు స్వర్గలోకంబునఁ బూజింపఁ బడుచున్నాఁడు. అని నారదుండు చెప్పఁగా, శ్రీకృష్ణుండు మునీంద్రా! ఆవ్రతంబు నెవ్వరాచరించిరి? ఆవ్రతంబు చేయుటచే వారికెట్టిఫలంబుగలిగెను? అని యడుగఁగా నారదుం డిట్లనియె. ఓ మహాప్రభూ! పూర్వము దేవదత్తుఁ డను పేరుగల యొక బ్రాహ్మణుం డుండెను. అతఁడు బ్రహ్మజ్ఞానముగల వాఁడు. వేదవేదాంగములు జదివి వానియర్థముల నెఱింగిన వాఁడు. ఆబ్రాహ్మణుఁడు సంతతిలేమిచే "నేను సంతాపమునొందియున్నాను. కావున జగన్నాథుండగు విష్ణుమూర్తిని భజించెదను" అని మనసునఁ దలపోసి, సామాన్యజనులచే జేయ నలవికాని తపంబొనరించెను. అప్పుడు విష్ణుమూర్తి యతని తపస్సునకు మెచ్చి, ముసలిబ్రాహ్మణరూపముతో నా దేవదత్తుని ముందఱ నిలిచి, "ఓ బ్రాహ్మణోత్తమా! యేల యిట్టి యుగ్ర తపంబు సేయుచున్నా"వని యడుగఁగా, ఆబ్రాహ్మణోత్తముఁడు

వెంటనే విష్ణుమూర్తికి వందనముచేసి, "ఓదేవదేవా! ఓజగ
న్నాథా!! ఓపురుషోత్తమా!!! నన్నుఁగావవే. తమపాదార
విందముల దర్శనముచే నాజన్మము పావనంబయ్యె. ఇఁక నా
మనోరథంబు సిద్ధింపఁగలదని నేను నమ్మెద" నని యనేకవిధంబుల
విష్ణుమూర్తిం బొగడఁగా, అంత విష్ణుమూర్తి తన్ననేకవిధం
బుల నుతింపుచున్న యాబ్రాహ్మణోత్తముం జూచి, "ఓవిప్రో
త్తమా! నీకేమివరంబు గావలెనో వేఁడు" మనిన నాద్విజ
శ్రేష్ఠుండును "దేవదేవా! నాకు సంతతిలేదు. 'అపుత్రస్య గతి
ర్నాస్తి' యని ధర్మశాస్త్రము ఉద్ఘోషించుచుండుఁ గావున,
నాకట్టి హీనగతి లేకుండునట్లు, పుత్రుండు గలుగునట్లు వరం"
బిమ్మని యడిగెను.

అంతట శ్రీమన్నారాయణుండును బ్రాహ్మణునిం జూచి,
"విధి యెవ్వరికిని దప్పింప వీలుగాదు. నీకు ఆయుస్సులేని కొమ
రుండు గలుగవలయునా? లేక బాల్యముననె వైధవ్యమును
జెందు కొమరిత గావలయునా" యని యడిగెను. అందుల
కాబ్రాహ్మణుండు, "కేశవా! నేను నాయింటకేగి, ఈవిషయంబు
నాభార్యకుఁ దెలియఁజెప్పి యావల విన్నవించెద" నని చెప్పి,
తనయింటికి వెళ్ళి యీసంగతి భార్యతోఁ జెప్పఁగా, ఆవిప్రుని
యిల్లాలు "నాథా! ఆయుస్సు లేనిపుత్రునిఁ గోరుటకంటె విధవ
యగుకూఁతును కోరుటయే మేలు! మనముందట నెద్దుమొద్దుగా
నైనఁ బడియుండును గదా!" అని చెప్పఁగా, బ్రాహ్మణుఁడు తన
పత్నియొక్క యభిమతంబు గనుఁగొని, మరల దేవదేవుఁడయిన
జగన్నాథునికడకేతెంచి విధవయయినను, కూఁతునే యిమ్మని
వేఁడెను. విష్ణుమూర్తియు నట్లే యగుఁగాక యని యాబ్రాహ్మ
ణుని కనుగ్రహించి, యంతర్ధానమయ్యెను. ఆబ్రాహ్మణునికిఁ

తర్వాతఁ గొంతకాలమునకుఁ గుమార్తెఁ గలిగెను. [illegible] సర్వ
శుభలక్షణములతోఁ గూడినదై, [illegible], శుక్ల
పక్షచంద్రునిపగిది దినదినప్రవృద్ధమానయై [illegible] [illegible]
వయసురాఁగా, నామె [illegible]
రాణియగు రతీదేవింబోలియుండెను. అప్పుడా [illegible]
దగు నాకన్యకు వివాహయోగ్యప్రాయంబు [illegible]
బ్రాహ్మణుఁడా పెకు వివాహంబు గావించెను. అప్పుడా బ్రాహ్మ
ణునిపుత్రిక లావణ్యవతి యగుచున్న, పూర్వజన్మ[illegible]
కర్మమువలన విధవ యాయెను. ఆపిల్లగుఱించి తల్లిదండ్రులు
మనోదుఃఖముచే శీఘ్రకాలముననే [illegible] [illegible].
తర్వాత, ఆవిధవయే యాయింటికిఁ బెద్దదై, యన్నిధర్మములను
వదలిపెట్టి, తనయింటి కేయతిథి వచ్చి యేమి [illegible],
“లేదు నారాయణ, లేదు నారాయణ” అని [illegible],
రాలై, వచ్చినవారినందఱను బొమ్మనుచుండెను, [illegible]
బిడికెఁడు బియ్యమైనను బెట్టియుండలేదు. అట్లుండఁగా, విష్ణు
మూర్తి నారాయణ నారాయణ యని తననామము నుచ్చరించు
చుండుటవలనకై, మనంబున సంతసించి, బ్రాహ్మణ[illegible]
నావిధవయింటికి వచ్చి యుపాదానమడుగఁగా, ఆమె [illegible]
కును జెప్పినట్లె ‘లేదు నారాయణ’ అని యుత్తరమిచ్చెను. ఆపలు
కులు విని విష్ణుమూర్తి మరల నావిధవతో ‘[illegible]!
యీలాగునింటికివచ్చినవారినెల్ల నవమానింపదగునా?’ అనఁగానే
ఆవిధవ కోపముచేఁ గన్నులెఱ్ఱఁజేసి, తానిల్లలుకుచు నలుకుచుం
దనచేతనున్న పేడనీటితో నిండియున్న యలుకుచుట్ట నాబ్రాహ్మ
ణునిమొగిలో వేసెను. తర్వాత నాబ్రాహ్మణరూపి యగు విష్ణువు
వెలుపలికివచ్చి యాయలుకుచుట్టను విదిలించిచూడఁగా దాని

యందొకకందిగింజ యొక్కటి గాన్పించెను. శ్రీమహావిష్ణువు ఆ కందిగింజను మొలవవేయఁగా, అది మొలకయెత్తి చెట్టుగాఁ బెరిగియుండెను. తర్వాత, ఆవిధవ కొంతకాలమునకు మృతయై చీడపురుగై పుట్టి యాకందిచెట్టునందలియాకులం దినుచుండెను.

తర్వాతఁ గొంతకాలమునకు మహావిష్ణువు ఆవిధవ చీడపురుగై కందిచెట్టునందలియాకులం దినుచుండుటను జ్ఞప్తిదెచ్చుకొన్నవాఁడై, తనదేవేరింజూచి, ప్రియా! నారాయణాయనుచుండు నాపుణ్యకసుం బోదమని లక్ష్మీసమేతుఁడై వచ్చి యాకందిచెట్టున కీటకరూపమున నున్న యావిధవంజూచి, సేమముతో నున్నావా? యని యడుగఁగా, జగదీశ్వరా! తమకుఁదెలియని దేమియున్నది? నేనిచ్చట నీరీతినున్నానని చెప్పఁగా, లక్ష్మీదేవి నాథునిఁగాంచి, 'దేవదేవా! యేల యీవనితకుఁ జీడపురుగు జన్మమెత్తవలసివచ్చెను?' అని యడుగఁగా, లక్ష్మీదేవికి విష్ణుమూర్తి పూర్వజన్మవృత్తాంతము వినిపించెను. అట్టయిన నామె కెన్నఁడు జన్మమోక్షముగలుగునని మరల లక్ష్మి విష్ణుమూర్తి నడుగఁగా, "ఓదేవీ! నీవు కార్తికశుద్ధ ద్వాదశినాఁడాచరించిన మథన (చిలుకు) ద్వాదశీవ్రతఫలంబిమ్ము. చెఱకుపాల బొట్టుపడుటవలని ఫలముచేతనే దీనికిముక్తిగలుగునని చెప్పెను. వెంటనే లక్ష్మీయును నట్లె యామెకు మథనద్వాదశీఫలంబు నొసంగెను. ఆఫలప్రభావముచే నామె కీటకజన్మము విడిచి, స్త్రీజన్మముధరియించెను. వెంటనే యాస్త్రీలక్ష్మీదేవితోడఁ దనముందట నిలుచున్న విష్ణుమూర్తిం గాంచి, వారిరువురకుఁ బ్రదక్షిణ నమస్కారములు గావించి, లక్ష్మీదేవింజూచి, "ఓజగజ్జననీ, మీపాదదర్శనముచే నానోములెల్ల ఫలించినవి. నాజన్మము పావనంబయ్యెను. ఈవ్రతంబు నాకుపదేశింపుము. నేనాచరించె

దను” అని యడుగఁగా, మహాలక్ష్మి యిట్లనియె. కార్తికశుక్ల
పక్షైకాదశినాఁ డుపవాసముచేసి, తులసికోటముందఱ పంచ
వన్నెముగ్గులతోఁ నైదుపద్మములు రంగవల్లులుదీర్చి తులసీదేవిని,
శ్రీమహావిష్ణువును షోడశోపచారపూజలఁ బూజించి, రాత్రి
జాగరణముచేసి, పురాణము మొదలగువానిచేఁ గాలంబు
పుచ్చి, మఱునాఁడు వేఁకువ స్నానమాచరించి మడుఁగుబట్టగట్టి,
మరలఁదులసీదేవికిని, విష్ణుమూర్తికిని పూజఁగావించి, మూఁడు
పిండిముద్దలుచేసి, యొక్కటి తులసికి నివేదనచేసి మఱొక్కటి
బ్రాహ్మణునకు వాయన మిచ్చి, మిగిలినయొక్కటి రోటలోవేసి
పాలుపోసి చెఱుకుగడలతోఁ బెక్కుండ్రుముత్తైదువలతోఁ
గూడ పాటలుపాడుచు దంచవలెను. అట్లు దంచిన తర్వాత,
బ్రాహ్మణులకును సుమంగలులకు దక్షిణతాంబూలములు మొద
లగువాని నొసఁగి, షడ్రసోపేతమయినభోజనంబుబెట్టి పిదపఁ
దానును భుజింపవలెను. ఇట్లయిదువత్సరములుచేయుచు నోము
మొదలుపెట్టునప్పుడుగాని, మధ్యఁగాని కడపటఁగాని యుద్యా
పనము గావింపవలెను. వారివారిశక్తికొలఁది లక్ష్మీనారాయ
ణుల ప్రతిమలనుగావించి, యింటఁ బరిశుద్ధమగు నొకస్థలమునఁ
బంచవర్ణపుముగ్గులువెట్టి, అందయిదుమానికల బియ్యముపోసి,
యందులక్ష్మీనారాయణప్రతిమలనునిచి, ప్రాణప్రతిష్ఠనుగావించి
యైదేసి నమస్కారములు గావింపవలెను. అట్లు పూజించి యా
రాత్రి పురాణపఠనాదులచేఁ గాలముగడపి, మఱునాఁడుదయ
మున నదియందు స్నానముచేసి, యింటికివచ్చి పునఃపూజయొన
రించి, శమదమాది సంపదగల సదాచారసంపన్నుఁడైన కుటుంబి
యైన తనపురోహితునకుఁ బ్రతిమాదానము చేయవలెను.
తర్వాత ఇరువురు ముత్తయిదువులకును, పదునైదుగురు బ్రాహ్మ

ణోత్తములకును షడ్రసోపేతంబయిన భోజనంబులు పెట్టి వారిని వస్త్రభూషణ తాంబూలాదుల సంతోషపఱచి, తర్వాత బ్రాహ్మణసమారాధన మొనరించి, తాను దన బంధుజనులతోడ భుజింపవలయును. ఈవ్రతంబునకుఁ దన శక్తి వంచనసేయక యుద్యాపనంబు చేయవలెను. వ్రతోద్యాపనముచేయని మొదలఁ బుడుగులై పుట్టుచున్నారు. విధిప్రకార మీవ్రతంబు చేయువా రిహపరంబులందు సకల సౌఖ్యములందుదురని లక్ష్మీదేవి వ్రతవిధానంబుఁ జెప్పి యంతర్ధానంబుఁ నొందెను. తర్వాత, ఆవనితయు మథనద్వాదశీ వ్రతం బొనర్చి యిహలోకంబున సకలసౌఖ్యముల ననుభవించి, పిదప విష్ణుసాయుజ్యము నొందెను. ఎవ రీవ్రతకథను జదువుచున్నారో, లేక వినుచున్నారో, వారు సకలపాపముల నుండి తొలఁగినవారై యుత్తమలోకములను బొందుదురు.

ఇది మథనద్వాదశీవ్రతకథ
సంపూర్ణము.

అమావాస్యాసోమవతీవ్రతము.

ఆచమ్య దేశకాలౌ సంకీర్త్య. శుభేశోభనే...ఏవంగుణ విశేషణవిశిష్టాయామస్యాం శుభతిథౌ అహం సమస్తజన్మసు సౌభాగ్యసిద్ధ్యర్థం ఇహజన్మజన్మాంతరే చ సకలపాపక్షయార్థం పుత్రపౌత్రాద్యభివృద్ధ్యర్థం సంతతిచిరజీవిత్వపరమసౌభాగ్య కామా అస్యాంసోమవత్యమమాయాం బ్రహ్మవిష్ణుశివాత్మకాశ్వత్థవృక్షే యథామిళితోపచారైః లక్ష్మీనారాయణపూజాం కరిష్యే. తదాదౌ నిర్విఘ్నకామా గణపతిపూజాం కలశపూజాంచ కరిష్యే. ఇతిసంకల్ప్య. ఆదౌ కలశపూజాం కృత్వా గణపతి పూజాంకృత్వా. పీఠపూజాం ద్వారపూజాం చకృత్వా. అశ్వత్థ మూలే ఉదకసేచనం కృత్వా.

"అతో దేవాఅవన్తునఃయతో విష్ణుర్విచక్రమే, పృథివ్యా స్సప్తధామభిః"—

ఇతి మన్త్రేణ అశ్వత్థమూలేవిష్ణుం ధ్యాత్వా సంప్రతిష్ఠాప్య పూజయేత్.

"అశ్వత్థే వో నిషదనం పర్ణే వో వసతిః కృతా, గోభాజ ఇత్కిలాసథయత్సనవథపూరుషమ్."

ఇతి మన్త్రేణ "మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే, అగ్రతః శివరూపాయ వృక్షరాజాయతే నమః."

ఇతి పురాణ మన్త్రేణ అశ్వత్థస్య షోడశోపచారాన్ కుర్యాత్.

ఇంద్రాదిసురసంసేవ్య యోగనిద్రాపరాయణ, లక్ష్మ్యా సహా సురశ్రేష్ఠ సుస్థిరో భవ సర్వదా. దేవదేవ మహాప్రాజ్ఞ లోకేశ సురపూజిత, యావత్పూజాం సమాప్యేఽహం తావత్త్వం సుస్థిరో భవ.

సర్వవ్యాపక విశ్వేశ కృపయా దీనవత్సల, మయోపపాదితాం పూజాం గృహాణేమాం హే మాధవ. (శరణం మే జగన్నాథ శరణం భక్తవత్సల, వరదో భవ హేనాథ కరుణాకర శాశ్వత) మూలాని బ్రహ్మణో యస్య ఋగ్వేదోఽంగాని పల్లవాః, ఫలాని యజ్ఞశాఖాశ్చ నారాయణ దయాం కురు (ఓం నమో వాసుదేవాయ సత్యానన్దచిదాత్మనే, రత్నసింహాసనం శుభ్రం దాస్యామి స్వీకురు ప్రభో.) సూర్యకోటిప్రభానాథ సర్వవ్యాపిన్ రమాపతే, ఆసనం కల్పితం భక్త్యా గృహాణ పురుషోత్తమ. ఆసనమ్. నారాయణ జగద్వ్యాపిన్ జగదానంద కారక, విష్ణుక్రాన్తాది సంయుక్తం గృహ్ణ పాద్యం మయార్పితం, (గజవాహన సర్వజ్ఞ సర్వలక్షణసంయుత, పాద్యంగృహాణ మద్దత్తం శ్రియా సహ సురోత్తమ) పాద్యమ్. ఫలగన్ధాక్షతైర్యుక్తం పుష్పపూగసమన్వితం, అర్ఘ్యం గృహాణ భగవన్ విష్ణో సర్వఫలప్రద. (పరిత్రాణపరానన్ద పద్మపత్రేక్షణ ప్రభో, గృహాణార్ఘ్యం మయా దత్తం కృష్ణ విష్ణో జనార్దన) అర్ఘ్యమ్. కర్పూరైలాలవఙ్గాదిశీతలం సలిలం విభో, రమారమణ దేవేశాచమనం ప్రతిగృహ్యతామ్ ఆచమనీయం. నమో నిత్యవిశుద్ధాయ యోగధ్యానపరాయణ, మధుపర్కంగృహాణేదం సర్వలోకైకనాయక. మధుపర్కమ్. పఞ్చామృతం మయానీతం పయో దధి ఘృతం మధు, శర్కరాదిసమాయుక్తం స్నానార్థం ప్రతిగృహ్యతామ్. సంస్నాపనం కరిష్యామి లక్ష్మీనారాయణప్రభో, స్నానేనానేన దేవేశ మమ పాపం వ్యపోహతు. పంచామృతస్నానమ్. గంగా కృష్ణా గౌతమీ చ కావేరీ చ శతహ్రదా, తాభ్య ఆనీతముదకం స్నానార్థం ప్రతిగృహ్య

తామ్. గంగోదకం సమానీతం సువర్ణ కలశస్థితం, స్నాపనార్థం మయా నీతం గృహాణ పరమేశ్వర. శుద్ధోదకస్నానమ్. (గంధాదిపూర్వపూజాం సమాప్య అభిషేకం కుర్యాత్) తతః పీతవాసస్త్వయివిభో మయాఽస్వత్సముపాహృతం, హాసః ప్రీత్యా గృహాణేదం పురుషోత్తమ కేశవ. దేవదేవ జగన్నాథ నమః శ్రీవత్సధారిణే, వస్త్రయుగ్మం ప్రదాస్యామి సంగృహాణ జనార్దన. వస్త్రయుగ్మమ్ ఉపవీతం సోత్తరీయం మయా దత్తం సుశోభనం, విశ్వమూర్తే గృహాణేదం నారాయణ జగత్పతే. (లక్ష్మీశాయ నమస్తేఽస్తు త్రాహి మాం భవసాగరాత్, బ్రహ్మసూత్రం చోత్తరీయం గృహాణ ప్రార్థితో మయా యజ్ఞోపవీతమ్. అశ్వత్థహుతభుగ్వాస గోవిన్దస్య సదాశ్రయ, అశేషం హర మే పాపం వృక్షరాజ నమోఽస్తు తే. అలం కారాన్ సూత్ర వేష్టనమ్. మలయాచలసంభూతం ఘనసారం మనోహరం. విలేపనం సురశ్రేష్ఠ చందనం ప్రతిగృహ్యతాం ప్రభో, కర్పూరాగురుకస్తూరీ కుఙ్కుమాన్విశ్రచన్దనం, తుభ్యం ప్రదాస్యామి దేవేశ సంగృహాణ నమోఽస్తుతే.) గంధాన్. తండులాన్ నార్ద్రికాన్ స్వచ్ఛాన్ మహావ్రీహిసముద్భవాన్, అక్షతానర్పయే తుభ్యం గృహాణ పరమేశ్వర. అక్షతాన్. తులసీజాతికమలమల్లికాచంపకానిచ, పుష్పాణి హర గోవింద గృహాణ పరమేశ్వర. (మాల్యాని చ సుగన్ధీని మాలత్యాదీనిచ ప్రభో, మయాఽహృతాని పూజార్థం గృహాణ కమలాధిప. నానావిధ పుష్పాణి

అథాంగపూజా.

"పూజయామి" అని కడపటం జేర్చుకొనవలెను.

నారాయణాయ నమః పాదౌ
కేశవాయ నమః గుల్ఫౌ
హరయే నమః జఙ్ఘే
సంకర్షణాయ నమః ఊరూ
వరాహాయ నమః కటిం
పద్మనాభాయ నమః నాభిం
దామోదరాయ నమః ఉదరం
కాలాత్మనే నమః స్తనౌ
రామాయ నమః స్కన్ధౌ
వైకుంఠాయ నమః కంఠం
అనిరుద్ధాయ నమః బాహూ
పరమేశ్వరాయ నమః హస్తౌ
దేవాదిదేవాయ నమః ముఖం
పుష్కరనేత్రాయ నమః నేత్రే
వాసుదేవాయ నమః శ్రోత్రే
సర్వవ్యాపినే నమః శిరః
సర్వేశ్వరాయ నమః సర్వాణ్యఙ్గాని పూజయామి.

అథ నామావళిః.

ఓం పరమాత్మనే నమః
పరమేశ్వరాయ
పరబ్రహ్మణే
విరిఞ్చయే
శివాయ
రుద్రాయ
నారాయణాయ
వనస్పతయే
వృక్షరాజాయ
వేదాత్మనే
ప్రకృతయే
దేవాత్మనే
త్రిమూర్త్యాత్మనే నమః
ఊర్ధ్వమూలాయ
ఛన్దఃపర్ణాయ
అవ్యయాయ
పాపఘ్నాయ
జ్ఞానవృక్షాయ
భూతవాసాయ
పుణ్యాయ
శివాకారాయ
మహామూలాయ
ఋషిసేవితాయ
తపఃఫలాయ

అగ్నిగర్భాయ నమః	దామోదరాయ నమః
అరణయే	కాలాత్మనే
సమిదాకరాయ	వైకుంఠనాథాయ
సూర్యాశ్వజాయ	అనిరుద్ధాయ
విభూతయే	పరమేశ్వరాయ
శమీపతయే	దేవాదిదేవాయ
అశ్వత్థాయ	పుష్కరనేత్రాయ
కేశవాయ	వాసుదేవాయ
హరయే	సర్వవ్యాపినే
సంకర్షణాయ	సర్వేశ్వరాయ
వరాహాయ	అశ్వత్థనారాయణస్వామినే
పద్మనాభాయ	నమః

నానావిధపరిమళపత్రపుష్పాణి సమర్పయామి

గుగ్గులం ఘృతసంయుక్తం నానాగంధైస్సుసంయుతం, ధూపం గృహాణ కృపయా సుప్రీతో వరదో భవ. ధూపమ్. అజ్ఞానదమనాయేతి జ్ఞానబుద్ధి ప్రదో భవ, వహ్నినా యోజితం దీపం గృహాణ పరయా ముదా. దీపమ్. సువర్ణపాత్రే సంస్థితం నానాభక్ష్యైశ్చ సంయుతం, మయా ప్రదత్తం నైవేద్యం సంగృహాణ శ్రియా సహ. భక్ష్యం భోజ్యం లేహ్యం చోష్యం ఖాద్యం మయాహృతం, ప్రీతయే పరమేశస్య దత్తం మే స్వీకురు ప్రభో. నైవేద్యమ్. ప్రాణాయ స్వాహా అపానాయ స్వాహా వ్యానాయ స్వాహా ఉదానాయ స్వాహా సమానాయ స్వాహా. గంగోదకం సమానీతం పానార్థం పరమం శివం, హృషీకేశ నమస్తుభ్యం గృహాణ పరయా ముదా. మధ్యేమధ్యేపా

నీయమ్ ఉత్తరాపోశనం హస్తప్రక్షాళనం, ముఖప్రక్షాళనం
చ కరోద్వర్తనార్థే చందనమ్. ఇదం ఫలమితి ఫలాని. పూగీఫల
మితితాంబూలమ్. హిరణ్యగర్భేతిదక్షిణామ్ త్వద్భాసా భాస
తే లోకః కోటిసూర్యసమప్రభ, నీరాజయిష్యే త్వాం విష్ణో
కృపాం కురు మయి ప్రభో, హిరణ్యపాత్రం మధోరితిమంత్రే
ణ చ నీరాజనమ్. శ్రీమతే సర్వభూతాత్మన్ త్రాహి మాం
భవసాగరాత్, మధుసూదన దేవేశ గృహాణ కుసుమాఞ్జలిమ్.
మంత్రపుష్పాఞ్జలిమ్ మయా కాయేన మనసా వాచా జన్మశతా
ర్జితం, పాపం ప్రశమయ శ్రీశ ప్రదక్షిణపదేపదే. ప్రదక్షిణా
త్రయం దేవ ప్రయత్నేన కృతం మయా, తేన పాపాని సర్వాణి
నాశయాశు మమావ్యయ. ప్రదక్షిణమ్. వ్యక్తావ్యక్తస్వరూ
పాయ సృష్టిస్థిత్యంతకారిణే, ఆదిమధ్యాన్తహీనాయ విష్టరశ్ర
వసేనమః నమస్కరోమ్యహం భక్త్యా సర్వపాపహరావ్యయ, కు
రు మే సఫలం జన్మ త్వత్పాదామ్భోజవన్దనాత్. నమస్కారాన్.
లక్ష్మీశ సర్వలోకేశ సర్వసంపత్ప్రదో భవ, గృహాణార్ఘ్యం మ
యా దత్తం కృపయా పరయా ముదా. ప్రసన్నార్ఘ్యమ్. దేవ
దేవ జగన్నాథ సృష్టిసంహార కారక, శరణం త్వాం ప్రపన్నోఽ
స్మి త్రాహి మాం పురుషోత్తమ. నిమగ్నోఽస్మి మహాఘోరే
సంసారే దుఃఖసాగరే, మాముద్ధర హృషీకేశ భోభో భవభ
యాపహ. ప్రార్థనా. అమాసోమపూజా. అమాయై చ నమస్తు
భ్యం సోమాయ చ నమోస్తుతే, ఉభయోః సంగమే విష్ణుపూ
జాఫలమవాప్నుయాత్. అమాయై సోమాయచ నమః సర్వో
పచారార్థే గంధాక్షతపుష్పధూపదీపనైవేద్యాదీని సమర్ప
యామి. అనేన మంత్రేణ షోడశోపచారైః పంచోపచారైర్వా

పూజయేత్. ఇత్యమాసోమపూజా. యస్యస్మృత్యాచ... పూ
జయా లక్ష్మీనారాయణౌ సుప్రీయేతామ్. అద్యపూర్వోక్త ఏ
వంగుణ విశిష్టాయామస్యాం శుభతిథౌ కల్పోక్త ఫలసిద్ధ్యర్థం
అశ్వత్థమూలేఽముక ద్రవ్యేణ అష్టోత్తరశత ప్రదక్షిణాఖ్యం కర్మ
కరిష్యే ఇతి సంకల్ప్య. మూలతో బ్రహ్మరూపాయ మ
ధ్యతో విష్ణురూపిణే, అగ్రతః శివరూపాయ వృక్షరాజాయ తే
నమః ఇతి ప్రతి ప్రదక్షిణముచ్చరన్ ఉక్తద్రవ్యాణి ప్రతి ప్రదక్షిణం
వృక్షస్యాగ్రే స్థాప్య ఏవమష్టోత్తర ప్రదక్షిణాని కుర్యాత్. తద్ద్ర
వ్యం బ్రాహ్మణాయ దద్యాత్. దానమంత్రః. అశ్వత్థః ప్రతి
గృహ్ణాతు అశ్వత్థో వై దదాతి చ. అశ్వత్థః [illegible]
అశ్వత్థాయ నమోనమః అస్మై బ్రాహ్మణాయ శ్రీ లక్ష్మీనారా
యణస్వరూపాయ ఇదం ద్రవ్యం అశ్వత్థనారాయణప్రీతిం
కామయమానస్తుభ్యమహం సంప్రదదే న మమ. దేవస్య...
గృహ్ణామి ఇతి పూజావిధిః

అథ కథా.

శరతల్పగతం భీష్మముపగమ్య యుధిష్ఠిరః, కృతప్రణా
మో ధర్మాత్మా హితం వచనమబ్రవీత్. ౧. యుధిష్ఠిరః.
హతేషు కురుముఖ్యేషు భీమసేనేన కోపినా, [illegible]
భూతేషు హతేషు యుధి జిష్ణునా. ౨. [illegible]
జాతోఽస్మాకం కులక్షయః, న సన్తి భువి [illegible]
ర్ధాతురాన్మృతే. ౩. అవశిష్టా వయం పంచ వంశే భారతసంజ్ఞకే,
ఏకాతపత్రమపిచ రాజ్యం మహ్యం న రోచతే. ౪. జీవితే
ఽపి జుగుప్సా స్యాన్మృతేనసుగతిః క్వచిత్, దృష్ట్వా సంతతి
విచ్ఛేదం సంతాపోహృదయేఽనిశమ్. ౫. అశ్వత్థామాస్త్ర

నిర్దగ్ధస్తూత్తరాగర్భసంభవః. అతో మే ద్విగుణం దుఃఖం పిణ్డాదిచ్ఛేదదర్శనాత్. ౬. కింకరోమి క్వ గచ్ఛామి పితామహ వదాధునా, యేన సంపద్యతే సద్య స్సంతతి శ్చిరజీవినీ. ౭. భీష్మః. శృణు రాజన్ ప్రవక్ష్యామి వ్రతానాముత్తమం వ్రతం, యస్యానుష్ఠానమాత్రేణ సన్తతిశ్చిరజీవినీ ౮. అమావాస్యా యదా పార్థ సోమవారయుతా భవేత్, తస్యామశ్వత్థ మాగత్య పూజయేచ్చ జనార్దనమ్ ౯. అష్టోత్తరశతం కుర్యా త్తస్మిన్ స్త్రీ ప్రదక్షిణాన్, తావత్సంఖ్యాస్సుపాదాయ రత్న ధాతుఫలాని చ. వ్రతరాజమిదం రాజన్ విష్ణోః ప్రీతికరం శుభం, బ్రహ్మాదయస్సురాస్సర్వే ప్రసీదన్తి తదాత్మకాః ౧౧ మూర్తిత్రయాత్మకోఽశ్వత్థః సర్వదేవమయస్తథా, పూజయా వేద వృక్షస్య సర్వేష్టార్థా నవాప్నుయాత్. ౧౨ ఉత్తరాం కారయ ప్రాజ్ఞ గర్భో జీవితమాప్స్యతి, భవిష్యతి గుణైః పుత్ర స్త్రిషు లోకేషు విశ్రుతః. శ్రుత్వా పితామహప్రోక్తం ప్రత్యువాచ యుధిష్ఠిరః యుధిష్ఠిరః త్వయోదితం వ్రతరాజాఖ్యం విస్తరేణ ప్రకాశయ, కేన ప్రకాశితం పూర్వం కేనేదం విహితం విభో. భీష్మః అస్తి సా సర్వవిఖ్యాతా కాంచీసంజ్ఞా మహాపురీ రజతాచలసంకాశసౌధసంఘవిరాజితా, సువేషైర్నాగరజనై ర్నారీభిస్సుసేవితా. బ్రహ్మక్షత్రియ విట్ఛూద్రైః స్వస్వకర్మరతైర్వృతా, రూపచాతుర్యయుక్తాభి ర్వేశ్యాభిః సమలంకృతా. అత్ర రాజా మహాసేనో బభూవామితవిక్రమః, తస్మిన్ వసతి భూపాలే జనాస్సకరే శుభే. తస్య రాజ్యేఽవసద్విప్రః దేవస్వామీతి విశ్రుతః, తస్య స్త్రీ రూపసంపన్నా నామ్నా ధనవతీ శుభా. యథార్థనామధేయా సా లక్ష్మీరివ సువిగ్రహా,

తస్యాం సంజనయామాస సప్తపుత్రాన్ గుణాన్వితాన్. ఏకాం దుహితరం రమ్యాం నామ్నా గుణవతీం నృప, కృతదారాశ్చ తే పుత్రా విహరన్తి యథాసుఖమ్. కన్యా కుమారికా చాసీ దనురూపప్రియార్థినీ, అత్రాన్తరే ద్విజః కశ్చిద్భిక్షార్థం సముపాగతః. దీప్యమానః స్వతేజోభి ర్మూర్తిమానివ పావకః, ద్వారదేశముపాగత్య ప్రయుయోజాశిషం తదా. దేవస్యాః స్నుషా స్తత్ర సముత్థాయ ససంభ్రమం, భిక్షాం ప్రత్యేకమానీయ సృష్ట దస్తస్మై ద్విజన్మనే అవైధవ్యాశిషం ప్రాదాత్తస్యై సౌభాగ్యసంపదః, తతో గుణవతీమాత్రా ప్రహితా సహ భిక్షయా. విప్రాయ భిక్షాం ప్రదదౌ కృత్వా పాదాభివన్దనం, ఆశిషం చ దదౌ విప్రః శుభే ధర్మవతీభవ. సాపి లబ్ధ్వాం గుణవతీ ప్రత్యాగత్వా యయౌ గృహం, మాత్రే నివేదయామాస చాశిషం తేన యోజితామ్. శ్రుత్వా ధనవతీపుత్రీం కరే ధృత్వాప్యుపాయయౌ, ప్రణతిం కారయామాస పునస్తస్మై ద్విజన్మనే, తస్యాశ్చాశిష స్సముచ్చార్య పునస్తా మభ్యనందయత్, శ్రుత్వాచాశిషం ధనవతీ సచింతా ప్రత్యువాచ హా. ధనవతీ. ప్రసీద భగవన్ విప్ర వచనం మేఽవధారయ, స్నుషాభ్యః ప్రణతాభ్యో యే మే త్వయా త్వం దత్తావరాశిషః. అవైధవ్యకరాః పుత్రసుఖసౌభాగ్యదాయకాః, సుతాయాం ప్రణతాయాం మే విపరీతం త్వయోదితం, భద్రే ధర్మవతీ భూయా ఇత్యుదీర్య పునః పునః, ఆశీః ప్రయుక్తా విప్రర్షే కారణం వద సత్వరమ్. ధన్యాసి త్వం ధనవతి ప్రఖ్యాతచరితా భువి, యథాయోగ్యం ప్రయుక్తేయం మయాశీర్దుహితుస్తవ. ఇయం సప్తపదీమధ్యే వైధవ్యం సమవాప్స్యతి, ధర్మాచరణమత్యర్థం కర్తవ్యమనయా శుభే. అతో మయా

శీఘ్రత్తేయంశుభే ధర్మవతీ భవ, శ్రుత్వా ధనవతీవాక్యం చింతా కులితచేతనా. ఉవాచ వచనం దీనం ప్రణిపత్యపునఃపునః ధనవతీ. ఉపాయం వేత్సి విప్రేంద్ర వద శీఘ్రం.దయాం కురు, అపాయం వేత్సి చేద్విప్ర కిం కరోమి దయానిధే. ద్విజః. యదాఽఽగతాభవేత్సోమాగృహే వై తవ సుందరి, తస్యాః పూజనమాత్రేణ భవేద్వైధవ్యనాశనమ్ ధనవతీ, కా సా సోమా త్వయా ప్రోక్తా కా జాతిః కుత్ర సంస్థితః. యస్యాఆగమమాత్రేణ భవేద్వైధవ్యభంజనం, ఏతద్వద మహాభాగ సకలం విస్తరస్వ మే. ద్విజః. సోమా సా రజకీ జాత్యా స్థితిస్తస్యాశ్చ సింహళే, సా చేదాయాతి తే వేశ్మ భవేద్వైధవ్యభఞ్జనం, ఇత్యుక్త్వా బ్రాహ్మణోఽన్యత్ర గతో భిక్షాప్రతీక్షయా, ధనవత్యపి పుత్రేభ్యః ప్రోవాచ వచనం తదా, ఇయం దుర్లలితా పుత్రాః స్వసా గుణవతీ శుభా, సోమాగమనమాత్రేణ భవేద్వైధవ్యభఞ్జనమ్. యస్యాస్తే భక్తిః పితరి మాతృవ్యసనగౌరవం, స ప్రయాతు సహ స్వస్రా సోమాం మానయితుం గృహమ్. పుత్రా ఊచుః జ్ఞాతం మాత స్తవ స్వాన్తం పుత్రీ స్నేహావశంగతమ్. యాత దేశాంతరం పుత్రాః ప్రఖ్యాపయసి దుర్గమం, అన్తరేదుస్తరస్సింధుః శతయోజన విస్తరః, అశక్యం గమనం తత్ర న క్షమా గమనే వయమ్ దేవస్వామ్యువాచ —అపుత్రస్సన్తపి పుత్రైరహం యాస్యామిసింహళమ్. ఆనయిష్యామి తాం సోమాం పుత్రీవైధవ్యనాశినీమ్ ఏవం వాదిని సక్రోధే దేవస్వామిని తత్క్షణం, శివస్వామీ కనిష్ఠస్తు పుత్రః ప్రోవాచ సమ్మతః. తాత మా వద చైవం త్వం రోషావేశవశం గతః, మయి తిష్ఠతి కశ్చన్యోగన్తుం

ద్వీపం హి సింహళమ్. ఇత్యుక్త్వా సహసోత్థాయ ప్రణమ్య
శిరసా ముదా, ప్రతస్థే సహితః స్వస్రా ద్వీపం సింహళసంజ్ఞి
తమ్. స కియద్భిర్దినైర్గత్వా తీరం ప్రాప సరిత్పతేః, తర్తుమ
మ్బుధిం తత్ర ప్రయత్నమకరోద్ద్విజః స వనస్య సమీపస్థం
న్యగ్రోధద్రుమమన్తికే, తత్కోటరే సుఖాసీనా గృధ్ర్యాస్తు
బాలకాః. తత్రావసత్తలే స్థిత్వా తాభ్యాం నీతం ఫలం భుక్త్వా,
శావకానాం కృతే గృధ్రీ గృహీత్వా శిశుభోజనం ప్రాదా
త్తే శావకా గృధ్ర్యాదత్తభోజనం జగృహుర్న హి, తతస్తు
బాలకాన్ గృధ్రీ క్షున్నాకులితమానసాన్. గృధ్రీ ఉవాచ —
కథం న భుఙ్క్తే పుత్రా భవన్తః క్షుధితా అపి, అనేకఫ
లం మాంసం భవద్భ్యో దత్తమిదం మయా. ఏతదస్పృశన్తో తత్ర
మానవావత్ర తిష్ఠతః, అభుక్తో స్తయోరగ్రే కథం భోజ్యం
హానసమ్. ఏతచ్ఛ్రుత్వా తు గృధ్రీస్తు తాభ్యాం సార్ధం ప్రసన్నధీః,
తయోరన్తికమాగత్య వచనం సమభాషత. గృధ్రీః — యువయోస్తు
యువయోః కామో వక్తవ్యోఽత్ర మమ ద్విజ, క్రియతే సర్వథా
విప్ర భోజనం కర్తుమర్హసి. ద్విజ ఉవాచ — సింహళం గన్తుకా
మోఽహం జలధేః పారమద్య వై, సోమానామ రజక్యాస్తు
వైధవ్యనాశనమ్. గృధ్రీః. త్వామహం పారయిష్యామి జలధేః ప్రా
తరేవ హి, సోమాగృహమపి బ్రహ్మన్ దర్శయిష్యామి సింహళే,
తతో రాత్ర్యాం వ్యతీతాయాముదితే చ దివాకరే. పారయామాస
తౌ తౌ తు గృధ్రీరాజేన వేగినా, సింహళద్వీపమాగత్య స్థితౌ
సోమాగృహాన్తికే. తతః ప్రత్యూషసమయే సమ్మృజ్య గృహా
మణ్డలం, లేపనం చక్రతుస్తస్యా దివసే దివసే శుభమ్. ఏవం
విదధతోస్తత్ర పూర్ణస్సంవత్సరో గతః, స్నుషాః పుత్రా

సమాహూయ సోమా పప్రచ్ఛ విస్మితా. మార్జనం లేప
నం కోఽత్ర కరోతి మమ కథ్యతా, ఏకదైవాథ జగదుస్సర్వాః
కృత్స్నమిదం హి నః. తతః కదాచిద్రజకీ నిభృతా సంస్థితా నిశి,
దదర్శ బ్రాహ్మణీం కన్యాం మార్జయన్తీం గృహాఙ్గణమ్.
విలిప్తమఙ్గణం ప్రాప్తం భాగినేయం చ శుచివ్రతం, సోమా
పప్రచ్ఛ తాం గత్వా కా త్వం కుర్వాణా కర్మ మమ. ఊచతుస్తా
తదా సోమా మహావాం బ్రాహ్మణపుత్రికా. సోమోవాచ—
దగ్ధాస్మి! బత! నష్టాస్మి!! బ్రాహ్మణో గృహమార్జకా. కాం
గతిం బత యాస్యామి పాపాపన్నా సంశయం, పాపజాతి
రహం భాగ్యహీనా రజకీ సర్వథా ద్విజ. కథం త్వం బ్రాహ్మణో
భూత్వా విపథం మే చికీర్షసే, శివస్వామ్యువాచ—ఏషా
గుణవతీ నామ్నీ స్వసా మమ సుమధ్యమా అస్యాః సప్తపదీ
మధ్యే వైధవ్యం సంప్రపత్స్యతే, తవ సాన్నిధ్యమాత్రేణ
భవేద్వైధవ్యభఞ్జనమ్ అతో హేతోః సహ స్వస్రా పాకకర్మ
కరోమి తే సోమోవాచ—ఇతః పరం న కర్తవ్యమహం యామి
తవ శాసనాత్. ఇత్యుక్త్వా సా సమాగత్య స్నుషాభ్యః ప్రత్యు
వాచ హ, యః కశ్చిన్మమ గేహేఽస్మిన్ మ్రియతే మానవః
క్వచిత్. తత్రైవ రక్షణీయోఽసౌ యావదాగమ్యతే మయా,
కస్యచిద్వచనాల్లోకేఽపి నైవ దాహ్యః కథంచన. తథేత్యుక్తా
స్నుషాభిస్సా సోమా యాతా మహాంబుధిం, పారముత్తార
యామాస క్షణేన ద్విజపుత్రికా. స్వయమాకాశమార్గేణ
సోత్తతార మహార్ణవం, ప్రాప్తాః కాఞ్చీపురీం సర్వే నిమేషా
త్తత్ప్రభావతః. సోమాం దృష్ట్వా ధనవతీ హృష్టా పూజా
మథాకరోత్, అత్రాన్తరే శివస్వామీ తదా దేశాన్తరాత్స్వ

సుః. సదృశం వరమానేతుం జగామోజ్జయినీం ప్రతి, ఆని
నాయ వరం తత్ర దేవశర్మసుతం సుధీః. బ్రాహ్మణం గుణశ్రే
ష్ఠాణం గుణినం సదృశం స్వసుః, తతః సా రజకీ సోమా
వైవాహికమథాకరోత్. సులగ్నే చ సునక్షత్రే దేవస్వామీ
తు కన్యకాం, దదౌ తస్మై గుణవతీం గుణినే బ్రాహ్మణాయ చ.
తతో వైవాహికైర్మన్త్రైర్హూయమానే హుతాశనే, తతః
సప్తపదీమధ్యే రుద్రశర్మా మృతస్తథా. రురుదుస్సర్వబాన్ధవాః స
ర్వే స్థితా సోమా నిరాకులా, ఆక్రందశ్చ మహానాసీద్బ్రాహ్మణా
నాం తత్ర పశ్యతామ్ గుణవత్యై చ సా తుష్టం వ్రతరాజ
ప్రభావజం, పుణ్యం సంకల్ప్య విధివద్దామ్పత్యున్నివేదయత్.
రుద్రశర్మాపి తస్మాచ్చ వ్రతరాజప్రభావతః, అవాప పున
ర్జీవం సుప్తవత్సహసోత్థితః. ఏవం వివాహం నిర్వర్త్య వ్రత
రాజం నివేద్య చ, ఆమన్త్ర్య తాం ధనవతీం సోమా ప్రాయా
ద్గృహం ప్రతి. ఏవం సా రజకీ సోమా జీవయిత్వా ద్విజాత్మ
జమ్. చచాల హర్షసంపూర్ణపూర్ణకామా స్వమన్దిరమ్, అత్రా
న్తరే గృహే తస్యాః ప్రథమం తనయా మృతాః. పుత్రస్స్వామీ
మృతస్తస్యా జామాతా చ తతో మృతః ఆగచ్ఛన్త్యాస్తదా
తస్యాః సోమవారాన్వితా తిథిః, అమావాస్యా బభూవాథ మృత
సంజీవినీ తిథిః సా దదర్శ జలోపాన్తే వృద్ధాం కాంచిత్ స్త్రి
యం తదా, తూలభారభరాక్రాంతాం క్రన్దమానాం సుదుఃఖితాం,
వృద్ధోవాచ. అవతారయ మే పుత్రి తూలభారం శిరః స్థితం,
ఏతద్భారభరాక్రాన్తాం క్రన్దమానాం సుదుఃఖితామ్ సోమో
వాచ. అమావాస్యాద్య హే వృద్ధే సోమవారయుతా తిథిః,
తూలకం న స్పృశామ్యద్య నియమోఽయం మయా కృతః.

పునర్దదర్శ యాన్తీం సా మూలభారవతీం స్త్రియం, సా
చోవాచ తతః పుత్రి మూలభారో మహానితి. అవతీర్య క్షణం
తిష్ఠ సజ్జే యాస్యామ్యహం తవ, అద్య మూలం తథా తూలం
న స్పృశామి కదాచన. తతోఽశ్వత్థతరుం ప్రాప్య నదీతీరభవం
శుభం, స్నాత్వా దేవం సమభ్యర్చ్య శర్కరాభిః ప్రదక్షి
ణశః. సా చకార సుమహాభాగా తస్మై వాష్టోత్తరం శతమ్. భీష్మః.
యదా ప్రదక్షిణాశతం కృతం శర్కరహాస్తయా. తదా జీవితవ
న్తస్తే జామాతృపతిపుత్రకాః, నగరం శ్రీసమాకీర్ణం తద్గృహం
చ విశేషతః. అథ యాతా మహాభాగా సోమా స్వభవనం ప్రతి,
జీవితం వీక్ష్య భర్తారం పుత్రాన్ జామాతరం తథా. అభిజ్ఞా
తాన్ సమాసాద్య జగామ కృతకృత్యతాం, ప్రణిపత్య స్ను
షాః సర్వాః పప్రచ్ఛుస్తాం తపస్వినీమ్. మృతాస్తే తనయా
దేవి పతిజామాతృబాన్ధవాః, జీవితాస్తే కథం సోమే మృతాస్తే
చ కథం వద. సోమోవాచ-గుణవత్యై మయాదత్తం వ్రత
రాజస్య పుణ్యకం, మృతాస్తే తద్విపాకేన పతిజామాతృపు
త్రకాః తూలకం న మయా స్పృష్టం మూలకంచ తథా స్ను
షాః, అశ్వత్థే దేవమభ్యర్చ్య కృతాస్తత్ర ప్రదక్షిణాః. శర్క
రాహాస్తయా తత్ర కృతమష్టోత్తరం శతం, జీవితాస్తత్ప్రసా
దేన హృద్య జామాతృపుత్రకాః సర్వాభిః క్రియతాం మద్య
వ్రతరాజో విధానతః, భవిష్యతి నవైధవ్యం సౌభాగ్యం సంభ
విష్యతి. స్నుషాస్తాః కారయామాస తథా సోమా వ్రతేశ్వరం,
భుక్త్వా భోగాన్బహూంస్తత్ర పుత్రపౌత్రాదిభిస్సహ. తైశ్చస
ర్వైః పరివృతా విష్ణులోకమవాపసా, ఇత్యేతత్కథితం పార్థవిస్త
రేణమయాతవ, యుధిష్ఠిరః. మాహాత్మ్యం వ్రతరాజస్య కో విధి

ర్యేవ విస్తరాత్, కర్తవ్యం కేన భీష్మేదం నారీభిః పురుషేణ
వా. అమావాస్యా యథా పార్థ సోమవారాన్వితా భవేత్,
తదా పుణ్యతమః కాలో దేవానామపి దుర్లభః. ప్రాతస్తస్యా
య విధినా స్నానం కార్యం జలాశయే, స్నాత్వా గృహ్య నవే శు
కౌశేయం పరిధాయ వ్రతీ తతః. గత్వా చాశ్వత్థస్య సన్ని
ధానం కురునన్దన, అశ్వత్థమూలే కర్తవ్యం విష్ణోస్తస్య చ పూ
జనమ్. వక్ష్యే త్వశ్వత్థరూపాయ సృష్టిస్థిత్యన్తకారిణే, అనన్తగు
ణ్యాస్తహీనాయ విష్టరశ్రవసే నమః ఇతి విష్ణుమూలమన్త్రేణ స
యేద్విధిపూర్వకం, ఛన్దోమయే వృక్షరాజే సర్వే దేవాః స
మాహితాః మూర్తిత్రయాత్మకస్యాశ్వత్థ నామాఙ్కితస్య సమా
హ్వయే, పూజితే విశ్వరూపేఽస్మిన్ పూజ్యన్తే భగవానపి హరిః.
అశ్వత్థేవో నివసనం త్వారాత్రే అగ్నిరత్వస్త్వం. నమస్కృత్య స్వ
తేచోర్ధ్వమూలం తద్విష్ణుమన్త్రతః. ఆత్మేష్వపి సుత వేదా
న్వై బ్రహ్మజజ్ఞానమిత్యపి, పూజయేత్ స్వస్తి వేదితస్య విష్ణు
సర్వాత్మకం తథా మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణు
రూపిణే, అగ్రతః శివరూపాయ వృక్షరాజాయ తే నమః. ఏవం
సంపూజ్య దేవేశం పీతవస్త్రాక్షతైః ఫలైః, కుసుమైర్వివిధై
శ్చైవ భక్ష్యభోజ్యైస్తథావిధైః. అశ్వత్థపూజనం కార్యం
ప్రోక్తమన్త్రేణ పాండవ, అశ్వత్థ హుతభుగ్వాస గోవిందస్య
సదాప్రియ. అశేషం హర మే పాపం వృక్షరాజ నమోఽస్తు
తే, ప్రాణిసంజీవన స్వామిన్ భూతావాస వనస్పతే. అశ్వత్థ
రుద్రరూపోఽసి వృక్షరూప నమోఽస్తు తే, ఏవం పూజావి
ధిం కృత్వా తతః కుర్యాత్ప్రదక్షిణామ్. మౌక్తికైః కాంచనై
ర్వాపి రౌప్యైర్హీరకైర్మణిభిస్తథా, కాంస్యపాత్రైస్తామ్రపాత్రైర్గృ

త్యపూగైః పృథక్పృథక్. గృహీత్వా భ్రమణం కార్యం యావ
దష్టోత్తరంశతం, సమర్పితంచ యద్ద్రవ్యముత్సృజేద్గురవేశుభమ్.
సువాసిన్యశ్చ సంపూజ్యాః సోమాసంతుష్టిహేతవే, దద్యాచ్చా
న్నంతు విప్రేభ్యః స్వయం భుంజీత వాగ్యతః ఏష తే కథితో
భూప వ్రత రాజవిధిర్మయా, ద్రౌపదీం చ సుభద్రాం చ కార
యస్వ తథోత్తరామ్ ఉత్తరాగర్భసంస్థస్తు జీవితం చ లభేచ్ఛి
రాత్ — యుధిష్ఠిరః యా స్వల్పవిభవా నారీ కాంచనాద్యై
ర్విహీనా కృశా, సా కథం లభతే పూర్ణం వ్రతరాజఫలం వద.
ఫలైః పుష్పై స్తథా భక్ష్యైర్వస్త్రాద్యైరపి పాండవ, కుర్యా
త్ప్రదక్షిణావర్తం సాపి పూర్ణం లభేత్ఫలమ్ వ్రతమిదమ
ఖిలం నరేన్ద్ర విష్ణోర్బుధగణస్యచ కీర్తితం మయాద్య, పతిసు
తధనమిచ్ఛతి పుంస్త్రీ సహసి కరోతు ఫలాని సన్తు నిత్యమ్.
అథోద్యాపనవిధిః. శృణు పార్థ ప్రవక్ష్యామి హ్యుద్యాపనవిధిం
శుభం, యం వినా పూర్ణతా న స్యాద్వ్రతరాజస్య వైష్ణవ. కా
రయేత్సర్వతోభద్రం తస్మధ్యే కుంభముత్తమం, కృత్వా రాజం
సువర్ణస్య పఞ్చరత్నస్య వేదికామ్. తస్మోపరి ప్రతిమాం విష్ణోః
సౌవర్ణం చ చతుర్భుజం, లక్ష్మీం వాహనసంయుక్తాం మాష
ద్వయఫలావధి. బ్రహ్మరుద్రాది దేవానాం యథాశక్తి తు
కారయేత్, రిక్తస్య సర్వదేవాత్మా విష్ణురేవ విశిష్యతే ఉప
చారైర్మన్త్రైశ్చ యథావిభవవిస్తరైః, నైవేద్యైః పుష్పధూ
పైశ్చ దీపైశ్చ పరితఃస్థితైః. రాత్రౌ జాగరణంకుర్యాత్ప్రభాతే
హోమమాచరేత్, సమిద్భిః పైప్పలాభిశ్చ పాయసేన తిలైస్త
థా. ఇదంవిష్ణ్వితిమన్త్రేణ హుత్వాచ ప్రణవేన చ, విష్ణ్వష్టాక్ష
రమన్త్రేణ శివపంచాక్షరేణ వా. సర్వదైవతమన్త్రైశ్చ విష్ణోర

త్ర విశిష్యతే, మూర్తిత్రయాత్మకాశ్వత్థవృక్షం ప్రాణ్ణాహుతిం చరేత్. ఆచార్యం పూజయేత్పశ్చాద్గాశ్చ దద్యాత్పయస్వినీం, బ్రహ్మాణం వస్త్రభూషాద్యైస్సదస్యాం చ ప్రపూజయేత్. బ్రహ్మాణే కలశస్త్వేకో విష్ణోరేకః ప్రధానకః, రుద్రాదిసర్వదేవానాం దశానుగమతః స్మృతాః, ఏవం ద్వాదశ దద్యాద్వై తదశక్తో ద్వయం తథా, ఋత్విజోఽత్ర క్రమాత్పూజ్యా ఘృతపాయసభోజనైః ఉపవీతాని వస్త్రాణి తేభ్యో దద్యాచ్చ దక్షిణామ్. ప్రణమ్య దణ్డవద్భూమౌ ప్రార్థయిత్వా విసర్జయేత్. ఏవం ద్వాదశవర్షేషు మధ్యే చాదౌ సమాచరేత్. కృత్వా హ్యుద్యాపనం సమ్యగ్వ్రతరాజఫలం భవేత్. సర్వం నివేదయేత్పీఠమాచార్యాయ సదక్షిణమ్ అచ్ఛిద్రం వాచయేత్పశ్చాత్స్వయం భుఞ్జీత వాగ్యతః. ౧౪౦. ఇతి శ్రీభవిష్యోత్తరపురాణే సోమవత్యమావాస్యా వ్రతకథా సంపూర్ణా.

అమావాస్యాసోమవతీవ్రతకథ.

భీష్ముఁడు శరతల్పమున శయనించియుండఁగా ధర్మరాజు భీష్మునికడ కేతెంచి, అతనికి మ్రొక్కి తనకు మేలుగోరి యిట్లనియె. దుర్యోధనుని దురాలోచనలమూలమున భీమార్జును లిద్దరు కోపముచెంది, కౌరవవీరుల ననేకులను, మఱి యితర రాజులను సంహరించిరి. దానివలన మనవంశమునకు క్షీణదశ వచ్చెను. పిన్నలు, పెద్దలు రోగులు తప్పఁ దక్కిన రాజులందఱు గతించిరి. ఈభారతవంశమునకు మే మైదుగురముమాత్రము శేషించితిమి. ఈఏకచ్ఛత్రాధిపత్యము నైతము నాకు రుచింప కున్నది. జీవితమునందును రోఁతపుట్టుచున్నది. మరణమునొంది

నను పుణ్యగతి గలుగుచున్నది లేదు. ఈసంతతిక్షయము తలఁచిన మాకు మనస్సున నోర్వరానివ్యసనంబు గలుగుచున్నది. ఉత్తరయొక్క గర్భము అశ్వత్థామయొక్క యస్త్రముచే మాడ్చి వేయఁబడినది గనుక, ఇఁక వంశము క్షయించునని తలంపు మనసునకు వచ్చుటచే నాకు మొదటనున్న వెత రెట్టించుచున్నది. ఓతాతా! నేనిప్పుడేమి చేయుదును? ఎందుఁబోదును! దీర్ఘకాల ముండునట్టిసంతతి గలుగుట కుపాయమేది? చెప్పుము." అని ధర్మరాజు అడుగఁగా, భీష్ముండతని కిట్లనియె. "ఓయుధిష్ఠిరా, తలంచినమాత్రముననే చిరకాలజీవి యగుసంతతి నొసఁగునట్టివ్రతములలో సత్తమోత్తమం బగువ్రతం బొక్కటి గలదు దానిం గూర్చి చెప్పెద వినుము. అమావాస్య సోమవారముతోఁ గూడవచ్చినతిథినాఁ డశ్వత్థవృక్షముకడ కేఁగి యచ్చట శ్రీమహావిష్ణువు నారాధించి, యావల, నూటయెనిమిది రత్నములనో, పండ్లనో, పువ్వులనో తీసుకొని, యారాగిచెట్టునకుఁ జుట్టును నూటయెనిమిది ప్రదక్షిణములు చేయవలయును.

ఈవ్రతోత్తమము శ్రీమహావిష్ణువునకుఁ బ్రీతినిగలిగించునది. ఈ యుత్తమవ్రతంబు నోఁచినయెడల, బ్రహ్మరుద్రాదులు సంతోషింతురు. అశ్వత్థవృక్షము త్రిమూర్తిస్వరూపమై సర్వదేవమయం బయియుండుటచేత, అశ్వత్థవృక్షమును బూజచేసినయెడల, జనులయొక్క సర్వాభీష్టములును నెఱవేఱుచున్నవి. ఉత్తరచేత నీవ్రతంబుఁ జేయింపుము. దానిగర్భము ప్రాణములతోనుండఁగలదు. ముల్లోకంబులందుఁ బ్రసిద్ధిచెందినపుత్త్రుఁడు బుట్టఁగలఁడు." అని భీష్ముఁడు పలుకఁగా, ధర్మరాజు పితామహుం జూచి "ఓపితామహా! ఆవ్రతరాజముం గూర్చి వివ

రించి చెప్పుము. ఈవ్రతంబును మనుష్యలోకంబున నెవ్వరు ప్రకటించిరి. ఎవరు మొదట నీనోమును జేసిరి. ఆనతీయవలయును." అని యడుగఁగా భీష్ముఁ డిట్లనియె. కైలాసపర్వతోపమంబోలు మిద్దెలు మేడలతో నించిన కాంచీపురి యను పేరుగల ప్రసిద్ధ పట్టణ మొక్కటి గలదు. అచ్చటి స్త్రీపురుషులందఱు చక్కని యలంకారములఁ దాల్చియుందురు. బ్రాహ్మణులు మొదలుగా నాలుగువర్ణములవారును తమతమ కార్యములను దప్పక చేయుచుందురు. అచ్చట వేశ్యలు రూపలావణ్యములతో నొప్పుచు మఱి దమచాకచక్యములచే జనులను వశపఱుచు కొనుచుందురు. అట్టి కాంచీనగరమును రత్నసేనుండను రాజు సుజనరంజకముగాఁ బాలించుచుండెను. ఆపట్టణమున దేవస్వామి యను నొక బ్రాహ్మణుఁడు గలఁడు. అతనికి లక్ష్మీదేవివలె సౌందర్యవతి యైన ధనవతియను భార్య గలదు. ఆ బ్రాహ్మణునికి ఆధనవతియం దేడు గురు కొడుకులును అందఱికి కడగొట్టుదిగా ఒక కొమరితయును గలిగిరి. కూఁతుపేరు గుణవతి. ఆ దేవస్వామి తనకుమారులకేడ్వురకును వివాహము చేసెను. ఆకుమారులు తమభార్యలతోడ సుఖము లనుభవించుచుండిరి. కొమరితను యుక్తవయస్సు రాఁగానే దానితల్లిదండ్రులు దానికి తగిన వరుని వెదకుచుండిరి. ఇట్లుండఁగా నొక బ్రాహ్మణుఁడు తనతపోమహిమచే నగ్నిహోత్రమువలెఁ దేజరిల్లుచు నా దేవస్వామి యింటికివచ్చి వాఁకిట నిల్చుండి యాశీర్వాదమునిచ్చెను. ఆవెంటనే యేడ్వురుకోడండ్రును లేచి యా బ్రాహ్మణునికి వెవ్వేఱుగా భిక్షముఁ దెచ్చిపెట్టిరి. అప్పు డా బ్రాహ్మణుం డాయేడ్వురు స్త్రీలకును దీర్ఘసౌమంగల్యమును సకలసంపదలును గలుగునట్లు

దీవనలుచేసెను. తర్వాత ధనవతి తనకూఁతురగు గుణవతిని బ్రాహ్మణునికి బిచ్చము పెట్టుమనఁగా గుణవతి యట్లె యా బ్రాహ్మణునికి భిక్షము దెచ్చిపెట్టెను. వెంటనే బ్రాహ్మణుఁ డా చిన్నదానిం గూర్చి "ఓ చిన్నదానా! ధర్మాత్మురాల వగుదువుగాక" అని యాశీర్వదించెను. వెంటనే గుణవతి మొగము చిన్నబుచ్చుకొని యింటిలోపలికి వెళ్లి తల్లితో నాబ్రాహ్మణుఁడు దీవించినప్రకారంబుఁ దెలిపెను.

ధనవతి యామాట విని కోమార్తెను జేయిపట్టికొని వచ్చి మఱల భిక్షము దెచ్చిపెట్టింపఁగా మరల నా బ్రాహ్మణుఁడు మునుపు చేసినయట్లె యాశీర్వాదము చేసెను. అప్పుడు ధనవతి బ్రాహ్మణునిఁ జూచి "ఓ బ్రాహ్మణోత్తమా! నాకోడండ్రెడుగురు నమస్కరించినప్పుడు వారలకు దీర్ఘసౌమంగల్యమును సకలసౌభాగ్యసంపదలును గలుగునట్టు లాశీర్వాదంబు గావించితివి. నాకూఁతురు నమస్కరించినప్పుడుమాత్రము నీవు ధర్మాత్మురాలవు గమ్మని దీవించితివే దీనికిఁ గారణంబు దెలుపఁ గోరెద"నని యడుగఁగా ఆబ్రాహ్మణుఁడు ధనవతంజూచి, "ఓధనవతీ! నేను వారివారివిధికిఁ దగినట్లు దీవించితిని. ఈ నీ కూఁతురు సప్తపదిసమమునే వైధవ్యంబు నొందగలఁదు కావున ధర్మము చేయువలసినది యవశ్యము అది కారణంబుగా ధర్మాచరంబు ముఖ్యమని దీవించితి" నని చెప్పెను. ఆమాటలు విని, ధనవతి మిక్కిలి చింతాక్రాంతురాలై మాటిమాటికి నా బ్రాహ్మణునికి నమస్కరించి యాబ్రాహ్మణునింగూర్చి "ఓదయానిధీ! నీవపాయంబుమాత్రము తెలిపితివి. నేనేమి చేయుదాన ఉపాయంబుఁ దెలుపవేఁడెదను" అని యడుగఁగా "ఓ

ధనవతీ! సింహళద్వీపమున సోమ యనుచాకిత యున్నది. దానిని దోడ్కొనివచ్చితి రేని, నీకూఁతురి వైధవ్యంబుఁ దొలఁగు" నని చెప్పి భిక్షాటనమునకై వేఱొకచోటికిఁ బోయెను.

తర్వాత ధనవతి పుత్త్రులం జూచి "నాయనలారా! సోమ యనుచాకిత సింహళద్వీపంబున నున్నదట. దానిం దోడ్కొని వచ్చి, యీమీచెలియలగు గుణవతియొక్క వైధవ్యదుఃఖమును దొలఁగింపుఁడు" అని చెప్పఁగాఁ గొమరులందఱు "తల్లీ! నీ యభిప్రాయం బెఱింగితిమి, నీమనస్సు నీకూఁతునందు మిక్కిలి యుసఁగిలి యున్నది. మమ్ము దేశాంతరమునకు వెడలఁగొట్టఁ జూచుచుంటివి. మార్గమధ్యమున దాఁటరానిసముద్రమున్నది. మేమెట్లు దాఁటిఁ బోఁగల"మని చెప్పఁగా నప్పుడు దేవస్వామి నాకేడుగురు పుత్త్రు లుండియుఁ బుత్త్రులు లేనివాఁడనే నైతిని. నాపుత్త్రికయొక్క వైధవ్యంబుఁ దొలఁగుటకై నేనే యాసోమను బిలుచుకొని వచ్చెదనని కోపముతోఁ జెప్పఁగాఁ గడపటికొడుకగు శివస్వామి యనువాఁడు "తండ్రీ కోపము చేయకుము. నేనుండఁగాఁ దమ కీ శ్రమయేల?" అనిచెప్పి తనచెల్లెలిని గుణవతిని దోడ్కొని సింహళద్వీపమునకు బయలువెడలి కొన్నిదినములకు సముద్రపు గట్టుచేరి, సముద్రమును దాఁటుటకై ప్రయత్నించుచును, నప్పాట తీరంబున విశాలమైన మఱ్ఱిచెట్టునుజూచి, యానాఁటిరేయి యాచెట్టుక్రింద విశ్రమించిరి. ఆ చెట్టునం దొక గ్రద్ద పిల్లఁబెట్టి యుండెను. ఆగ్రద్ద ప్రతిదినము బయటసంచరించి యెరను దెచ్చి తనపిల్లలకుఁ బెట్టుట వాడుక. ఆవాడుకప్రకార మాగ్రద్ద యారాత్రి 'యెర తెచ్చి పిల్లలకుఁ బెట్టఁగా నవి యాయెరను

దినవయ్యెను. అప్పుడు వానితల్లి మీ రేల నేను దెచ్చినయెరను దినరైతిరి యని యడుగఁగా, ఆకూనలునుతల్లినిజూచి, "తల్లీయీ చెట్టుక్రింద నిద్దఱుమానవులున్నారు. వారు భోజనములేక పస్తు పడియుండఁగా, మే మెట్లుభోజనంబుచేయఁగలవార"మనిచెప్పిరి. అంతట నాగ్రద్ద దయాళువై క్రిందికి దిగివచ్చి, "ఓ విప్రా! మీ యిష్టము నేనెఱిఁగితిని. మీకార్యము సాధించెదను" అని చెప్పఁగా, శివస్వామి గ్రద్దంజూచి, "నేను సముద్రమునుదాఁటి, సింహళద్వీపముచేరి, నా చెలియలిపై ధవ్యంబుఁ బోకార్చుటకై సోమయనుదానిం బిలుచుకొని రాఁగోరుచున్నాను" అని చెప్పఁగా, గ్రద్దయు, "ఓ బ్రాహ్మణోత్తమా! నేను తెల్లవాఱిన తర్వాత మిమ్ములను సింహళమునకుఁ గొనిపోయి, సోమయొక్క గృహమును జూపించెదను"అని చెప్పి తనకూన లుండుగూటికి వెళ్లెను. ఆ బ్రాహ్మణుఁడును, వాని చెలియలును రాత్రి యచ్చట శయనించియుండిరి. మఱునాఁటి యుదయమున, ఆగ్రద్ద యా బ్రాహ్మణుని, వాని చెలియలిని సింహళద్వీపంబునకుఁ గొనిపోయి సోమ యను చాకలియింటి వాకిలింజూపెను. వా రా సోమయింటిని జూచినది మొదలు ప్రతిదినమును తెల్లవాఱునంతలోపల ఆ సోమయింటివాకిలి పెంటయూడ్చి, పేన్నీళ్లుచల్లి మొత్తలలికి పోవుచుండిరి. ఇట్లు వారొక్క సంవత్సరము ప్రతిదినము సోమ యింటివాకిటిపని సేయుచుండిరి. తర్వాత సోమ తనకొడుకులను కోడండ్రనుజూచి, రెవరీలాగు ప్రతిదినము వాకిలిపనిచేసి, నీరుచల్లి ముగ్గులు పెట్టిపోవుచున్నారని యడుగఁగా, అవియెల్ల మా కార్యములనియే వారు చెప్పిరి. తర్వాత, సోమ నిక్కంబు గనిపెట్టుటకై కదలక యొకమూల నిలచియుండి, తనయింటి

వాకిలి ముంగిలి యూడ్చుచుండు గుణవతిని, ముంగిలి యలుకు
చుండు శివస్వామిని జూచి మీరెవ్వరు? ఇక్కడేల పని చేయు
చున్నారని యడిగెను. "మేము బ్రాహ్మణుల చిన్నవాండ్రము"
అని వారుచెప్పిరి. "అక్కటా! యేమియన్యాయము! మీరు
బ్రాహ్మణులరై యుండి నాయింటివాకిటఁ బని చేయుచుంటిరేని,
నే నీపాపమునుండి యెట్లు విముక్తురాలనగుదును. నే నేగతిఁ
బడిపోవుదునో! నేనో హీనకులం బగు చాకలిజాతిదానను.
మీరు బ్రాహ్మణులై యుండియు నేలయిట్లు విపరీతంబు నడపు
కొందు" రని యడుగఁగా, శివస్వామి యిట్లనియె "ఓ చాకితా!
ఇది గుణవతి యను పేరుగలది. నాకుఁ జెలియలు. ఇది సప్త
పదీమధ్యముననే వైధవ్యంబు నొందఁగలదు. ఆ వైధవ్యంబు
పోఁగొట్టుటకై నీవు సన్నిధానంబుననుండుట యవశ్యము. కావున
నిన్నుఁ దోడ్కొనిపోవవచ్చి, యిట్టు లీశుశ్రూష చేయుచు
న్నా"మని యాశివస్వామి చెప్పఁగా, సోమ వారింజూచి "మీ
యిష్టప్రకారము వచ్చెదను" అని చెప్పి, లోపలికి వచ్చి తనకోడం
డ్రనుజూచి, మీరు నేను వచ్చువరకు మనయింట నెవ్వ
రైన మృతినొందినను వారిని దహింపక యొక్కచోట భద్రముగా
నుంచి కాపాడుఁడు. అని యానతిచ్చి, యచ్చటినుండి కదలి
వచ్చి, వారిని సముద్రమునుదాఁటించి తాను ఆకాశమార్గమున
సముద్రమును దాఁటివచ్చి యొక్కనిమిషములోపల కాంచీ
పురంబు చేరెను. వారట్లు చేరఁగానే, ధనవతి సంతుష్టాంతరంగు
రాలయి సోమను బహువిధంబుల మర్యాదలు గావించెను.

తర్వాత శివస్వామి తనచెలియలికిఁ దగినవరుం వెదకు
టకై దేశాంతరమున కేఁగి యుజ్జయినీనగరంబుఁ జేరి యచ్చట

దేవశర్మకుమారుఁడయిన రుద్రశర్మ యనువానిని దోడితెచ్చి, శుభముహూర్తమున గుణవతి నాతనికిచ్చివివాహము చేయింప నిశ్చయించెను. సోమయు దగ్గఱనుండి వివాహము జరిపించెను. అప్పుడు శుభలగ్నమున శుభముహూర్తమున దేవస్వామి తన పుత్రికను గుణవతిని రుద్రశర్మకుఁగన్యాదానంబు చేసెను. తర్వాత వివాహప్రధానహోమంబు జరుగుచుండఁగా, సప్తపదీమధ్యమున రుద్రశర్మ మృతినొందెను. అప్పుడు బంధువులందఱు విలపించిరి. సోమమాత్రము నిశ్చలమనస్కురాలై యుండెను. ఆ వివాహమహోత్సవంబు చూడవచ్చిన వారందఱు బాలగోపాలముగా గగ్గోలుగావించిరి. ఆసోమ వెంటనే మరణముంబోఁగొట్టు వ్రతరాజప్రభావంబువలని ఫలంబును సంకల్పముచేసి గుణవతికొసఁగెను. రుద్రశర్మయు నావ్రతరాజప్రభావంబువలన జీవితుఁడై నిద్రలేచినవానికైవడి లేచి కూర్చుండెను సోమయు నిర్విఘ్నంబున వివాహంబు నెఱవేర్చి, వ్రతోత్తమమయిన యమావాస్యాసోమవతీవ్రతంబు వారికుపదేశించి, తనగృహంబునకు బయలుదేఱెను. ఇట్లు సోమ మృతుఁడయిన బ్రాహ్మణుని బ్రతికించి సంపూర్ణమనోరథంబుతో వచ్చునంతలోపల దాని యింట కొడుకులును తర్వాత భర్తయు నటుతర్వాత నల్లుఁడును మృతినొందిరి. ఆసోమ తననివాసమునకు వచ్చుచుండఁగా, చచ్చినవారిని బ్రతికించునట్టి సోమవారయుతమైన యమావాస్య వచ్చెను. అప్పుడు మార్గమధ్యమున నొకముసలిది కనఁబడి, "ఓయమ్మా! నే నీదూదిమూటను మోయఁజాలకున్నాను. దీనిని గొంచెము దింపుము" అనెను. సోమయు "ఓ ముసలిదానా! నేఁ డమావాస్యాసోమవారము. నేను నేఁడు

దూదినిముట్టను. ఈలాటినియమంబు పూనితిని" అని చెప్పి, గుణవతి
కొంతద వ్వేఁగఁగా మఱియొక్కస్త్రీకనఁబడి [illegible]
గంపనెత్తికొనిపోవుచు, సోమనుజూచి దీనిని [illegible]
మని యడిగెను. సోమయు ముందటివలెనే యూరక [illegible]
నదీతీరంబుచేరి, యచ్చట స్నానంబుచేసి యచ్చటనున్న యశ్వత్థ
వృక్షమూలమున శ్రీమన్నారాయణమూర్తి నారాధించి [illegible]
తాళ్లుగొని నూటయెనిమిది ప్రదక్షిణంబులు గావించెను. ఎప్పుడు
సోమ తాళ్లుఁగైకొని యశ్వత్థవృక్షమునకుఁ బ్రదక్షిణము
చేయ నారంభించెనో యప్పుడే యాసోమయొక్క కొడుకులు,
మగఁడు, అల్లుఁడును లేచి కూర్చుండిరి. [illegible]
కాంతితో నిండియుండెను. అందును, వారి [illegible]
బులతోఁ దులతూఁగుచుండెను. తర్వాత భాగ్యశాలిని యగు
సోమ తనయిల్లుచేరి తనకొడుకులు, మగఁడు, అల్లుఁడును పున
ర్జీవితులైనవార్త విని మిక్కిలి సంతోషము నొందెను. తర్వాత
కోడండ్రందఱు అత్తగారికి నమస్కరించి "అమ్మా! మాకొడు
కులును మామగారును మాయల్లుఁడును [illegible]
మృతులైనవార లెట్లు మరల సజ్జీవితులైరి? మాకుఁ జెప్పవే"
యని యడుగఁగా, సోమ కోడండ్రనుజూచి "నేను వ్రతరాజ
ప్రభావంబువలనిపుణ్యమును గుణవతికొసఁగితిని కావున నాపతి
పుత్రజామాతలు మృతులైరి. నేను మరలివచ్చునప్పుడు అమా
వాస్యాసోమవాసరము రాఁగా నేను దూఁది ముట్టఁగిని
దాఁకక యశ్వత్థవృక్షముకడకేగి లక్ష్మీనారాయణులం బూజించి
నూటయెనిమిది ప్రదక్షిణంబులు గావించితిని. ఆశ్రీమన్నారా
యణుని ప్రభావంబుచే నాపతిపుత్రజామాతలు పునర్జీవితు

లైరి. ఓ కోడండ్రారా! మీరందఱీవ్రతంబుఁ బట్టుఁడు. మీరును దీర్ఘసౌమంగల్యమును, సౌభాగ్యమును గలుగఁగలదు" అని చెప్పి వారిచేత నావ్రతంబు చేయించి, పెక్కు విధంబులయిన సుఖంబు లనుభవించి, యంతకాలమున వారందఱితోఁ గూడ స్వర్గమునకుం జనెను. ఓ ధర్మనందనా! నే నీవ్రతప్రభావంబు విస్తరించి చెప్పితిని. నీవట్లు చేయుమని భీష్ముఁడు ధర్మరాజుతోఁ జెప్పఁగా, ధర్మరాజును మరల భీష్మునిఁజూచి, పితామహా! ఆవ్రతరాజమునకు విధియెట్లు? మహిమయెట్టిది? పురుషులా? లేక స్త్రీలా యీవ్రతంబు చేయవలసినది? నాకు విస్తరించి చెప్పుమని యడుగఁగా, భీష్ముఁడిట్లనియె. "ధర్మనందనా, అమావాస్య యెప్పుడు సోమవారముతోఁ గూడివచ్చునో, ఆదినము మహాపుణ్యదినము. అట్టికాలము దేవతలకుఁ గూడ దొరకుట యరుదు. వ్రతము చేయువారు తెల్లవాఱఁగానే లేచి, విధిపూర్వకముగా స్నానమాచరించవలెను తర్వాత నూతనముతో పట్టుబట్టలు కట్టుకొని, యశ్వత్థవృక్షముకడకుఁ బోయి, యశ్వత్థవృక్షమూలమునందు "వ్యక్తావ్యక్త...నమః" అను మంత్రముతో విష్ణ్వాదిదేవతలను బూజించి, తర్వాత. 'అశ్వత్థేవోనిషదనమ్' "ఆగాత్రేఅగ్నిరస్తుతే" "నమశ్చగృహ్యతే రుద్రాయ" "ఊర్ధ్వమూలమధశ్శాఖం" "తద్విష్ణోః పరమంపదమ్" "ఆత్మావహాస్తు హ్రదయస్యచేతసః" "దేవాస్తై యదద్యజ్ఞేనుస్వత" "బ్రహ్మజజ్ఞానం ప్రథమం పురస్తాత్" "మూలతో బ్రహ్మ...తే నమః" ఇత్యాదిమంత్రములచే దేవదేవుఁడగు శ్రీమన్నారాయణమూర్తిని బూజించి, తర్వాత త్రిమూర్తిస్వరూపం బయిన యశ్వత్థవృక్షమును "అశ్వత్థ...నమోఽస్తుతే. ప్రాణసంజీవక...నమోస్తుతే" అను

మంత్రములచే నారాధించి, ముత్తైదువులు, పసుపు, బంగారు నాణెములు, పచ్చలు, రవలు, భక్ష్యభోజ్యములతో నిం డిన తామ్రకాంస్యలోహపాత్రములు మొదలగునవి యొసంగి నూటయెనిమిది ప్రదక్షిణములు చేయవలెను. నొక్కొక్క ప్రదక్షి ణము చేయునపుడు నొక్కొక్కటి వస్తువు లుంచుచుండవలెను, తర్వాత నానూటయెనిమిదింటిని గురువునకు సదక్షిణతాంబూ లముతోడ నొసంగవలయును. ఏడుగురు ప్రత్యేక ముత్తై దువులను గంధపుష్పదీపతాంబూలాదులతో పూజింపవలయును. తర్వాత శక్తికొలఁది బ్రాహ్మణసంతర్పణంబు గావించి, తర్వాత తాను మౌనముతో భుజింపవలయును. ధర్మనందనా! యీవ్రతోత్తమవిధానంబు నీకెఱుంగఁజెప్పితిని. నీవ్రతంబును ద్రౌపది సుభద్ర యుత్తరలచేత నోపింపుము. దాన నుత్తరా గర్భమందున్నవాఁడు చిరకాలజీవియై మనును" అని శ్రీకృష్ణుఁడు సెప్పఁగా, ధర్మనందనుఁడు భీష్మునిం గాంచి, కొంచెముమాత్రము ధనము గలస్త్రీ బంగారు మొదలగునవి లేనిచో నెట్లు వ్రతాచరణము యొక్క పూర్ణఫలంబు నొందునని యడుగఁగా, "అట్టి స్త్రీ పండ్లు, పూవులు, భక్ష్యములు, వస్త్రములు మొదలగునవి వేయుచుఁ బ్రదక్షిణంబు సేసి యావ్రతముయొక్క పూర్ణఫలంబు నొందును. ఓ నరేంద్రా! సకలదేవతలును, ముఖ్యముగా మహావిష్ణువును ప్రీతినొందునట్టి యీవ్రతంబును నేను నీకుఁ జెప్పితిని. ధనధాన్యసంపదను, పతిసౌభాగ్యమును, పుత్ర పౌత్రాభివృద్ధిని గోరునట్టి ముత్తైదువ లీవ్రతంబులు చేసిరేని, సకలవిధములైనఫలంబుల నొందుదురు.

ఉద్యాపనవిధి.

ఓధర్మరాజా, ఈవ్రతమున కుద్యాపనవిధి చెప్పెదను వినుము. నోముపట్టి యుద్యాపనము చేయనియెడల, వ్రతంబు పూర్తిగానేరదు. ఓయుధిష్ఠిరా, సర్వతోభద్రమండల మేర్పఱచి, దానినడుమ కలశమునుస్థాపించి, బంగారుతో నశ్వత్థవృక్షమును జేయించి, రత్నములతోఁ దిద్దనొక్కదానిని జేయించి, చతుర్భుజుం డగువిష్ణుప్రతిమను, లక్ష్మీదేవిప్రతిమను రెండును గుఱిగింజలయెత్తునకు తగ్గనీక, పలమెత్తు వఱకు నుండు నట్లు లక్ష్మీనారాయణ ప్రతిమను జేయించవలయును. శక్తిగల బ్రహ్మరుద్రాదిదేవతలకు శక్తిలోపము లేకుండఁ బ్రతిమలను జేయింపవలెను. అన్నిప్రతిమలుచేయింప శక్తిలేనియెడల, లక్ష్మీనారాయణప్రతిమ యొక్కటి చేయించిన నదియే సకల దేవతలకు ప్రీతికరము. అట్లు కలశస్థాపన చేసి, షోడశోపచారపూజలు గావించి, రాత్రి జాగరణము చేసి, మఱునాఁ డుదయమున అశ్వత్థసమిధలతోను, పాయసముతోను, తిలలతోను, "ఇదం విష్ణుర్విచక్రమే" అను మంత్రముతోఁగాని, ప్రణవముతోఁగాని, అష్టాక్షరితోఁగాని, పంచాక్షరితోఁగాని, సకల దేవతాస్తోత్రము లగు మంత్రములతోఁగాని హోమంబు చేయవలెను. విష్ణుస్తోత్రరూపమంత్రమే మిక్కిలి శ్రేష్ఠము. ఆహోమ మైనతర్వాత త్రిమూర్తిస్వరూపుం డగు అశ్వత్థనారాయణస్వామిం గూర్చి హోమంబుచేసి, తర్వాత పూర్ణాహుతి చేయవలయును. తర్వాత ఆచార్యునిఁ బూజించి, గోదానంబుచేసి, బ్రాహ్మణులను వస్త్రాభరణాదులచే ప్రీతులం గావించి, సదస్యునిఁ బూజింపవలయును. బ్రహ్మ కొక్కకలశ

మును, విష్ణువున కొక్కకలశమును ముఖ్యముగా నుంచవల యును. తక్కినరుద్రాదిదేవతలకు శక్తినుసరించి, కంచుపాత్రమును గాని, లేక దానిలో సగముగాని, దానికి శక్తిచాలనివాఁడను రెండుకలశములనైనంగాని యుంచవలయును. తర్వాత బుత్విక్కులకు షడ్రసోపేతంబుగా భోజనంబు పెట్టి వస్త్ర, యజ్ఞోపవీత దక్షిణాతాంబూలముల నొసఁగి, వారిని సంతుష్టులం జేసి, వారికి సాష్టాంగముగాఁ బ్రణమిల్లి, వారిని బంప వలయును. ఇట్లు పంద్రెండుదినము లీవ్రతంబు సేయుచు నంత లోపల నొకటఁగాని, నడుమఁగాని యుద్యాపనంబు సెప్పినగాఁ గావించి, మండలము మొదలగువాని నాచార్యున కొసఁగి, యతనిచేత దీవనలు పొందవలయును. తర్వాత తానును మౌనముతో భుజింపవచ్చును. అని భీష్ముఁడు ధర్మరాజునకు అమావాస్యాసోమవతీవ్రతరాజప్రభావంబు చెప్పఁగా, నతఁ డుత్తర మొదలగువారిచే నావ్రతంబు సేయించినందున నుత్తరా గర్భసంభూతుఁడు జీవితుఁడై యుత్తరోత్తరాభివృద్ధి నందెను. అని సూతుఁడు శౌనకాదిమహర్షులకుఁ జెప్పెను.

ఇతి శ్రీభవిష్యోత్తరపురాణాంతర్గత

అమావాస్యాసోమవతీవ్రతకథ

సంపూర్ణము.

కృష్ణాష్టమీ వ్రతము.

* ప్రాతః కృతనిత్యక్రియః ప్రాఙ్ముఖో దేశకాలౌ సంకీర్త్య తత్తత్కాలే సప్తమ్యాదిసత్త్వేఽపి ప్రధానభూతామష్టమీమేవ సంకీర్త్య శ్రీకృష్ణప్రీత్యర్థం జన్మాష్టమీవ్రతం కరిష్యే, జయన్తీయోగసత్త్వే జన్మాష్టమీవ్రతం జయన్తీవ్రతం చ కరిష్యే. ఇతి సంకల్పయేత్. తామ్రపాత్రే జలం గృహీత్వా. వాసుదేవం సముద్దిశ్య సర్వపాపప్రశాన్తయే, ఉపవాసం కరిష్యామి కృష్ణాష్టమ్యాం నభస్యహమ్. తదశక్తౌ ఫలాని భక్షయిష్యామీత్యాది. ఆజన్మమరణం యావద్యన్మయా దుష్కృతం కృతం, తత్ప్రణాశాయ గోవిన్ద ప్రసీద పురుషోత్తమ. ఇతి పాత్రస్థం జలం క్షిపేత్.

తతః సువర్ణరజతాదిమయ్యో మృణ్మయ్యో వా భిత్తిలిఖితా వా ప్రతిమాః యథాకులాచారం కార్యాః. తా యథా—

---

* ప్రాతఃకాలమున లేచి స్నానాదిక్రియలు నిర్వర్తించుకొని, తూర్పు మొగముగాఁ గూర్చుండి, సప్తమ్యాది తిథులున్నను, అష్టమియే ముఖ్యము గనుక, అష్టమి యని చెప్పుకొని కృష్ణాష్టమీవ్రతముం జేసెదనని సంకల్పము చేయఁబోవుచున్నానని సంకల్పము చేయవలయును. జయంతియుండెనేని, జయంతీవ్రతమునుగూడఁ జేసెదను అని సంకల్పము చేయవలయును. తర్వాత తామ్రపాత్రమునం దుదకము నుంచికొని, "సర్వపాపములు క్షయించునిమిత్తమై వాసుదేవు నుద్దేశించి యుపవాసంబుండెదను" అనియు శక్తిలేనియెడ, ఫలాహారము గైకొనియుండెద' ననియు సంకల్పముచేసి, యాజలము పారఁబోయవలయును. తర్వాత శక్తికొలఁది బంగారు, వెండి, తామ్రము మొదలగు లోహములతోఁగాని, మంటితోఁగాని ప్రతిమలను జేయింపవలెను. లేదా, గోడయందు వ్రాయింపవలయును. అదెట్లనఁగా:—దేవకి పాన్పునఁ

పర్యంకే ప్రసుప్తదేవక్యాః స్తనం పిబన్తీం శ్రీకృష్ణప్రతిమాం నిధాయ జయన్తీసత్త్వే త్వన్యదేవక్యా ఉత్సఙ్గే ద్వితీయాం శ్రీకృష్ణమూర్తిం నిధాయ పర్యఙ్కస్థదేవకీచరణసంవాహన పరాం లక్ష్మీం నిధాయ భిత్త్యాదౌ ఖడ్గధరం వసుదేవం నన్ద గోపీగోపాలాన్ లిఖిత్వా ప్రదేశాన్తరే మఞ్చకే ప్రసూతాం కన్యయా సహ యశోదాప్రతిమాం పీఠాన్తరే వసుదేవ, దేవకీ, నంద, యశోదా, శ్రీకృష్ణ, రామ, చండికానాం సప్త ప్రతిమాః స్థాపయేత్. ఏతావత్ప్రతిమాకరణాశక్తౌ వసుదేవాది చండికాన్తాః ప్రతిమాః సప్త వా యథాచారం యథాశక్తి వా కృత్వా అన్యాశ్చ సర్వాః యథాయథం ధ్యాయేత్ తతో నిశీథాసన్న ప్రాక్కాలే, స్నాత్వా, ఆచమ్య, ప్రాణానాయమ్య శ్రీకృష్ణప్రీత్యర్థం సపరివార శ్రీకృష్ణపూజాం కరిష్యే. ఇతి సంకల్ప్య. న్యాసాన్ కలశశంఖాదిపూజాంతం నిత్యవత్కృత్వా ధ్యాయేత్. పర్యంకస్థాం కిన్నరాద్యైరుపేతాం ధ్యాయేత్తు దేవకీం, శ్రీకృష్ణం బాలకం ధ్యాయేత్ పర్యంకే స్తనపానపరం. శ్రీవత్సవక్షసం శాన్తం నీలోత్పలదళచ్ఛవిం, సంవాహయన్తీం

బరుండియుండఁగా, కృష్ణుఁడు స్తన్యపానము చేయుచున్నట్లును, జయుండలిగించిన యెడల మఱియొక్క కృష్ణప్రతిమను ముందటివలె మఱియొక్కటి యుంచి, దేవకికిఁ గాళ్లొత్తుచున్నట్లు లక్ష్మీప్రతిమను, గోడమొదలగువానియందు ఖడ్గముఁ దాల్చినవసుదేవుని, గోపికా గోపులను, చిత్తరువు వ్రాయించి, మఱియొకప్రదేశమున మంచము పుట్టినకన్యతోఁడ యశోదను మఱియొకపీఠముపై వసుదేవ, దేవకీ, నంద, యశోదా, శ్రీకృష్ణ, బలరామ, చండికల ప్రతిమలను వ్రాయించవలయును. ఇన్ని ప్రతిమలు చేయింప శక్తి లేనప్పుడు వసుదేవుఁడాదిగా చండికవఱకు గలయేడుప్రతిమలను ఆచారానుసారముగాను, శక్త్యనుసారముగాను జేయించి, అన్నిటిని ధ్యానింపవలెను.

తొల్లి యొకానొకప్పుడు వేదవేదాంగపారగులైన మునులు పెక్కండ్రు పరివేష్టించియుండఁగా, ధర్మరాజు తన యాశ్రమంబునకు వచ్చినదయాపరుఁడైనమార్కండేయ మునీంద్రునిఁగాంచి, భక్తివినయంబులతోడ మ్రొక్కి, యాతని కర్ఘ్యపాద్యంబుల నొసఁగి, దర్భాసనంబునఁ గూర్చుండఁజేసి, చేతులు జోడించికొని నిలఁబడి వేడ్కమీఱ నామునీంద్రునిఁ గుశలం బడిగెను. మార్కండేయుఁడును దనక్షేమం బెఱింగి, మౌనముతో నూఱకుండెను. అంతట ధర్మరాజు "మునీంద్రా, నాయందుఁ గరుణగలవేని, నే నొక్క కోరికఁగోరెదను. లోకంబున స్త్రీలకుఁ బుత్రపౌత్రప్రవృద్ధి నొసఁగునదియు, పతివాల్లభ్యము గలిగించునదియు నైనయొక్క వ్రతోత్తమంబు నానతియ్యవలయునని యడుగఁగా, నామునీంద్రుఁడును ధర్మజున కిట్లనియె. ఓ నృపాలా, మంచిప్రశ్న యడిగితివి. ఇది లోకంబునకెల్ల మేలు గావించునది. నీవడిగినయట్టి వ్రతోత్తమం బొక్కటి గలదు. ఆ వ్రతంబును తొల్లి పెక్కండ్రు పతివ్రత లగుకాంతలాచరించిరి. సావిత్రీగౌరీవ్రతం బనువ్రతం బొక్కటి గలదు. అయ్యది స్త్రీలకుఁ బుత్రపౌత్రసంపదల నొసఁగునది. దీనింగూర్చిన యితిహాసం బొక్కఁడు గలదు. తొల్లి కృష్ణానదీతీరంబున మంగళగిరియను నృసింహస్వామివెలయు పట్టణం బొక్కటి యుండెను. అచ్చట ధర్మవర్మయను ధర్మపరిపాలకుఁ డగురాజు వసించుచుండెను. ఆతనికి సకలశాస్త్రవేది యగు

నొక పురోహితుఁడు గలఁడు. అతఁడు పెక్కులు జన్నములు జేసి భార్యాపుత్త్రులతోఁగూడి సుఖంబుండెను. ఆ సోమయాజి యొక్క ధర్మపత్ని గౌరీపూజ చేయుటయందాసక్తిగలది. కావున సావిత్రీగౌరీవ్రతంబుపట్టి, తొమ్మిదియేండ్లునోఁచుకొని, యుద్యాపనము చేయఁగోరినదై నియమముతో నుండెను. ఆసమయంబున, రాజుభార్య యాసోమిదేవమ్మయొక్క వ్రత నియమమును బరీక్షింపఁ గోరినదై, గోబ్రాహ్మణాది హింసచేసిన వారు పాపయోనులయందుఁ బుట్టుదురని తెలిసియు, నాగురు పుత్త్రులను జంపి, గౌరీవ్రతం బుద్యాపనజేయుచున్న యా సోమిదేవమ్మకడ కాశిరములను బంపినది. గౌరీవ్రతంబు చేయు చుండిన యాకాంత తాను వ్రతోద్యాపనంబు భక్తితోఁ బూర్తిగావించి, కడపట నక్షతలనీటిని వారిపైఁ జల్లఁగా, వారందఱు నెప్పటివలె బ్రతికి లేచి కూర్చుండిరి. అంత రాజు గారిభార్య యావృత్తాంతమును విన్నదై, తమపురోహితుని భార్యను బిలిపించి, 'యమ్మా నీకొడుకు లెట్లు బ్రదికిరి? నేను నీవ్రతమహిమంబు పరీక్షింపఁగోరి, యీకార్యము చేసితిని. నీపుత్త్రులు మఱల బ్రదికిరని వింటిని. ఎట్లు వారిని బ్రతికించితివి? నాకుఁదెలుపు' మనియడిగెను. అంతటసోమయాజులుగారిభార్య, "ఓదేవీ! సావిత్రీగౌరీదేవియొక్క వ్రతమహిమవలన నాపుత్త్రులు జీవించిరి. ఆగౌరీవ్రతం బంతగొప్పది" యని చెప్పఁగా, రాజు భార్య సోమిదేవమ్మను, "ఓదేవీ, నీకు దయగలదేని, యానో మెప్పుడు నేయవలయును? ఏనెలలో నేదినమున నేరీతిని జేయ వలెను చెప్పుము" అని యడిగెను. ఆబ్రాహ్మణునిభార్య యా రాణి కంతయు నిర్విఘ్నంబుగాఁ జెప్పెను. ఓరాణీ, సూర్యుఁడు మకరరాశియందుఁ బ్రవేశించినమఱునాఁడు కాకిగూఁత వినఁ

బడుటకుముందే లేచి, నదీతీరంబునకు వెళ్లి యచ్చట స్నానంబు గావించి, నిత్యకృత్యంబులు దీర్చుకొని, కుమ్మరియింటికి వెళ్లి, కుమ్మరిసానయందున్న మంటినితెచ్చి, యామంటితో సావిత్రీ గౌరీదేవిప్రతిమనుజేసి, దానియందు ప్రాణప్రతిష్ఠ గావించి, మౌనంబుతోనుండి, యావ్రతంబును కల్పోక్తప్రకారంబుగా, గావించి, కథచెప్పుకొని, తొమ్మిదిముళ్లువేసినతోరంబు గట్టుకో వలెను. ఈరీతిని తొమ్మిదిదినములు నోము నోంచుకొని తొమ్మి దవనాఁడు సాయమున నుద్యాపనచేయవలెను. ఈలాగు తొమ్మిదియేండ్లు నోముచేసి, వ్రతపరిపూర్తికై యుద్యాపనము చేయవలెను. తొమ్మిదిచేటలజోళ్లను దెప్పించి, వానిలోనొక్కొక్కజోడునందును, తొమ్మిదేసి యాకులు, వక్కలు, పసుపు కొమ్ములు, పండ్లు మొదలగునవి యుంచి, ముత్తైదువులకుఁ బసుపు కుంకుమవెట్టి చేటలవాయనములిచ్చి వారికిఁ బ్రదక్షిణ నమస్కారములు గావించి, వారిని స్వగృహంబులకుఁ బంపి, తానును భుజింపవలెను. ఇట్లు పట్టిననోము పూర్తిచేసినవారికిఁ బుత్రపౌత్రసంపదలు గలుగునని చెప్పఁగా, ఆరాజుగారిపట్టపు దేవి యావ్రతకాలముయొక్కరాఁకకు వేచియుండి, తనభర్త యాజ్ఞ వడసి, సావిత్రీగౌరీవ్రతంబును గావించి, వ్రతప్రభావంబువలనఁ బుత్రపౌత్రసంపదలుగలిగి, సకలభోగంబు లనుభవించి, గౌరీలోకంబును బొందెను ఈవ్రతంబు విన్నవారికిని, వినుపించినవారికిని, శివసాయుజ్యము గలుగును. అని మార్కండేయమునీంద్రుఁడు చెప్పఁగా, ధర్మరాజు విని, యీ వ్రతంబును తమస్త్రీలచేతఁ జేయించెను.

సావిత్రీగౌరీవ్రతకథ సమాప్తము.

సంపద్గౌరీవ్రతము.

* "మమ భాగ్యోదయాదద్య సంసర్గః కుమ్భమీనయోః, సఙ్క్రాన్తిసమయః పుణ్యకాలోఽభీష్టఫలప్రదః. మీనసఙ్క్రాన్తికాలే త్వాం పూజయన్తి పతివ్రతాః, ద్రోణమానైస్తణ్డులైశ్చ తదర్ధైర్వా తదర్ధకైః. మోదకాన్ కారయిత్వా తు చణకాఢకసంయుతాన్. యే ప్రదాస్యంతి నిర్ద్వన్ద్వే వృత్తాన్ గుడసమన్వితాన్, తుష్టా తాభ్యో దదాసీష్టాన్ కామాన్ కామారివల్లభే. తద్వన్మాతః పూజయామి ప్రీతాభీష్టం ప్రదేహి మే, మణ్డపే రత్నరచితే తోరణాద్యై రలంకృతే, నవరత్నమయే కుంభే సంపద్గౌరీం సమర్పయేత్.

ఆచమ్య. శుభే...నామసంవత్సరే, ఉత్తరాయణే శిశిరర్తౌ మకరమీనయోః సంధౌ...పక్షే...తిథౌ...నక్షత్రయుక్తాయాం ఏవంగుణ...శుభతిథౌ పరమేశ్వరప్రీత్యర్థం ధర్మా...షార్థసిద్ధ్యర్థం సత్సంతానసౌభాగ్యసిద్ధ్యర్థం దీర్ఘసౌమంగల్యసిద్ధ్యర్థం సకలమనోరథసిద్ధ్యర్థం సంపద్గౌరీవ్రతం కరిష్యే తద

---

* "నాభాగ్యవశంబున మకరమీనరాసుల సంసర్గ కాలము తటస్థించినది. ఈసంక్రాంతిసమయము సకలమనోరథంబుల నిచ్చు పుణ్యకాలము. ఈదినమునఁ బతివ్రతలగు పుణ్యస్త్రీలు నిన్ను రత్నఖచితమైన సింహాసనంబున నవరత్నములుచెక్కిన కుంభమునందు నిన్నునించి, పూజించి సెనగపప్పు, కందిపప్పు పూర్ణముపెట్టిన తూమెఁడో లేక యిరసయో, లేక కుంచెఁడో, లేక మానెఁడో కుడుములుచేసి నీకు నివేదనచేయఁగా, వారికి సకలాభీష్టము నొసఁగుదువు. నేను వారివలె నిన్నుఁ బూజించెదను. నాయెడఁ గరుణించి, నాకు సకలమనోరథముల నిమ్ము." అని యిట్లు సంకల్పనముచేసికొని వ్రతంబు సేయ నుపక్రమింపవలెను.

జ్ఞత్వేన కలశపూజాం కరిష్యే. (ఇతి సంకల్ప్య,) కలశపూజాంకృత్వా. ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతిపూజాం కరిష్యే (ఇతి సంకల్ప్య,) గణపతిపూజాం కృత్వా అథ సంపద్గౌరీ ప్రాణప్రతిష్ఠాం కృత్వా. అథధ్యానమ్ చతుర్భుజాం మహాదేవీం సర్వాభరణభూషితాం, కాంచీలసత్పీతవస్త్రాం భవానీం చన్ద్రశేఖరామ్. సంపద్గౌర్యై నమః ధ్యాయామి. ఆవాహయా మ్యహం దేవీం శ్యామాభాం చన్ద్రశేఖరాం, పాశాఙ్కుశధరాం దేవీం గౌరీమిష్టార్థసిద్ధయే. సంపద్గౌర్యైనమః ఆవాహనం సమర్పయామి. సర్వాభీష్టప్రదే దేవి సర్వమఙ్గళదాయిని, స్వర్ణసూత్ర మిదం దివ్యం పుత్రపౌత్రాభివృద్ధిదమ్. సంపద్గౌర్యై నమః స్వర్ణసూత్రం సమర్పయామి. అనేకరత్నఖచితం నానారత్నవిచిత్రితం, స్వర్ణసింహాసనం దేవి ప్రతిగృహాణోపవిశ్యతామ్. రత్నఖచితసువర్ణసింహాసనం సమర్పయామి. తప్తకాఞ్చనరత్నాఢ్య నూపురాఙ్ఘ్రిసరోరుహే, పాద్యం గృహాణాద్రికన్యే కర్పూరైలాదిసంయుతమ్. సంపద్గౌర్యై నమః పాద్యమ్ నీలోత్పలదళైర్యుక్తం దూర్వాపుష్పాక్షతాన్వితం, దివ్యచన్దనగంధాఢ్య మిదమర్ఘ్యం ప్రగృహ్యతామ్, సంపద్గౌర్యై నమః అర్ఘ్యమ్. సర్వలోకైకజనని సర్వధ్యానస్వరూపిణి, గృహాణాచమనీయం త్వం దివ్యం గాఙ్గం మమామ్బికే. ఆచమనీయం సమర్పయామి. చన్ద్రమణ్డలసఙ్కాశదధిఖణ్డసమన్వితమ్, మధుపర్కం గృహాణేదం మధుకైటభమర్దని. మధుపర్కం సమర్పయామి. దధిక్షీరఘృతోపేతం శర్కరామధుసంయుతం, పఞ్చామృతస్నానమిదం స్వీకురుష్వ మయార్పితమ్. సంపద్గౌర్యై నమః పంచామృతస్నానమ్. గాం

గేయైర్యామునైశ్చైవ సహ్యజా సిన్ధుసంభవైః, తోయైః శుద్ధోదకస్నానం గృహాణ త్ర్యమ్బకే శివే. శుద్ధోదకస్నానమ్. స్నానానంతరమాచమనీయం సమర్పయామి. మహాదేవి మహాలక్ష్మి మాయావృతజగత్త్రయే, మహారజతసమ్భూతం వస్త్రయుగ్మం ప్రగృహ్యతామ్. వస్త్రయుగ్మం సమర్పయామి. ఖచితం నవరత్నైశ్చ తప్తహాటక నిర్మితం, మయా దత్తం గృహాణాద్య కర్ణాభరణముత్తమమ్. సంప...ర్యై నమః ఆభరణాని. ధాత్రీఫలసమస్థూల ముక్తామణివిరాజితం, నానారత్న సమాయుక్తం ముక్తాహారం దదామి తే. సంప...ర్యై ముక్తాహారమ్. కుంకుమాగరుకస్తూరీ మృగనాభిసమన్వితం, శ్రీచందనం గృహాణేదం సంపద్గౌరి నమోఽస్తుతే. సంపద్గౌర్యై గంధాన్. శాలేయాంశ్చంద్రవర్ణాంశ్చ హరిద్రాశోభితాన్ శుభాన్, అక్షతాంశ్చార్చయే దేవి గృహ్యతాం లోకవందితే. అక్షతాన్. కేతకీశతపుష్పైశ్చ చమ్పకైర్వకుళైస్తథా, మల్లికాజాజిపుష్పైశ్చ పూజయామి మహేశ్వరి. పుష్పాణి పూజయామి.

అథాఙ్గపూజా.

శిఞ్జానమణిమఞ్జీరమణ్డిత శ్రీపదామ్బుజాయైనమః పాదౌ పూజయామి. గౌర్యై నమః గుల్ఫౌ. జఙ్ఘ శ్రీనిర్జితకైతకద్వన్ద్వాయై నమః జఙ్ఘే. స్ఫురన్మాణిక్యముక్తాభజానుద్వయవిరాజితాయై నమః జానునీ. గజనాసోరుపూజితాయై నమః ఊరూ. అరుణారుణకౌసుమ్భవస్త్రభాస్వత్కటీతట్యై నమః కటిం పూజయామి. స్తనభారనమన్మధ్యపట్టబన్ధవళిత్రయాయైనమః మధ్యమ్. కుక్షిస్థసర్వలోకాయై నమః కుక్షిమ్. ముక్తాభరణధారిణ్యై నమః వక్షః. నాభ్యాలవాలరోమాళిలతాఫలకుచద్వయాయై

నమః స్తనౌ. సర్వలోకసాక్షిణ్యై నమః ముఖమ్. నవచంపకపుష్పాభనాసాదణ్డవిరాజితాయై నమః నాసికామ్. చన్ద్రవహ్న్యర్కనేత్రాయై నమః నేత్రాణి ముఖచన్ద్రకలఙ్కాభమృగనాభివిశేషకాయై నమః లలాటమ్. చమ్పకాశోకపున్నాగసౌగన్ధికలసత్కచాయై నమః కచాన్ పూజయామి. కురువిందమణిశ్రేణికనత్కోటీరమణ్డితాయై నమః కోటీరం శ్రీసంపద్గౌర్యై నమః సర్వాణ్యఙ్గాని పూజయామి. చందనాగరుసంయుక్తం కపిలాఘృతసంయుతం, ధూపం గృహాణ వరదే సంపద్గౌరి నమో౽స్తుతే. ధూపమాఘ్రాపయామి. శ్వేతార్ద్రవర్తిసంయుక్తం గోఘృతేన సమన్వితం, దీపం గృహాణ శర్వాణి భక్తానాం జ్ఞానదాయిని, దీపం దర్శయామి. ధూపదీపానంతరమాచమనీయమ్. దధిక్షీరఘృతైర్యుక్తం నవనీతసమన్వితం, శర్కరైలాసమాయుక్తం మోదకం సుమనోహరమ్. రాజమాషాఢకయుతం జీరకైరధివాసితం, స్నానం ససూపం సగుడం నైవేద్యం ప్రతిగృహ్యతామ్. శాకాపూపఫలపాయసభక్ష్యభోజ్యలేహ్యచోష్య పానీయసచణకాఢకఘురట్టుమోదకాన్ నవనీతం సంపద్గౌర్యైనివేదయామి. మధ్యేమధ్యే పానీయమ్. శుద్ధాచమనీయమ్. పూగీఫలసమాయుక్తం నాగవల్లీదళైర్యుతం, కర్పూరచూర్ణసంయుక్తం తామ్బూలం ప్రతిగృహ్యతామ్. తాంబూలం నివేదయామి. హిరణ్యగర్భగర్భస్థం హేమబీజం విభావసోః, అనంతపుణ్యఫలదమతః శాన్తిం ప్రయచ్ఛ మే. సం...ర్యై నమః సువర్ణపుష్పదక్షిణామ్ నీరాజనం సుమాఙ్గల్యం కర్పూరేణ విరాజితం, సర్వదేవశిరోరత్నమణ్డితాఙ్ఘ్రిసరోరుహే. సంప...ర్యై నమః కర్పూరనీరాజనం దర్శయామి. నీరాజనానంతరం ఆచమ

నీయమ్. హిమవద్భూధరసుతే గౌరి చన్ద్రవరాననే, గృహాణార్ఘ్యం మయా దత్తం సమ్పద్గౌరి నమోఽస్తుతే. సం...ర్యై ప్రసన్నార్ఘ్యమ్. పుష్పాంజలిం గృహాణేద మిష్టసౌభాగ్యదాయిని, శ్రుతిస్మృతిపురాణాదిసర్వవిద్యాస్వరూపిణి, పుష్పాంజలిమ్. యానికానిచ...పదేపదే ప్రదక్షిణమ్. పాపోహం పాపకర్త్రీ చ తథా పాపాత్మికా సదా, త్రాహి మాం కృపయా దేవి శరణాగతవత్సలే. అన్యథాశరణం...రక్షమహేశ్వరి. ఆవాహనం న జానామి నజానామి విసర్జనమ్. పూజావిధిం న జానామి క్షమస్వ పరమేశ్వరి. సంప...ర్యై నమః మన్త్రపుష్పమ్. ఛత్రంధారయామి. చామరం వీజయామి. నృత్యం దర్శయామి. వాద్యం ఘోషయామి. ఆన్దోళికానారోపయామి. అశ్వానారోపయామి. గజానారోపయామి. సమస్తరాజోపచార దేవోపచారపూజాం సమర్పయామి. కృతం మయా వ్రతం దేవి భక్తాభీష్టప్రదాయిని, సుప్రీతా సర్వదా భూత్వా సర్వసమ్పత్ప్రదా భవ. తోరబంధనమ్. అర్పితం తే మయా దేవి తోరం పూర్వధృతంశివే, వ్రతేనానేన సుప్రీతా సర్వాభీష్టప్రదా భవ. పూర్వతోరార్పణమ్. సంపద్గౌర్యమ్యాదత్తే సంపద్గౌరీ దదాతి చ, గౌర్యేవ తారకోభాభ్యాం సంపద్గౌరి నమోనమః. ఉపాయనదానమ్. యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు, న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వన్దేతమచ్యుతమ్. మన్త్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వరి, యత్పూజితా మయా దేవి పరిపూర్ణం తదస్తు తే. అనయా షోడశోపచార పూజయా చ భగవతీ సర్వదేవాత్మికా శ్రీసంపద్గౌరి సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు. సంపద్గౌరీవ్రతకల్పః సమాప్తః.

సత్యనారాయణవ్రతము.

ప్రతీ సంక్రాన్తౌ పౌర్ణమాస్యాం చైకాదశ్యాం యస్మిన్ కస్మిన్ దినే వా సాయంకాలే స్నాత్వా పూజాస్థానమాగత్య ఆసనే ఉపవిశ్య ఆచమ్య పవిత్రం ధృత్వా సంకల్పం కుర్యాత్. అద్య...పూర్వోక్త ఏవంగుణ విశేషణవిశిష్టాయాం శుభ తిథౌ అముక గోత్రోఽముకశర్మాహం సకలదురితోపశమ సర్వాపచ్ఛాంతిపూర్వక సకలమనోరథసిద్ధ్యర్థం యథా సంపాదితసామగ్ర్యా గణేశ గౌరీ వరుణదేవతాగణపత్యాది చతుష్టయాష్టలోకదేవతా సూర్యాది నవగ్రహదేవతావాహన పూర్వకం సత్యనారాయణపూజనం తత్కథాశ్రవణం చ కరిష్యే. తథా కలశాదిపూజాం శరీరశుద్ధ్యర్థం పురుష సూక్త న్యాసం చ కరిష్యే. ఆసనవిధ్యాదిఘంటా దీపపూజానాంతే "అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపి వా, యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యన్తరః శుచిః" ఇతి పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య. నిర్విఘ్నతాసిద్ధయే గణపతిం చ సంపూజ్య కలశం స్థాపయేత్. మహీ ద్యౌః పృథివీ చన ఇమం యజ్ఞం మిమిక్షతాం పిపృతాం నో భరీమభిః (ఇతి భూమిం స్పృష్ట్వా.) ఓషధయస్సంవదన్తే సోమేన సహ రాజ్ఞా యస్మై కరోతి బ్రాహ్మణస్తగ్ం రాజన్ పారయామసి ఇతి తండుల పుంజం కృత్వా. ఆకలశేషు ధావతి. ఇతిమంత్రేణ కలశం సంస్థాప్య. ఇమం మే గంగేయమునే...ఇతిజలమ్. కాండాత్కాండాత్ప్రరోహన్తీ పరుషః పరుషః పరి, ఏవానో దూర్వే ప్రతను సహస్రేణ శతేన చ. యా శతేన ప్రతనోషి సహస్రేణవిరోహసి, తస్యాస్తే దేవీష్టకే విధేమ హవిషా వయమ్. ఇతిదూర్వాః

'అశ్వత్థేవోనిషదనం—' ఇతి పంచపల్లవాన్. యాః ఫలినీరితి
ఫలమ్. 'సహిరత్నాని దాశుషే—' ఇతి పంచరత్నాని. 'హిరణ్య
రూపః—' ఇతి హిరణ్యం చ ప్రక్షిప్య. యువాసువాసా ఇత్య
నేన వస్త్రం సమర్ప్య తదభావే అక్షతాన్ క్షిపేత్. తతః
పూర్ణాదర్వీతి పూర్ణపాత్రం నిధాయ, తత్త్వాయామి...విర్భిః
ఇతి కలశే వరుణం గంధాదిపంచోపచారైః పూజయేత్. (అథ
వా పురాణోక్త పద్ధత్యుక్తప్రకారేణ కలశస్థాపనం యథా.
చతుర్భుజే విష్ణుపత్ని దివ్యాభరణభూషితే, చతుర్దిక్షు నగపృ
ష్ఠస్థే భూమే త్వాం సంస్పృశామ్యహమ్ ఇతి భూమింస్పృష్ట్వా.
సర్వదేవమయం ధాన్యం సర్వోత్పత్తికరం మహత్, ప్రాణినాం
జీవనోపాయం స్థాపయామీష్టసిద్ధయే. ఇతి ధాన్యరాశిం
కృత్వా. తత్ర, దేవాసురైర్మథ్యమానాదుత్పన్నోఽసి మహో
దధేః, కుంభ త్వయి సురాః సర్వే తీర్థాని జలదాస్సదా. తిష్ఠ
న్తి కామఫలదా రుద్రాదిత్యాదయోఽపిచ, అతోఽత్ర ధాన్య
రాశౌ త్వాం పూజార్థంస్థాపయామ్యహమ్. ఇతి కలశంసంస్థాప్య
గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి, నర్మదే సింధు
కావేరి జలేఽస్మిన్ సన్నిధిం కురు ఇతి శుద్ధజలేనాపూర్య.
కస్తూరికుంకుమాపేతం కర్పూరేణ చ సంయుతం, చందనం
సర్వగంధాఢ్యం కుంభేఽస్మిన్ ప్రక్షిపామ్యహమ్. ఇతి గంధం
ప్రక్షిప్య. కుష్ఠమాంసే హారిద్రాద్యాః సర్వౌషధ్యోఽమృత
ప్రభాః, సర్వామయహరాశ్చాతః కుంభేఽస్మిన్ ప్రక్షిపామ్య
హమ్. ఇత్యోషధీః ప్రక్షిప్య. ధాన్యరాజాంశ్చ మాంగల్యే
ద్విజప్రీతికరాన్ యవాన్, యజ్ఞార్థం నిర్మితానస్మిన్ కలశే
ప్రక్షిపామ్యహమ్. ఇతి యవాన్ ప్రక్షిప్య. త్వం దూర్వేఽ

మృతజన్మాఽసి వందితాఽసి సురాసురైః, సౌభాగ్యం సతతం దేహి సర్వకార్యకరీ భవ ఇతి దూర్వాః ప్రక్షిప్య అశ్వత్థోదుంబరప్లక్షచూతన్యగ్రోధపల్లవాన్, అస్మిన్ కుంభే ప్రక్షిపామి సర్వకర్మసుశోభనాన్. ఇతి పంచపల్లవాన్ తత్త్వచశ్చ నిక్షిప్య. గజాశ్వరథ్యావల్మీకసంగమహ్రదగోకులాత్, మృదమానీయ కుంభేఽస్మిన్ ప్రక్షిపామి చ చత్వరాత్, ఇత్యష్టమృదః. ఫలం మనోహరం స్వాదు మునిదేవప్రియం సదా, అస్మిన్ కుంభే ప్రక్షిపామి సర్వదా మంగళప్రదమ్. ఇతి ఫలమ్. సువర్ణం రజతం ముక్తా రాజావర్తప్రవాళకం, ఇమాని పంచరత్నాని కలశే ప్రక్షిపామ్యహమ్. ఇతి పంచరత్నాని ప్రక్షిప్య. హిరణ్యగర్భగర్భస్థం హేమబీజం విభావసోః, అనన్తపుణ్యఫలద మతః శాన్తింప్రయచ్ఛ మే ఇతి హిరణ్యంనిక్షిప్య. ఈషద్ధౌతేన శుభ్రేణ సదశేనాహతేన చ, సంవేష్టయామి కలశం నూతనేన సువాససా. ఇతి వాససా సంవేష్ట్య. పూర్ణపాత్రం తామ్రమయం శాలితండులపూరితం, ప్రధానదేవపూజార్థం న్యసామి కలశోపరి. ఇతి పూర్ణపాత్రం నిధాయ. దేవతా ఆవాహయేత్. తతః గణేశాదీనాం సూర్యాదినవగ్రహాణాం చ తత్తన్మన్త్రైరావాహనం కృత్వా పూజనం కుర్యాత్. తదిత్థమ్. ఓం గణానాంత్వా...పాదనమ్ గణేశాయ నమః గణేశమావాహయామి. ఓం గౌరీమిమాయ సలిలాని దక్ష... వ్యోమన్. గౌరీమావాహయామి. ఓం తత్త్వాయామి బ్రహ్మణా...షః. వరుణమావా. గణపతిందుర్గాం క్షేత్రపాలం వాస్తోష్పతిం చ ఆవాహ్య. ఇంద్రం అగ్నిం యమం నిరృతిం వరుణం వాయుం కుబేరం ఈశానంచ తత్తన్మన్త్రైర్నామమన్త్రైర్వాఽక్షతపుంజేష్వావాహ్య సూర్యాదీనావాహయేత్. తత్రమన్త్రాః

ఆకృష్ణేన...పశ్యన్. సూర్యమావాహయామి. ఆప్యాయస్వ...
గధే. చంద్రమావా. అగ్నిర్మూర్ధా...జిన్వతి. భౌమమావా
ఉద్బుధ్యస్వాగ్నే...మేతమ్. బుధమావా. బృహస్పతే అతి—
చిత్రమ్. బృహస్పతిమావా. శుక్రంతే అన్యత్...రాతిరస్తు.
శుక్రమావా. శమగ్ని రగ్నిభిః...అపశ్రిధః శనైశ్చరమావా
హయామి. కయా నశ్చిత్ర...వృతా. రాహుమావా. కేతుం
కృణ్వన్న...జాయథాః. కేతుమావా. తదస్తు మిత్రా వరుణే
త్యనేన గణేశాద్యావాహితదేవతాః సుప్రతిష్ఠితాః సంతు
(ఇతి ప్రతిష్ఠాప్య) ఓం భూర్భువః స్వః గణేశాద్యావాహిత
దేవతాభ్యో నమః ధ్యాయామి. ఇత్యాదిషోడశోపచార
పూజాం కుర్యాత్. అథ సత్యనారాయణపూజా ధ్యానమ్.
పుష్పం గృహీత్వా ధ్యానం కుర్యాత్. శాంతాకారం...
సర్వలోకైకనాథమ్. ధ్యాయేత్సత్యం గుణాతీతం గుణత్రయ
సమన్వితం, లోకనాథం త్రిలోకేశం కౌస్తుభాభరణంహరిమ్ నీల
వర్ణం పీతవాసః శ్రీవత్సపదభూషితం, గోవిందం గోకులానం
దం బ్రహ్మాద్యైరపి పూజితమ్ ఇతి ధ్యానమ్ ఓం సహస్రశీర్షా
...గులమ్. ఆగచ్ఛ భగవన్ దేవస్థానే చాత్ర స్థిరోభవ. యా
వత్పూజాంకరిష్యేఽహం తావత్త్వంసన్నిధౌభవ. ఆవాహనమ్.
పురుషఏవేదగ్ం సర్వ...రోహతి. నానారత్నసమాయుక్తం
కార్తస్వరవిభూషితం, ఆసనందేవదేవేశ ప్రీత్యర్థం ప్రతిగృహ్య
తామ్. ఆసనమ్. ఓం ఏతావానస్య...దివి. నారాయణనమస్తేఽ
స్తు నరకార్ణవతారక, పాద్యం గృహాణ దేవేశ మమ సౌఖ్యం
వివర్ధయ. పాద్యమ్. త్రిపాదూర్ధ్వ...అభి వ్యక్తావ్యక్తస్వరూ
పాయహృషీకపతయే నమః, మయానివేదితో భక్త్యాఅర్ఘ్యోఽ

యం ప్రతిగృహ్యతామ్. అర్ఘ్యమ్. తస్మాద్విరాడ...పురః. మన్దా
కిన్యాస్తు యద్వారి సర్వపాపహరం శుభం, తదిదం కల్పితం
దేవ సమ్యగాచమ్యతాం త్వయా. ఆచమనీయమ్. యత్పురు
షేణ హవిషా...ద్ధవిః. గంగా చ యమునా చైవ గోదావరి
సరస్వతీ, నర్మదాసింధుకావేర్యస్తాభ్యః స్నానంకురు ప్రభో. స్నా
నం పంచామృతస్నానమ్. ఆప్యాయస్వ...గధే సురభేస్తు సము
త్పన్నం దేవర్షి పితృతృప్తిదం, మయా దత్తం పయోదేవస్నా
నార్థం ప్రతిగృహ్యతామ్ క్షీరేణ స్నాపయామి. దధిక్రావ్ణో
...దధ్నాచైవ మహాదేవ స్నాపనం క్రియతే మయా, గృహాణ
త్వంసురాధీశ ప్రసన్నో మాంభవావ్యయ. దధ్నా స్నాపయామి.
శుక్రమసి జ్యోతిరసి...రశ్మిభిః. సర్పిషాచ జగన్నాథ స్నాపనం
క్రియతేఽధునా. గృహాణ శ్రద్ధయాఽనన్త తవ ప్రీత్యై మనో
హరమ్. ఘృతేన స్నాపయామి. మధువాతాఋ...సంత్వోష
ధీః. ఇదం మధు మయా దత్తం తవ తుష్ట్యర్థమేవ చ, స్నా
తుం గృహాణ దేవేశ తతః శాంతిం ప్రయచ్ఛ మే. మధునా
స్నాపయామి. స్వాదుః పవస్వ దివ్యాయ...అదాభ్యః సితయా
చ సురశ్రేష్ఠ స్నాపనం క్రియతే త్వయి, తస్మాద్భక్తపరాధీన
ప్రసన్నో భవ సర్వదా. శర్కరయా స్నపయామి. ఇతిపంచా
మృతస్నానమ్. గంధద్వారాం...శ్రియమ్. గంధోదకేన దేవేశ
కుశపుష్పఫలోదకైః, రత్నాంబునా చ శుద్ధేన స్నాపయామి
పృథక్ పృథక్. చందనోదకేన స్నపయామి. మధువాతా...ష
ధీః. మధుపర్కస్నానం, అనంతసర్వకామానామప్యధీశ్వర సౌ
ఖ్యద. మధుపర్కం గృహాణేమం మయా దత్తమధోక్షజ.
కనిక్రదత్సు...తైలం పుష్పసుగంధాఢ్యం భ్రమద్భ్రమరనా

దితం, విలేపయామి సర్వాంగే సువర్ణచషకస్థితమ్. తైలాభ్యం గమ్ ఉద్వర్తనం తవాంగేఽస్మిన్ లేపయామి సుభక్తితః, కాశ్మీ రాగురుకర్పూర మృగనాభివినిర్మితమ్. ఉన్మర్దనమ్. స్నానార్థం జలమానీతం శీతముష్ణం యథారుచి, సుగంధితం సర్వనదీతీర్థే భ్యః ప్రతిగృహ్యతామ్. ఇతిమాంగలికస్నానమ్. గంధాదిదక్షి ణాంతోపచారైః సంపూజ్య. పురుషసూక్తాదిభిః రుద్రాదిభి రన్యైశ్చఅభిషేకః తం యజ్ఞ...శ్చయే. వేదసూక్తసమాయుక్తే యజ్ఞసామసమన్వితే, సర్వవర్ణప్రదే దేవ వాససీ ప్రతిగృహ్య తామ్ వస్త్రమ్. తస్మాద్యజ్ఞాత్సర్వహుతః...శ్చయే. బ్రహ్మా విష్ణుమహేశైశ్చ నిర్మితం బ్రహ్మసూత్రకం, యజ్ఞోపవీతదా నేన ప్రీయతాం కమలాపతిః. యజ్ఞోపవీతమ్. తస్మాద్యజ్ఞాత్సర్వ హుతః ఋచః...జాయత. శ్రీఖండంచన్దనం దివ్యం గంధాఢ్యం సుమనోహరం, విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్య తామ్. గంధమ్. అహిరివ భోగైః పర్యేతి...కస్తూర్యాద్యాశ్చ యే గంధా భోగార్థం తే మయా హృతాః, అనేక గంధసంయు క్తాః ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్. ఇతి పరిమళద్రవ్యాణి సౌ భాగ్యద్రవ్యాణి చ. అలంకారార్థమక్షతాన్ సమర్పయామి. తస్మాదశ్వా అజా...జావయః. మల్లికాదిసుగంధీని మాలత్యా దీని వై ప్రభో, మయాఽహృతాని పూజార్థం పుష్పాణి ప్రతి గృహ్యతామ్ పుష్పాణి. అత్ర సంభవే సహస్రతులసీ సమర్ప ణమ్ (విష్ణుసహస్రనామ. కృష్ణాష్టోత్తర శతనామపూజా చ కార్యా) వనమాలాం సుగంధాఢ్యాం నానాపుష్పైః సమన్వి తాం, పూజార్థం సాధితాం దేవ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్. పుష్పమాలామ్. యత్పురుషం...వుచ్యేతే. వనస్పతిరసోద్భూ

తో గంధాఢ్యోగంధఉత్తమః, ఆఘ్రేయః సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్ ధూపమ్ బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్...అజాయత సాజ్యం...తిమిరాపహ.దీపమ్ చంద్రమా మనసోజాతః...జాయత. ఘృతపక్వం హవిష్యాన్నం పాయసం చ సశర్కరం, నానావిధం చ నైవేద్యం విష్ణో మే ప్రతిగృహ్యతామ్. నైవేద్యమ్. సర్వపాపహరం దివ్యం గాంగేయం నిర్మలం జలం, మయా హ్యాచమనం దత్తం గృహ్యతాం పురుషోత్తమ. శుద్ధాచమనమ్. నారికేళం మాతులుంగం కపిత్థం కదలీఫలం, కూష్మాండం కర్కటీయుక్తం గృహ్యతామఖిలార్థద. ఇదం ఫలం మయా దేవ స్థాపితం పురతస్తవ, తేన మే సఫలావాప్తిర్భవేజ్జన్మనిజన్మని. ఇతిఫలమ్. లవంగకర్పూరయుతం తాంబూలం సురపూజితం, ప్రీత్యా గృహాణ దేవేశ మమ సౌఖ్యం వివర్ధయ. తాంబూలమ్. ఓం శ్రియే జాతః...చతుర్వర్తి సమాయుక్తం ఘృతేన చ సుపూరితం, నీరాజనేన సంతుష్టో భవత్వేవ జగత్పతిః నీరాజనమ్. కర్పూరదీపం సుమనోహరం ప్రభో దదామి తే దేవవర ప్రసీద భో, పాపాపకారం త్వరితం నివారయ ప్రజ్ఞానదీపం మనసి ప్రదీపయ. కర్పూరారార్తికమ్. ఓం నాభ్యా ఆసీ...యన్. నమోఽస్త్వనంతాయ సహస్రమూర్తయే సహస్రపాదాక్షి శిరోరుబాహవే, సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే సహస్రకోటీయుగధారణే నమః నమస్కారమ్. సప్తాస్యాసన్...పశుమ్. యానికానిచ...పదేపదే. ప్రదక్షిణమ్. యజ్ఞేన యజ్ఞ... దేవాః. కహ్లారనీలకమలోత్పలపారిజాతపున్నాగకైఃకదళిచంపకపాటలైశ్చ, బిల్వప్రవాళతులసీ శతపత్త్రజాతీ పుష్పైశ్చ క్లృప్తమముమంజలిమర్పయామి. ఇతి అన్యైశ్చ మంత్రై

పుష్పాంజలిం సమర్పయేత్. తతో గీతవాద్యనృత్త ఛత్రచామరాది రాజోపచారార్థే అక్షతాన్ సమర్ప్య దేవం సంప్రార్థ్య స్తువీత. యన్మయా భక్తియుక్తేన పత్రం పుష్పం ఫలం జలం, నివేదితం చ నైవేద్యం తద్గృహాణానుకంపయా. మంత్రహీనం...దస్తు మే. అమోఘం పుండరీకాక్షం నృసింహం దైత్యసూదనం, హృషీకేశం జగన్నాథం వాగీశం వరదాయకమ్. గుణత్రయం గుణాతీతం గోవిందం గరుడధ్వజం, జనార్దనం జనాతీతం జానకీవల్లభం హరిమ్. ప్రణమామి సదా భక్త్యా నారాయణమతః పరం, దుర్గమే విషమే ఘోరే శత్రుభిః పరిపీడితే. నిస్తారయస్వ సర్వేషు తథానిష్టభయేషు చ. నామాన్యేతాని సంకీర్త్య ఈప్సితం ఫలమాప్నుయాత్. సత్యనారాయణం దేవం వందేఽహం కామదం ప్రభుం, లీలయా వితతం విశ్వం యేన తస్మై నమోనమః. ఇతి ప్రార్థనా. యస్యస్మృత్యా ...సత్యనారాయణః సుప్రీతః సుప్రసన్నః వరదో భవతు.

ఇతి సత్యనారాయణవ్రతపూజావిధానమ్.

శ్రీసత్యనారాయణవ్రతకథాప్రారంభః.

ప్రథమోఽధ్యాయః.

శ్లో. ఏకదా నైమిశారణ్యే ఋషయశ్శౌనకాదయః, పప్రచ్ఛుర్మునయస్సర్వే సూతం పౌరాణికం ఖలు. శ్లో. వ్రతేన తపసా కింవా ప్రాప్యతే వాంఛితం ఫలం, తత్సర్వం శ్రోతుమిచ్ఛామ కథయస్వ మహామునే. సూతః. శ్లో. నారదేనైవ సంపృష్టో భగవాన్ కమలాపతిః, సురర్షయే యథైవాహ తచ్ఛృణుధ్వం సమాహితః. శ్లో. ఏకదా నారదో యోగీ పరానుగ్రహకాంక్ష

యా, పర్యట న్వివిధాన్ లోకా న్మర్త్యలోకముపాగతః తతో
దృష్ట్వా జనా స్సర్వా న్నానాక్లేశసమన్వితాన్. నానాయోని
సముత్పన్నాన్ క్లిశ్యమానాన్ స్వకర్మభిః. కేనోపాయేన చైతే
షాం దుఃఖనాశో భవేద్ధ్రువం, ఇతి సంచింత్య మనసా విష్ణు
లోకం గత స్తథా. తత్ర నారాయణం దేవం శుక్లవర్ణం చతుర్భు
జం, శంఖచక్రగదాపద్మవనమాలావిభూషితమ్. దృష్ట్వా తం దే
వదేవేశం స్తోతుం సముపచక్రమే నారదః శ్లో. నమో వాఙ్మన
సాతీతరూపాయానంతశక్తయే. ఆదిమధ్యాంతహీనాయ నిర్గు
ణాయ గుణాత్మనే. సర్వేషామాదిభూతాయ భక్తానామార్తి
నాశినే, శ్రుత్వా స్తోత్రం తతో విష్ణుర్నారదం ప్రత్యభాషత. శ్రీ
భగవానువాచ. శ్లో. కిమర్థమాగతోఽసి త్వం కిం తే మనసి
వర్తతే, కథయస్వ మహాభాగ తత్సర్వం కథయామి తే. నారదః.
శ్లో. మర్త్యలోకే జనా స్సర్వే నానాక్లేశసమన్వితాః, నానా
యోనిసముత్పన్నాః పచ్యంతే పాపకర్మభిః తత్కథం తే విము
చ్యన్తే లఘూపాయేన తద్వద, శ్రోతుమిచ్ఛామి తత్సర్వం కృ
పాస్తి యది తే మయి. శ్రీభగవానువాచ. శ్లో. సాధు పృష్టం
త్వయా వత్స లోకానుగ్రహకాంక్షయా, యత్కృత్వా ము
చ్యతే మోహా త్తచ్ఛృణుష్వ వదామి తే. వ్రతమస్తి మహః
పుణ్యం స్వర్గమర్త్యేషు దుర్లభం, తవ స్నేహా న్మయా వత్స ప్ర
కాశిక్రియతేఽధునా. సత్యనారాయణస్యైవ వ్రతం సమ్యగ్వి
ధానతః, కృత్వా సద్యస్సుఖం భుక్త్వా పరం మోక్షమవాప్నుయా
త్, తచ్ఛ్రుత్వా భగవద్వాక్యం నారదో మునిరబ్రవీత్. నార
దః. శ్లో. కిం ఫలం కిం విధానం చ కృతం కేనైవ తద్వ్రతం, త
త్సర్వం విస్తరా ద్బ్రూహి కదా కార్యం హి తద్వ్రతమ్. శ్రీభగ

షాను వాచ. శ్లో. దుఃఖశోకాదిశమనం ధనధాన్యవివర్ధనం, సౌభాగ్యసంతతికరం సర్వత్ర విజయప్రదమ్. యస్మిన్కస్మిన్దినేమర్త్యో భక్తిశ్రద్ధాసమన్వితం, సత్యనారాయణం దేవం యజేచ్చైవ నిశాముఖే. బ్రాహ్మణై ర్బాంధవైశ్చైవ సహితో ధర్మతత్పరః, నైవేద్యం భక్తితో దద్యాత్సపాదం భక్ష్యముత్తమమ్. గోధూమస్యచ చూర్ణం వా శర్కరా చ గుడం తథా, సపాదం సర్వభక్ష్యాణి చైకీకృత్య నివేదయేత్. విప్రాయ దక్షిణాం దద్యాత్కథాం శ్రుత్వా జనైస్సహ, తతశ్చబంధుభిస్సార్థం విప్రాంశ్చ ప్రతిభోజయేత్. సపాదంభక్షయేద్భక్త్యానృత్యగీతాదికం చరేత్, తతశ్చస్వగృహం గచ్ఛేత్సత్యనారాయణంస్మరన్. ఏవంకృతే మనుష్యాణాం వాంఛాసిద్ధిర్భవేద్ధ్రువం, విశేషతః కలియుగేలఘూపాయోఽపిభూతలే. ప్రథమోఽధ్యాయః సమాప్తః.

ద్వితీయోఽధ్యాయః.

సూతః. అథాన్యత్సంప్రవక్ష్యామి కృతం యేన పురా ద్విజ, కశ్చిత్కాశీపురేరమ్యే హ్యాసీద్విప్రోఽతినిర్ధనః. క్షుత్తృడ్భ్యాం వ్యాకులో భూత్వా భృశం బభ్రామ భూతలే, దుఃఖితం బ్రాహ్మణం దృష్ట్వా భగవాన్ బ్రాహ్మణప్రియః. వృద్ధబ్రాహ్మణరూపస్తం పప్రచ్ఛ ద్విజమాదరాత్, కిమర్థం భ్రమసే విప్ర మహీం నిత్యం సుదుఃఖితః. తత్సర్వం శ్రోతుమిచ్ఛామి కథ్యతాం ద్విజసత్తమ, బ్రాహ్మణః. శ్లో. బ్రాహ్మణోఽతి దరిద్రోఽహం భిక్షార్థం వై భ్రమే మహీం, ఉపాయం యది జానాసి కృపయా కథయ ప్రభో. వృద్ధబ్రాహ్మణః. శ్లో. సత్యనారాయణో విష్ణుర్వాంఛితార్థఫలప్రదః, తస్య త్వం పూజనం విప్ర కురుష్వ వ్రతముత్తమమ్. యత్కృత్వా సర్వదుఃఖేభ్యో

ముక్తో భవతి మానవః, విధానం చ వ్రతస్యాపి విప్రాయా
భాష్య యత్నతః. సత్యనారాయణో వృద్ధస్తత్రైవాన్తరధీయత,
తద్వ్రతం సంకరిష్యామి యదుక్తం బ్రాహ్మణేన వై. ఇతి సం
చింత్య విప్రోఽసౌ రాత్రౌ నిద్రాం న లబ్ధవాన్, తతః ప్రాతస్స
ముత్థాయ సత్యనారాయణవ్రతమ్. కరిష్య ఇతి సంకల్ప్య భి
క్షార్థ మగమద్ద్విజః, తస్మిన్నేవ దినే విప్రః ప్రచురంద్రవ్యమా
ప్తవాన్. తేనైవ బంధుభిస్సార్ధం సత్యస్య వ్రతమాచరత్,
సర్వదుఃఖవినిర్ముక్తస్సర్వసమ్పత్సమన్వితః. బభూవ స ద్విజ
శ్రేష్ఠో వ్రతస్యాస్య ప్రభావతః, తతః ప్రభృతి కాలం చ మాసి
మాసి వ్రతం కృతమ్. ఏవం నారాయణస్యేదం వ్రతం కృత్వా
ద్విజోత్తమః, సర్వపాపవినిర్ముక్తో దుర్లభం మోక్షమాప్త
వాన్, వ్రతమస్య యదా విప్రాః పృథివ్యాం సంకరిష్యతి. తదైవ
సర్వదుఃఖంచ మనుజస్య వినశ్యతి, ఏవం నారాయణేనోక్తం
నారదాయ మహాత్మనే. మయా తత్కథితం విప్రాః కిమన్యత్కథ
యామి వః ఋషయః శ్లో. తస్మాద్విప్రాచ్ఛ్రుతం కేన పృథివ్యాం
చరితం మునే, తత్సర్వం శ్రోతుమిచ్ఛామః శ్రద్ధాఽస్మాకం ప్రజా
యతే. సూతః. శ్లో. శృణుధ్వం మునయస్సర్వే వ్రతం యేన కృతం
భువి, ఏకదా స ద్విజవరో యథావిభవవిస్తరైః. బంధుభిస్స్వజ
నైస్సార్ధం వ్రతం కర్తుం సముద్యతః, ఏతస్మిన్నంతరే కాలే
కాష్ఠక్రేతా సమాగమత్. బహిః కాష్ఠం చ సంస్థాప్య విప్రస్య
గృహమాయయా. తృష్ణయా పీడితస్తాంశ్చ దృష్ట్వా విప్రకృ
తం వ్రతం, ప్రణిపత్య ద్విజం ప్రాహ కిమిదం క్రియతే త్వయా.
కృతే కిం ఫలమాప్నోతి విస్తరాద్వద మే ప్రభో విప్రః. శ్లో.
సత్యనారాయణస్యేదం వ్రతం సర్వేప్సితప్రదం, తస్య ప్రసాదా

న్మై సర్వం ధనధాన్యాదికం మహత్. తస్మా దేతద్వ్రతంజ్ఞాత్వా కాష్ఠక్రేతాఽతిహర్షితః, పపౌ జలం ప్రసాదం చ భుక్త్వా స్వ నగరం యయౌ. సత్యనారాయణం దేవం మనసా ఇత్యచింత యత్, కాష్ఠవిక్రయతో గ్రామే ప్రాప్యతే చాద్య యద్ధనమ్. తే నైవ సత్యదేవస్య కరిష్యే వ్రతముత్తమం, ఇతిసంచింత్య మనసా కాష్ఠం కృత్వా తు మస్తకే. జగామ నగరే రమ్యే ధనినాం యత్రసంస్థితిః, తద్దినే కాష్ఠమూల్యం చ ద్విగుణం ప్రాప్తవాన సౌ. తతః ప్రసన్నహృదయ స్సుపక్వం కదళీఫలం, శర్కరాఘృత దుగ్ధం చ గోధూమస్య స చూర్ణకమ్: కృత్వైకత్ర స పాదంచ గృహీత్వా స్వగృహం యయౌ. తతో బంధూన్ సమాహూ య చకార విధినా వ్రతం, తద్వ్రతస్య ప్రభావేన ధనపుత్రాన్వి తోఽభవత్, ఇహలోకే సుఖం భుక్త్వా చాన్తే సత్యపురం యయౌ ద్వితీయోఽధ్యాయః సమాప్తః.

తృతీయోఽధ్యాయః.

సూతః. శ్లో. పునరగ్రే ప్రవక్ష్యామి శ్రుణుధ్వం మునిస త్తమాః, పురాచోల్కాముఖోనామనృపశ్చాసీన్మహీపతిః జితేం ద్రియః సత్యవాదీ యయౌ దేవాలయం ప్రతి, దినే దినే ధనం దత్వా ద్విజాన్సంతోషయత్సుధీః. భార్యా తస్య ప్రముగ్ధా చ సరోజవదనా సతీ, భద్రశీలానదీతీరే సత్యస్య వ్రతమాచరత్. ఏతస్మిన్నంతరే తత్ర సాధురేకస్సమాహితః, వాణిజ్యార్థం బహుధనై రనేకైః పరిపూరితామ్. నావం సంస్థాప్యత త్తీరే జగా మనృపతింప్రతి, దృష్ట్వాచ వ్రతినం భూపం పప్రచ్ఛ వినయాన్వి తః. సాధుః శ్లో. కిమిదం కురుషే రాజన్ భక్తియుక్తేన చేతసా, ప్రకాశం కురు తత్సర్వం శ్రోతుమిచ్ఛామి సాంప్రతమ్. రాజో

వాచ. శ్లో. పూజనం క్రియతే సాధో విష్ణోరతులతేజసః, వ్రతం
చ స్వజనైస్సార్థం పుత్రాద్యవాప్తికామ్యయా. భూపస్య వచ
నం శ్రుత్వా సాధుః ప్రోవాచ సాదరం, మమాపి సంతతిర్నా
స్తి ఏతస్మాజ్జాయతే ధ్రువమ్. తతో నివృత్య వాణిజ్యాత్సానం
దో గృహమాగతః, భార్యాయై కథితం సర్వం వ్రతం సన్తతి
దాయకమ్. తదా వ్రతం కరిష్యామి యదా మే సంతతిర్భవేత్,
ఇతి లీలావతీం ప్రాహ పత్నీం సాధుస్సత్తమః. ఏకస్మిన్దివసే
తస్య భార్యా లీలావతీసతీ, భర్తృయుక్తాఽనందచిత్తాఽ భవద్ధ
ర్మపరాయణా. గర్భిణీసాఽభవత్తస్య భార్యా సత్యప్రసాదతః,
దశమే మాసి వై తస్యాః కన్యారత్నమజాయత. దినేదినే సా
వవృధే శుక్లపక్షే యథా శశీ, నామ్నా కలావతీ చేతి తన్నా
మకరణం కృతమ్. తతో లీలావతీ ప్రాహ స్వామినం మధురం
వచః, న కరోషి కిమర్థం వై పురా సంకల్పితం వ్రతమ్. సాధురు
వాచ శ్లో. వివాహసమయే త్వస్యాః కరిష్యామి వ్రతం ప్రియే,
ఇతి భార్యాం సమాశ్వాస్య జగామ నగరం ప్రతి. తతః కలా
వతీ కన్యా వవృధే పితృవేశ్మని, దృష్ట్వా కన్యాం తతస్సాధుః
నగరే సఖిభిస్సహ. మంత్రయిత్వా ద్రుతం దూతం ప్రేషయా
మాస ధర్మవిత్, వివాహార్థం చ కన్యాయా వరం శ్రేష్ఠం
విచారయ. తేనాజ్ఞప్తశ్చ దూతోఽసౌ కాంచనం నగరం య
యౌ, తస్మాదేకం వణిక్పుత్రం సమాదాయాగతో హి సః.
దృష్ట్వా తం సుందరం బాలం వణిక్పుత్రం గుణాన్వితం, జ్ఞాతిభి
ర్బంధుభిస్సార్థం పరితుష్టేన చేతసా, దత్తవాన్ సాధుపుత్రా
య కన్యాం విధివిధానతః. తతోఽభాగ్యవశాత్తేన విస్మృతం
వ్రతముత్తమం, వివాహసమయే తస్యాస్తేన రుష్టోఽభవత్ప్రి

భుః. తతః కాలేన నియతో నిజకర్మవిశారదః. వాణిజ్యార్థం తత
శ్శీఘ్రం జామాతృసహితో వణిక్, రత్నసానుపురే రమ్యే
గత్వా సింధుసమీపతః. వాణిజ్యమకరోత్సాధు ర్జామాత్రా
శ్రీమతా సహ, తౌ గతౌ నగరే రమ్యే చంద్రకేతోర్నృపస్య
చ. ఏతస్మిన్నవకాశే తు సత్యనారాయణః ప్రభుః, భ్రష్టప్ర
తిజ్ఞమాలోక్య శాపం తస్మై ప్రదత్తవాన్. దారుణం కఠినం చా
స్య మహద్దుఃఖం భవిష్యతి, ఏకస్మిన్దివసే రాజ్ఞో ధనమాదాయ
తస్కరః తత్రైవ చాగతశ్చోరో వణిజౌ యత్ర సంస్థితౌ, తత్ప
శ్చాద్ధావకాన్ దూతాన్ దృష్ట్వా భీతేన చేతసా. ధనం సంస్థా
ప్య తత్రైవ స తు శీఘ్రమలక్షితః. తతో దూతాస్సమాయా
తా యత్రాస్తే సజ్జనో వణిక్. దృష్ట్వా నృపధనం తత్ర బద్ధ్వా
నీతౌ వణిక్సుతౌ, హర్షేణ ధావమానాశ్చ నిన్యుస్తౌ రాజ
సమ్ముఖమ్. తస్కరౌ ద్వౌ సమానీతౌ విలోక్యాజ్ఞాపయ ప్ర
భో, రాజ్ఞాజ్ఞప్తా స్తతశ్శీఘ్రం దృఢం బద్ధ్వా తు తావుభౌ. స్థా
పితౌ ద్వౌ మహాదుర్గే కారాగారేఽవిచారతః, మాయయా
సత్యదేవస్య న శ్రుతం కైస్తయోర్వచః అతస్తయోర్ధనం రాజ్ఞా
గృహీతం చంద్రకేతునా, తచ్ఛాపాచ్చ తయో ర్గేహే భార్యా
చైవాతిదుఃఖితా. చోరేణాపహృతం సర్వం గృహే యచ్చ
స్థితంధనం, ఆధివ్యాధిసమాయుక్తా క్షుత్పిపాసాతిదుఃఖితా. అన్న
చింతాతురా భూత్వా బభ్రామ చ గృహే గృహే, కలావతీ తు
కన్యాపి బభ్రామ ప్రతివాసరమ్. ఏకస్మిన్దివసే జాతా క్షుధార్తా
ద్విజమందిరం, గత్వాఽపశ్యద్వ్రతం తత్ర సత్యనారాయణస్య
చ. ఉపవిశ్య కథాం శ్రుత్వా వరం ప్రార్థితవత్యపి, ప్రసాదభక్ష
ణం కృత్వా యయౌ రాత్రౌ గృహం ప్రతి. మాతా కలావతీం

కన్యాం కథయామాస ప్రేమతః, త్వం తు రాత్రౌ స్థితా కుత్ర కిం తే మనసి వర్తతే. కన్యా కలావతీ ప్రాహ మాతరం ప్రతి సత్వరం, ద్విజాలయే వ్రతం మాతః దృష్టం వాంఛితసిద్ధిదమ్. తచ్ఛ్రుత్వా కన్యకావాక్యంవ్రతంకర్తుంసముద్యతా, సాముదా తు వణిగ్భార్యా సత్యనారాయణస్య వై. వ్రతం చక్రే సైవ సాధ్వీబంధుభిస్స్వజనైస్సహ, భర్తృజామాతరౌ క్షిప్రమాగచ్ఛేతాంస్వమాశ్రమమ్ అపరాధం చ మే భర్తుర్జామాతుః క్షంతుమర్హసి, వ్రతేనానేన సంతుష్టో సత్యనారాయణప్రభుః. దర్శయామాస స్వప్నం హి చంద్రకేతుం నృపోత్తమం, బంధినౌ మోచయ ప్రాతర్వణిజౌ నృపసత్తమ. దేయం ధనం చ తత్సర్వం గృహీతం యత్త్వయాఽధునా, నో చేత్త్వాం నాశయిష్యామి సరాజ్యధనపుత్రకమ్. ఏవమాభాష్య రాజానం ధ్యానగమ్యోఽభవత్ప్రభుః, తతః ప్రభాతసమయే రాజా చ స్వజనైస్సహ. ఉపవిశ్య సభామధ్యే ప్రాహ స్వప్నం జనం ప్రతి, బద్ధౌ మహాజనౌ శీఘ్రం మోచయేత్తౌ వణిక్సుతౌ. ఇతిరాజ్ఞో వచశ్శ్రుత్వా మోచయిత్వా మహాజనౌ, సమానీయ నృపస్యాగ్రే ప్రాహుస్తే వినయాన్వితాః ఆనీతౌ ద్వౌ వణిక్పుత్రౌ ముక్తౌ నిగళబంధనాత్, తతో మహాజనౌ నత్వా చంద్రకేతుంనృపోత్తమమ్ స్మరంతౌ పూర్వవృత్తాంతం నోచతుర్భయవిహ్వలౌ, రాజా వణిక్సుతౌ వీక్ష్యవచః ప్రోవాచ సాదరమ్. దైవాత్ప్రాప్తం మహద్దుఃఖ మిదానీం నాస్తి వైభయం, తదా నిగళసంత్యాగం క్షౌరకర్మాద్యకారయత్. వస్త్రాలంకారకం దత్వా పరితోష్య నృపశ్చ తౌ, పురస్కృత్య వణిక్పుత్రౌ వచసా ఽతోషయద్భృశం, పురానీతం తు యద్ద్రవ్యం ద్విగుణీకృత్య దత్తవాన్, ప్రోవాచ తౌ

తతో రాజా గచ్ఛ సాధో నిజాశ్రమం, రాజానం ప్రణిప్రత్యా హా గంతవ్యం త్వత్ప్రసాదతః. తృతీయోఽధ్యాయః సమాప్తః.

చతుర్థోఽధ్యాయః.

సూతఉవాచ శ్లో. యాత్రాం తు కృతవాన్సాధుర్మంగళాయనపూర్వికాం, బ్రాహ్మణాయ ధనం దత్వా తదా తు నగరం యయౌ. కియద్దూరే గతేసాధౌ సత్యనారాయణః ప్రభుః, జిజ్ఞాసాం కృతవాన్సాధో కిమస్తి తవ నౌస్థితమ్. తతో మహాజనౌ మత్తౌ హేలయా చ ప్రహస్య వై, కథం పృచ్ఛసి భో దండిన్ ముద్రాం నేతుం కిమిచ్ఛసి. లతాపత్రాదికం చైవ వర్తతే తరణౌ మమ, నిష్ఠురస్య వచశ్శ్రుత్వా సత్యం భవతు తే వచః. ఏవముక్త్వా గతశ్శీఘ్రం దండీ తస్య సమీపతః, కియద్దూరే తతో గత్వాస్థితస్సింధుసమీపతః గతే దండిని సాధుశ్చ కృతనిత్యక్రియస్తదా, ఉత్థితస్తరణీందృష్ట్వా విస్మయం పరమం యయౌ. దృష్ట్వా లతాదకం చైవ మూర్ఛితో న్యపతద్భువి, లబ్ధసంజ్ఞో వణిక్పుత్రస్తతశ్చింతాన్వితోఽభవత్. తదా తు దుహితుః కాన్తో వచనం చేదమబ్రవీత్, కిమర్థం క్రియతే శోకశ్శాపో దత్తశ్చ దండినా. శక్యతేఽనేన సర్వం హి కర్తుం చాత్ర న సంశయః, అతస్తచ్ఛరణం యామో వాఞ్ఛితార్థో భవిష్యతి. జామాతుర్వచనం శ్రుత్వా తత్సకాశం గతస్తదా, దృష్ట్వా చ దండినం భక్త్యా నత్వా ప్రోవాచ సాదరమ్ క్షమస్వ చాపరాధం మే యదుక్తం తవసన్నిధౌ, ఏవం పునఃపునర్నత్వా మహాశోకాకులాభవత్. ప్రోవాచ వచనం దండీ విలపన్తం విలోక్య చ, మా రోదీః శృణు మద్వాక్యం మమ పూజా బహిర్ముఖః. మమాజ్ఞయా చ దుర్బుద్ధే లబ్ధం దుఃఖం ముహు

ర్షహాః, తచ్ఛ్రుత్వా భగవద్వాక్యం స్తుతిం కర్తుం సముద్యతః. సాధురువాచ. త్వన్మాయామోహితాస్సర్వే బ్రహ్మాద్యాస్త్రిదివౌకసః, ప్రజానంతి గుణాన్ రూపం తవాశ్చర్యమిదం ప్రభో. మూఢోఽహం త్వాం కథం జానే మోహితస్తవ మాయయా, ప్రసీద పూజయిష్యామి యథావిభవవిస్తరైః. పురావిత్తంచ తత్సర్వం త్రాహి మాం శరణాగతం, శ్రుత్వా భక్తియుతం వాక్యం పరితుష్టో జనార్దనః. వరం చ వాంఛితం దత్వా తత్రైవాంతర్దధే హరిః, తతో నావం సమారుహ్య దృష్ట్వా విత్తప్రపూరితామ్ కృపయా సత్యదేవస్య సఫలం వాంఛితం మమ, ఇత్యుక్త్వా స్వజనైస్సార్ధం పూజాం కృత్వాయథావిధి. హర్షేణ చాభవత్పూర్ణః సత్యదేవప్రసాదతః, నావం సంయోజ్య యత్నేన స్వదేశే గమనం కృతమ్. సాధుర్జామాతరం ప్రాహ పశ్య రత్నపురీం మమ, దూతం చ ప్రేషయామాస నిజవిత్తస్య రక్షకమ్. దూతోఽసౌ నగరంగత్వా సాధుభార్యాం విలోక్య చ, ప్రోవాచ వాంఛితం వాక్యం నత్వా బద్ధాంజలిస్తదా. నికటే నగరస్యైవ జామాత్రా సహితో వణిక్, ఆగతో బంధువర్గైశ్చ స్వజనైర్బహుభిర్యుతః, శ్రుత్వా దూతముఖాద్వాక్యం మహాహర్షవతీ సతీ. సత్యపూజాం తతః కృత్వా ప్రోవాచ తనుజాం ప్రతి, వ్రజామి శీఘ్రమాగచ్ఛ సాధుసందర్శనాయ చ. ఇతిమాతుర్వచః శ్రుత్వావ్రతం కృత్వాసమాప్య చ, ప్రసాదం చ పరిత్యజ్య గతా సాపి పతింప్రతి. తేన రుష్టః సత్యదేవో భర్తారం తరణిం తథా. సంహృత్య చ ధనైస్సార్థం జలే తస్యావమజ్జయత్. తతః కలావతీ కన్యా న విలోక్య నిజం పతిం, శోకేన మహతా తత్ర రుదతీ చాపతద్భువి. దృష్ట్వా

కథావిథాం నావం కన్యాం చ బహుదుఃఖితాం, భీతేన మన సా దుఃఖం మహాశ్చర్యమిదం భవేత్. చింతమానాశ్చ తేసర్వే బభూవురనివారకాః, తతో లీలావతీ కన్యాం దృష్ట్వా సా విహ్వాలాఽభవత్. విలలాపాతిదుఃఖేన భర్తారం చేదమబ్రవీత్. ఇదానీం నౌకయా సార్ధం కథం సోఽభూదలక్షితః, న జానే కస్య దేవస్య హేలయా చైవ సా హృతా. సత్యదేవస్య మాహాత్మ్యం జ్ఞాతుం వా కేన శక్యతే, ఇత్యుక్త్వా విలలాపై వ తతశ్చ స్వజనైః సహ. తతో లీలావతీకన్యాం క్రోడీకృత్వా రురోద హ, తతః కలావతీ కన్యా నష్టే స్వామిని దుఃఖితా. గృహీత్వా పాదుకాం తస్యానుగంతుం చ మనోదధే, కన్యాయా శ్చరితం దృష్ట్వా సభార్యః సజనో వణిక్. అతిశోకేన సంతప్తశ్చింతయామాస ధర్మవిత్, హృతం వా సత్యదేవేన భ్రాన్తోఽహం.సత్యమాయయా. సత్యపూజాం కరిష్యామి య థావిభవవిస్తరైః, ఇతి సర్వాః సమాహూయ కథయిత్వా మ నోరథమ్. నత్వా చ దండవద్భూమౌ సత్యదేవం పునః పునః. తతస్తుష్టః సత్యదేవో దీనానాం పరిపాలకః, జగాద వచనం చైనం కృపయా భక్తవత్సలః. త్యక్త్వా ప్రసాదం తే కన్యా పతిం ద్రష్టుం సమాగతా, అతో దృష్టోఽభవత్తస్యాః కన్యకా యాః పతిర్ధ్రువమ్. గృహం గత్వా ప్రసాదం చ భుక్త్వా సాఽఽయాతి చేత్పునః. లబ్ధభర్త్రీ సుతా సాధో భవిష్యతి న సంశయః కన్యకా తాదృశం వాక్యం శ్రుత్వా గగనమండలాత్, క్షిప్రం తదాగృహం గత్వా ప్రసాదం చ బుభోజ సా. సా పశ్చాత్పునరాగత్య దదర్శ సజనం పతిం, తతః కలావతీ కన్యా జగాద పితరం ప్రతి. ఇదానీం చ గృహం యాహి విలం

బం కురుషే కథం, తచ్ఛ్రుత్వా కన్యకావాక్యం సంతుష్టో౽భూద్వణిక్సుతః. పూజనం సత్యదేవస్య కృత్వా విధివిధానతః, ధనైర్బంధుగణైస్సార్ధం జగామ నిజమందిరమ్. పౌర్ణమాస్యాం చ సంక్రాన్తౌ కృతవాన్ సత్యపూజనం, ఇహ లోకే సుఖం భుక్త్వా చాన్తే సత్యపురం యయౌ. ౨౨. చతుర్థో౽ధ్యాయః.

పంచమో౽ధ్యాయః.

సూత ఉవాచ. అథాన్యత్సం ప్రవక్ష్యామి శృణుధ్వం మునిసత్తమాః, ఆసీత్తుంగధ్వజో రాజా ప్రజాపాలనతత్పరః, ప్రసాదం సత్యదేవస్య త్యక్త్వా దుఃఖమవాప సః. ఏకదా స వనం గత్వా హత్వా బహువిధాన్ పశూన్. ఆగత్య వటమూలం చ దృష్ట్వా సత్యస్య పూజనం, గోపాః కుర్వన్తి సంతుష్టా భక్తియుక్తాః సబాన్ధవాః. రాజా దృష్ట్వా తు దర్పేణ గత్వా తం ననామ సః, సంస్థాప్య పునరాగత్య భుక్తాః సర్వేయథేప్సితమ్. తతః ప్రసాదం సంత్యజ్య రాజా దుఃఖమవాప సః, తస్య పుత్రశతంనష్టం ధనధాన్యాదికం చ యత్. తేనరాజాపునఃకర్తుం సత్యదేవస్య పూజనం, మనసా తు వినిశ్చిత్య యయౌ గోపాలసన్నిధౌ, తతో౽సౌ సత్యదేవస్య పూజాం గోపగణైః సహ. భక్తిశ్రద్ధాన్వితో భూత్వా చకార విధినానృపః, సత్యదేవప్రసాదేన ధనపుత్రాన్వితో౽భవత్. ఇహ లోకే సుఖం భుక్త్వా చాన్తే సత్యపురం యయౌ, య ఇదం కురుతే సత్యవ్రతం పరమదుర్లభం, శృణోతి చ కథాం పుణ్యాంభక్తియుక్తఃఫలప్రదాం, ధనధాన్యాదికం తస్య భవేత్సత్యప్రసాదతః. దరిద్రో లభతే విత్తం బద్ధో ముచ్యేత బంధనాత్, భీతో భయాత్ప్రముచ్యేత సత్యమేవ న సంశయః. ఈప్సితం చ ఫలం భుక్త్వా చాన్తే సత్య

పురం వ్రజేత్. ఇతి వః కథితం విప్రాః సత్యనారాయణవ్రతం, యత్కృత్వా సర్వదుఃఖేభ్యో ముక్తో భవతి మానవః, విశేషతః కలియుగే సత్యపూజా ఫలప్రదా. కేచిత్కాలే వదిష్యన్తి సత్యమీశం తమేవ చ, సత్యనారాయణం కేచిత్సత్యదేవం తథాఽపరే. నానారూపధరో భూత్వా సర్వేషామీప్సితప్రదః, భవిష్యతి కలౌ సత్యవ్రతరూపీ సనాతనః. య ఇదం పఠతే నిత్యం శృణోతి మునిసత్తమాః, సత్యం నశ్యన్తి పాపాని సత్యదేవప్రసాదతః పంచమోఽధ్యాయః.

ఇతి సత్యనారాయణవ్రతకథా సమాప్తా.

శ్రీసత్యనారాయణకథ.

శ్రీమన్మహీమండలవలయిత నవఖండమధ్యస్థంబగు నీభరతఖండంబున నైమిశారణ్యక్షేత్రంబున దీర్ఘసత్రయాగంబు జేయుచో నచ్చట శౌనకాదిమహర్షులు అఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండును సకలగుణోపేతుండును మునిగణస్తోత్రపాత్రుండును నగు సూతునిం గాంచి ధీసమేతా, మనుజుని చే ధనదారపుత్ర పశ్వాది ఫలంబులును నాముష్మికఫలంబులును కోరఁబడుచున్నవిగదా. ఇవి వ్రతంబులచేతనా, చాంద్రాయణాది తపోవిశేషంబులచేతనా, బ్రాహ్మణశుశ్రూషచేతనా మనుజునకు పైఁజెప్పిన యైహికాముష్మికంబులు లభించును. వానిని వినఁగోరెదము. చెప్పఁదగియుండిన నానతిమ్ము అని వేఁడఁగా సూతుండు నిజగురుం డగు వ్యాసుని ధ్యానంబుజేసి మునివరులంగని అయ్యలారా! తాముజేసిన ప్రశ్నరీతిగా దేవర్షిశ్రేష్ఠుండును బ్రహ్మమానసపుత్రుండును నైననారదుండు నారాయణునిదలంచి

ప్రశ్నజేయఁగా సాక్షాద్భగవంతుం డగు హృషీకేశుండు నారదునిం జూచి చెప్పినవిధంబుగా మీకు నే దెలిసినంత పెద్దల వలన విన్నంత మీకువిస్తరంబుగాఁ జెప్పెద; భక్తిశ్రద్ధధ్యాన గరిష్ఠులై వినుండు. ఒకానొక కాలమందు దేవర్షియైననారదుండు లోకానుగ్రహేచ్ఛగలిగి సకలలోకంబులంజరించుచుఁ గ్రమంబుగా మర్త్యలోకంబునకు వేంచేసి జనులం బొడగాంచి అక్కటా! నానావిధరోగసులం జనించుచు నానావిధదుఃఖంబు లనుభవించుచు జన్మాంతరపాపములచే ఖేదము లనుభవించుచుండెడి మానవుల కేయుపాయంబుచే నివి తొలంగు నని తలపోసి వైకుంఠమున కేఁగి యందు శాంతాకారుండును చతుర్భుజుండును శంఖచక్రగదాపద్మవనమాలాద్యలంకృత దివ్యవిగ్రహుండు నై శోభిల్లుపరమపురుషునిం గాంచి వెన్నిధింగన్న పేదయుంబోలె పరమానందభరితుండై యీతీరున స్తోత్రంబుచేయం దొడఁగె మహానుభావా! త్రిమూర్త్యాత్మకా! త్రిగుణాతీతా! నిరంజనా! నిర్గుణా! సగుణా! ఆదిమధ్యాంతరహితా! అచ్యుతా! అనంతకల్యాణగుణాధారభూతా! సకలసుగుణోపేతా! ధీసమేతా! శ్రీమన్నారాయణా! ఆర్తత్రాణపరాయణా! అని నుతిఁ జేసి యనేకవిధంబుల వేఁడుటను విని భక్తౌఘపాపనివారకుండగు నారాయణుండు పరమానందంబుఁ జెంది నారదా! నీవూరక రావుకదా! నీవిచ్చోటికి విచ్చేయుటకుంగారణం బేమి సాంతంబుగ నానతిమ్మనుఁడు నతని నుద్దేశించి స్వామీ; మానవలోకమునందు మానవులు నానావిధవ్యసనంబు లనుభవించుచు నానావిధజన్మంబులొందుచు పూర్వజన్మాంతరపాపంబులచేమిగుల

బాధలనొందుచున్నారు. అట్టి బాధ లానరుల కేవ్విధంబున నివ
ర్తించునట్టిసూక్ష్మోపాయంబు నా కుపదేశింపుము. అయ్యది మీ
యాజ్ఞానుసారంబుగ భూలోకమునకుంజని యాబాధ లుడుపం
దగినయోచనచేసెద నానతిమ్మనివేఁడిన నారదునింగాంచి యిట్లని
చెప్పఁదొడంగె. నారదా! దుష్టగుణనిగ్రహంబు జేయఁదగినయో
చనజేయుట శిష్టులకు ప్రతిపాదితంబేగదా! యిట్టికష్టంబులొందు
చుండిన కష్టనరులకు వ్యసననిరసనంబును ఐహికాముష్మికఫలప్ర
దంబును గలుగఁజేయందగిన సులభోపాయంబు జెప్పెద నాక
ర్ణింపుము. నారదా! స్వర్గమర్త్యపాతాళాది చతుర్దశ భువనం
బులయందు ప్రస్తుతముసేయుచుండువ్రతములలోపల నుత్తమం
బైనవ్రతం బొక్కటి కలదు. అది సత్యనారాయణవ్రతంబు.
అది నీయందు గలిగిన వాత్సల్యాతిశయంబుచే లోకంబునఁ
బ్రకాశింపఁ జేయందలఁచియున్నాను. ఆవ్రతంబునుయథావిధిగా
నాచరించిన సకలదుఃఖములు బోఁదోలి సుఖంబు లనుభ
వించి పిదప మోక్షసామ్రాజ్యంబు జెందుదురని చెప్పంబడు
వాక్యంబుల కానందంబుజెంది నారదుండు స్వామీ! యావ్రత
మెట్టిది. దానివిధానమెట్టిది. పూర్వ మెవ్వరిచే నాచరింపఁబడి
నది. మఱియు నేకాలమునందుఁ జేయవలయు, సవిస్త
రంబుఁగా జెప్పుమని ప్రార్థించిన నారదునింగాంచి నారాయ
ణుండు మునీంద్రా! నాచేఁజెప్పంబడిన సత్యనారాయణవ్రతంబు
వ్యసనశాంతియు సుఖసమృద్ధియు పుత్త్రాభివృద్ధియు ధనధాన్య
సంపత్తియు సర్వకార్యజయంబును గలుగఁజేయునుగాన నీవ్ర
తంబున కిది ఫలంబని యెఱుంగవలయు. ఒకానొకమాసంబున
నొకానొకపుణ్యక్షేత్రంబున మానవుండు భక్తిశ్రద్ధాగరి

ష్ఠుండై ప్రదోషకాలమునం దనుష్ఠించి ప్రార్థించవలయు. ఆసమయంబున బ్రాహ్మణమిత్రబంధుజన పరివేష్టితుండై కదళీఫల ఘృతక్షీరగోధూమపిష్టశర్కరగుడమిశ్రితంబులగు నైవేద్యంబులు భక్తిచేనిడి యనంతరము భూసురులను తాంబూలాదులచేఁ దృప్తులంజేసి తదనంతరము పుత్రమిత్రకళత్రాదులతో తత్సత్యనారాయణవ్రతకథాశ్రవణ పారాయణంబుజేసి పదంపడి బంధుజనబ్రాహ్మణాన్నప్రదానంబుఁజేసి వ్రతేశ్వరనివేదిత భక్ష్యభోజ్యాదుల పాదాంశంబు దాను భుజించి సత్యనారాయణస్మరణపూర్వకంబుగ నృత్తగీతాది సకలవాద్యంబులతో మందిరంబునకుఁ బొందుగాఁ జేరవలయు నిటులఁజేసిరేని మానవుల కిష్టార్థసిద్ధిగలదు. మఱియు విశేషముగా కలియుగమునందీ సత్యనారాయణవ్రత మిష్టఫలసిద్ధికై లఘూపాయంబని భగవంతుఁడు భాగవతశిఖామణియగు నారదమహామునికి నెఱింగించెనని సూతుండు శౌనకాదులకుం జెప్పెను.

ఓమునులారా! పూర్వము కాశీపట్టణములో విశేషదరిద్రుఁడగునొక్కభూసురుండు క్షుత్పిపాసలచే మిగులవగపొంది ప్రతిదినము సంచరించుచుండ నీబీదబ్రాహ్మణునిజూచి కరుణించి పురుషోత్తముండు కృపాసముద్రుండు గాన కపటవృద్ధబ్రాహ్మణరూపంబున నాతనికిఁ బ్రసన్నుండై యోవిప్రోత్తమా! నీవెవ్వఁడవు? యెచ్చటనుండి యెచ్చటికిఁబోవుచున్నావు? నీముఖవైవర్ణ్యము జూడ నీవు మిగులఁగొందలపడునట్లు గాన్పించెడిని. నీసవిస్తారంబు నాకుఁ దేటపఱుపుమనవుడు నామొదుసలిపాఱుం డిట్లనిచెప్పనారంభించెను. స్వామీ! నేను దుస్సహామగు దారిద్ర్యముచేమిగుల డస్సి భిక్షార్థమిల్లిల్లుద్రిమ్మరియు పుడిసెడుబియ్యము సహా దొరు

కుట మిగులదుర్లభముగ నున్నదనియు కాన నిట్టిదరిద్రనిరస నంబును మోక్షకారణంబునగు గార్యంబు నాకుఁగృపజేయుమా యని పెక్కు వెఱంగులఁ బ్రార్థింప నాకృతకవిప్రుం డా వృద్ధ బ్రాహ్మణున కిట్లని చెప్పందొడంగె. ఓవిప్రపుంగవా! భక్తిశ్రద్ధ ధ్యానగరిష్ఠుండవై వినుము. సత్యనారాయణుండను పేరుగల విష్ణువు సకలవాంఛితార్థంబుల నొసంగువాఁడు గావున మను ష్యుం డాసత్యనారాయణవ్రతం బాచరింపవలయు, నయ్యది ఐహికాముష్మికంబులను దేహసౌఖ్యదంబును గీర్తిప్రదంబును నగును. అని యద్దాని ననుష్ఠింపవలసినవిధానంబుల నెఱింగించి కృతకమహీసురుం డగుసత్యనారాయణుం డంతర్హితుండయ్యె. అంత నావృద్ధభూసురుండు నాముదుసలిపాఱుని వేసంబునొంది వచ్చిన లచ్చిమగనిచే నుపదేశింపబడినవ్రతము చేయ సమకట్టి యారాత్రి నిదురనుసహించదలి యేకాగ్రచిత్తుండై ప్రాతఃకాలం బునలేచి యావ్రతంబు నిరాతంకముగ జరగగలందులకు వల యుద్రవ్యమార్జింపఁ బనిబూన దైవానుగ్రహంబున నాతనికి నధికద్రవ్యము సంప్రాప్తంబయ్యె. నంత నాతండు కుటుంబబంధు జనసమేతుండై సత్యనారాయణవ్రతంబు సమగ్రంబుగ నిర్వ ర్తించి తద్వ్రతమాహాత్మ్యంబుచే సమస్తదుఃఖదరిద్రనివార ణుండై యఖిలైశ్వర్యయుక్తుండాయెను. అదిమొదల లాబ్రాహ్మ ణుండు ప్రతిమాసము సత్యనారాయణవ్రతంబొనర్చి సర్వపాప నివర్తితుఁడై దుర్లభంబగుమోక్షపదవింజెందెఁ గానఁ బుడమి యం దేమానవుం డీవ్రతం బాచరించునో అట్టివాఁడు సకల దుఃఖంబులయందుండి తొలంగి సర్వసుఖంబులం బొందునని దేవశ్రేష్ఠుండగు నాదిదేవుండు దేవర్షియైననారదునకుఁ జెప్పె

ని ట్లాభగవంతునిచేఁ జెప్పఁబడినదానిని మహామునులారా! మీకు నేవచించితి నన, శౌనకాదిమహామునులు సూతుని నుద్దే శించి పౌరాణికోత్తమా! మున్ను దరిద్రంబుచే నవస్థపడినబ్రాహ్మ ణుం డానతిచ్చినప్రకారం బాకర్ణించి భూమియందు మరెవ్వ రీ సత్యనారాయణవ్రతం బాచరించిరి, వివరింపుమా యని సూతు నింబృచ్ఛచేయ. నాతండు ప్రమోదభరితుండై చెప్పుచున్నాఁడు. ఓమునులారా! యీవ్రతంబాచరించిన బ్రాహ్మణుండు విభవాను సారముగబంధుమిత్రకుటుంబములతో నీవ్రతంబాచరింపనుద్యు క్తుఁడైన కాలంబు నొకకట్టియలమ్మువాఁడు ఆబ్రాహ్మణుని గృహ వేదికపై తనకట్టెలమోపును దించి పిపాసార్తుడై తద్గృహంబు లోనికింజని యాపృథ్వీసురునింగాంచి జోహారొనర్చి స్వామీ! మీచే జరిపింపఁబడువ్రతం బెయ్యది? దాని నిర్వర్తించిన వారికిం గలుగుఫలంబెద్ది? నాకుం గృపచే నానతి మ్మనుడు కట్టియలమ్మువానికి నావిప్రసత్తముం డిట్లని చెప్పందొడఁగె. ఓయీ! యీవ్రతంబునకు సత్యనారాయణ వ్రతం బని పెద్ద లందురు. దీని నాచరించినవారికి సర్వాభీష్టము లబ్బు. దరి ద్రంబుబాయు, నిది యనుభవసిద్ధంబు. ఇందులకు సందియంబు లేదనుటకుఁ దార్కాణ మొక్కటికలదు వినుము. వాక్రు చ్చెద. తొల్లి నేను మహాదరిద్రము ననుభవించి పరితపించుచు భిక్షాటనంబునకుం జనుచుండ యాదృచ్ఛికంబుగ నొకవృద్ధబ్రా హ్మణుండు నన్నుంగనుంగొని నాదుర్దశనారసి తన్నివారకం బగు నీవ్రతం బుపదేశించె. తదుపదేశంబున నేనొనర్చి కృతార్థుండ నైతినన నాకట్టియలమ్మువాఁ డెంతే సంతసిల్లి మదుక్తప్రకారంబున దానుం జేయఁదలపోసి నీరుద్రావి యన్నంబుభోనేసి తనయూరికిం

బోయి తనజీవితాధారంబగు కట్టెలవ్యాపారంబుచే విశేష ద్రవ్యమార్జించి యీసత్యనారాయణవ్రతమును కుటుంబబంధు హితసమేతంబుగా నాచరించి తద్వ్రతమాహాత్మ్యంబుచే అష్టై శ్వర్యము లనుభవించుచు సుఖంబుగనుండి యంతంబున విష్ణు లోకంబుఁ జెందెను.

మునులారా! యిందులకు మఱియొక యితిహాసంబు గలదు చెప్పెద వినుండు. తొల్లి జితేంద్రియుండును సత్యభాష ణుండును సాధుజనపూజానిరతుండును నైన ఉల్కాలముఖుం డనుపేరు గల రాజశ్రేష్ఠుం డొక్కరుండు గలఁడు. అతఁడు ప్రతిదినము దేవాలయంబునకుఁ బోవుచు బ్రాహ్మణుల కతి వినయంబుతో వాంఛితార్థంబుల నొసంగుచు విశేషముగ్ధు రాలును పతివ్రతయునగు నిజపత్నీసహితుండై నదీతీరంబున నీ సత్యనారాయణవ్రతంబును నారంభించి చేయుచుండెను. ఇట్లు వ్రతము నాచరించుచుండ నచ్చోటికి సాధు వనునొకవైశ్యుండు బేరమునిమిత్తము విశేషధనసహితుండై వచ్చి యానదీతీరంబున నోడనిలిపి రాజుసమీపమునకు వచ్చి వినయపురస్సరముగా నొకప్రశ్న జేసెను. రాజా! లోకమునఁ బ్రాయికంబుగ నాచరింపఁ బడువ్రతమాహాత్మ్యంబులను నీవు పెద్దలచే నెఱింగినవాఁడ వగుటవలన నట్టివ్రతములలో నుత్తమంబగు వ్రతంబెయ్యదియో నేవినఁగోరెద నని పెక్కుతెఱంగులఁ బ్రార్థింప నాభూపాలుండు కృపాతరంగితహృదయుండై యాకోమటి నుద్దేశించి చెప్పుచు న్నాఁడు. ఓసాధూ! ఈలోకంబున నాచరింపబడువ్రతంబులలో నుత్తమంబగు వ్రతంబు సత్యనారాయణవ్రతంబని యార్యులు వక్కాణింప విని సంతానార్థినైన నేను అనంతకల్యాణగుణుం

డును దివ్యమంగళ విగ్రహుండును సర్వవ్యాపియు నైనవిష్ణు మూర్తిపూజ యను నీ వ్రతంబును స్వకుటుంబయుక్తుండనై యాచరించుచున్నానని చెప్పెను. పిమ్మట నా కోమటి మిగు లాసక్తిగలవాఁడై భూపాలగ్రామణీ! మీ రెద్దానిఁగోరి యీ వ్రతం బాచరించుచున్నారో అది నాకు నపేక్షణీయం బగుట వలన నాకు నుపదేశింపవలయునని ప్రార్థించిన వల్లెయని యా మంత్రరాజం బాసాధువునకుఁ గ్రమంబున నుపదేశించె. తద నంతర మావిట్కులచంద్రుండగుసాధువు కుతుకభరితుండై స్వదేశంబుచేరి తనగృహిణికి నీసత్యనారాయణవ్రతం బెఱిం గించి నా యభీష్టప్రకారము నాకు సంతానము ప్రాప్తించెనేని నే నావ్రతంబు సాంగంబుగ నెరవేర్చెదనని సంకల్పించుకొనిన కొంతకాలంబునకుఁ దనకులసతియగు లీలావతి గర్భంబుఁ దాల్చి పదియవమాసంబున క్షపాకరసమానాస్య యగు నొకకన్యారత్న ముంబడసెను. ఇట్టి కన్యాలలామంబు దినదినప్రవర్ధమానయగు చుకళావతీనామంబునవఱలుచుండె నిట్లుకొంతకాలఁబు గడువఁ గళావతికి తండ్రి వివాహప్రయత్నంబుసేయఁ గమకించి తన మిత్రులతో నాలోచించి తగినవరుని వరసికండని దూతలఁబంప వారు తమదేశంబునఁ గాంచీనగరంబునకేఁగి యప్పత్తనంబుననుం డు నొక్కరూపయౌవనసంపన్నుం డగువైశ్యకుమారుని వెంటఁ బెట్టుకొని వచ్చిరి. అట్లేగుఁదెంచిన వైశ్యకుమారునిం జూచి యత్యానందభరితులై జననీజనకులు బంధుహితవర్గంబు రావించి సుముహూర్తంబున నాతనికిఁ దమకూఁతు నిచ్చి వివాహం బొన ర్చిరి. కాని తాము సంకల్పించుకొనినప్రకారము వ్రతము నిర్వ ర్తింపరైరి. అనంతరము సాధువును అల్లుండును వ్యాపారనిమి

త్తము చంద్రకేతుం డను రాజుచేఁ బరిపాలింపఁబడిన రత్న సానుపురంబునకుం జని సముద్రతీరంబున విడిసి యల్లుండును దానును బేరమాడుచుండిరి. అట్టికాలమున సత్యనారాయణుండు వ్రతముచేయమఱచిన సాధువును జూచి దారుణమైన కోపము ప్రజ్వలింప వీఁడు దారుణంబగు కష్టమును దుఃఖమును బొందుఁగాక యని శపియించెను తోడన తచ్ఛాపానుసారముగ నాచోరుండు వాలాయముగ రాజగృహంబున నాభరణంబులు దొంగిలించుకొనిపోయి వ్యాపారము జేయువారికి విక్రయించుచు నొకనాఁడు రాజభవనంబున రవణంబులు దొంగిలించికొనివచ్చుచుండ రాజభటులచేఁ దఱుమఁబడి పరుగిడుచు వచ్చి వారివలనిభయంబుచే సముద్రతీరంబున బేరము జేయుచుండిన నీయిద్దరుకోమట్లముంగలంబడ వైచిపోయిరి. అట్లు పరుగిడిన తస్కరుల నెరుకి యొందంగానక నీకోమట్లవశమున నామండనంబు లుండునట్లు సడిరియొజెంగి వారియొద్దికివచ్చి ధనంబు బుజువగుటచే నిరువురను బంధించి రాజువద్దికిఁగొనివచ్చి రాజోత్తమా! తమభవనరాజంబున వెరసిపోయినధనం బీచోరులవద్దనున్నయది. వీరుఁచూడ పాఁతదొంగలుగఁ గనఁబడుచున్నారు. కాన వీరికిఁ దామాజ్ఞయీవలయుననిన అదేప్రకారము రాజునాజ్ఞయొసంగె. అనంతరము రాజభటు లతికోపంబున వీరికాళ్లు చేతులు సంకెలలచేబంధించి కారాగృహంబునం బడవైచి వారిధనమంతయు రాజుబొక్కసంబుఁజేర్చిరి. ఇట్లుండ సాధువుభార్యయగులీలావతియు కొమార్తె యగుకలావతియు నిరువురు పరమానందంబున నుండఁ జోరులు వీ రిలుదూఱి సర్వస్వముదొంగిలించుకొనిపోయినందున తినఁగూడు, కట్టబట్టయు లేక లేమిడిచేఁ

బ్రతిగృహంబునఁ దిరిపె మెత్తికొనుచుండిరి. ఇట్లుండ నొకానొక దినంబునఁ గలావతి ప్రొద్దుబోయి రాఁగాఁ దల్లి యది యేమని యడుగ నొక్కచోఁ గొందఱు సత్యనారాయణవ్రతంబుఁ జేయుచుండ నా వ్రతాచరణంబును జూచుచు నక్కథను వినుచుంటి నని చెప్పిన కొమార్తెపలుకుల కులికిపడి కూఁతురా! ఈవ్రతంబును సంకల్పించి చేయని కారణంబుచేఁ గాఁబోలు మన కిట్టి చెట్టలు సంప్రాప్తించె. తత్పరిహారార్థంబు మనము సత్యనారాయణవ్రతముచేయుట కుద్యుక్తు లగుదము. అట్లుచేసిన మనవారు సౌఖ్యంబుగ ధనమార్జించుకొని గృహంబున కరుగుదెంతురు. మనకు సర్వసౌఖ్యంబు లబ్బును, మనకుఁ బోయిన ధనంబు మగుడవచ్చును. కనుక వ్రతంబుచేయుటకు దృఢచిత్తులమై యుండవలయునని, స్వబంధుయుక్తంబుగ వ్రతంబు నాచరించె. వ్రతాంతమున స్వామీ! నాభర్తయు నల్లుండును శీఘ్రంబున గృహంబునకు రావలయు నని ప్రార్థింప దీనత్రాణపరాయణుం డగు నారాయణుండు చంద్రకేతుమహారాజు స్వప్నంబున దర్శనం బిచ్చి రాజా! నీవు కొద్దిరోజులకుమున్ను కారాగారమం దుంచిన సాధు వను కోమటిని వానియల్లుని విడుదలఁ జేయుము వారియొద్దనుండి నీవు గ్రహించిన ధనమునంతయు వారికి మగుడ నొసంగుము. అట్లీయకయున్న నీ ధనపశుపుత్రమిత్రకళత్రాదుల నశింపఁ జేయుచున్నా నని పలికి యంతర్ధానంబునొందె నంత నా రాజు వేఁకువనే లేచి సభాభ్యంతరమునకు వచ్చి తనమంత్రులకుఁ దన స్వప్నము నెఱింగించి బంధికృతులగు నిద్దఱుకోమట్లను విడుదలఁ జేయు నట్లానతిచ్చిన భటులు తదాజ్ఞానుసారము వారిసంకెలల

నూడఁదీసి వారిని రాజుమ్రోల నిలిపిరి. అనంతరము రాజును వారివిషయము నెఱుఁగక తాఁ జేసినయపరాధమునకై తన్ను క్షమించునట్లు పలువెఱంగులఁ బ్రార్థించి వీడ్కొల్పె, నంత నీ కోమ ట్లిరువురును సంతోషముతో నోడనెక్కివచ్చుచుండఁగా, నచ్చట సముద్రతీరమున నొక్క సన్యాసి వేషధారియైనసత్య నారాయణస్వామి ప్రత్యక్షమై, సాధువును జూచి యోయీ! ఓడలో నేమున్నది ? అని యడుగఁగా, సాధువు గర్వముతో దీనిలో నేమియున్న నీకేమి, మొహరు వేసెదవా ? తీఁగలతో నల్లినతట్టలు బుట్టలు నున్నవని చెప్పెను. ఆదివిని సన్న్యాసిఅట్లే యగుఁగాక యని చెప్పి సముద్రతీరంబున నుండెను సన్యాసి వెళ్లిన కొంతసేపటికి సాధువు ఓడలోపలఁ బోయి చూడఁగా, నచ్చట ధనమునకు మాఱుగా లతాపాత్రములుండుట చూచి విచారపడఁ బోడఁగఁగా నల్లుఁడు మామగారిని జూచి, యిది మనము సన్యాసిని ధిక్కరించినదోషము. ఆతఁడు సత్యనారా యణమూర్తియే కాని సామాన్యుఁడు గాఁడు. మన మాతని ప్రార్థించి మనధనముం బడయంగలమని చెప్పఁగా, సాధువు సన్యాసియొద్దకుఁ బోయి, తమతప్పిదమును మన్నింప వేఁడిరి. అతఁడు వారియెడఁ గరుణించి, మరల ధనంబొసఁగి నీవు నేఁడు మొదలు సత్యనారాయణవ్రతం బాచరించెద వేనినీకు సకల సంపదలు గలుగు నని చెప్పి యంతర్ధానమాయెను. తర్వాత వారు తమ నగరసమీపంబునకు ముందుగాఁ దమపనివానిని తమ రాకను దెలుపుటకై పంపఁగా, వాఁడు వెళ్లి సాధువు భార్యతోను కూఁతురితోను వారిరాకను దెలిపెను. అప్పుడు సాధువుకూఁతురు సత్యనారాయణవ్రతంబు చేయుచుండి,

ప్రసాదంబు గైకొనకయే వచ్చెను. దానివలన కలావతిభర్త ధనముతో సముద్రమున మునిఁగెను. అంత కలావతియు, దాని తల్లిదండ్రులును బహువిధంబుల దుఃఖించి, యిది సత్యనారాయణమహిమగాని వేఱుగాదని నిశ్చయించి, సత్యనారాయణునిం బ్రార్థింపఁగా నప్పుడు సత్యనారాయణుఁడు ప్రత్యక్షమై ఓసాధూ! నీకూఁతురు సత్యనారాయణవ్రతంబు నేయుచుండి ప్రసాదంబు గైకొనకయేవచ్చినది. కావున నేనునీయల్లుని సముద్రమున ముంచితి నని చెప్పఁగాఁ గలావతి తనయపరాధము నెఱిఁగి, యింటికి వెళ్లి సత్యనారాయణప్రసాదంబుఁ గైకొని వచ్చునప్పటికి, తనభర్త నీటినుండి లేచి క్షేమములో దరిఁ జేరెను. అంత వారందఱు గృహమునకు వెళ్లి యది మొదలు పున్నమ, సంక్రాంతి మొదలగు పుణ్యదినంబులందు వ్రతంబుఁ జేయుచుండిరి. వారు సత్యనారాయణవ్రతంబు నేయుట వలన నిహలోకసుఖంబుల ననుభవించి, యంతమున సత్య లోకంబు నొందిరి.

ఓ మునులారా! మఱియొకకథ చెప్పెద వినుఁడు తుంగధ్వజుఁ డనురాజొక్కఁడుండెను. అతఁడు సత్యనారాయణప్రసాదము విడిచి దుఃఖము నొందెను. అతఁడొక్కనాఁడు అడవికివెళ్లి పెక్కుమృగంబులను సంహరించి, యొకమఱ్ఱిచెట్టునీడకు రాఁగా నచ్చట గొల్లలు సత్యనారాయణపూజ చేయుటచూచియు, రాజ్యగర్వముచే సత్యనారాయణస్వామికి మ్రొక్కక యా గొల్లలు సత్యనారాయణప్రసాదము తెచ్చియిచ్చినను గైకొనక తనపురంబునకు వచ్చెను అట్లారాజు సత్యనారాయణునిఅలక్ష్య పఱచినందున నాతని నూర్వురుకొడుకులును జచ్చిరి. ధనధాన్య

సంపదలెల్లఁ దఱిఁగిపోయెను. తర్వాత, ఆరాజు తనకిట్టియాపదలు వచ్చినందులకుఁ గారణము సత్యనారాయణస్వామిని దిరస్కరించుటయే కాని వేరుకాదని తెలిసినవాఁడై గొల్లలకడకు వెళ్లి వారితోఁగూడి తానును భక్తితో సత్యనారాయణవ్రతంబాచరించి, యాసత్యనారాయణునియనుగ్రహంబువలన, పుత్రపౌత్ర ధనధాన్యాదులను బడసి, యవసానంబున సత్యలోకంబు నొందెను. ఈవ్రతంబు నాచరించినవారు, దరిద్రులగువారైనను ధనము నొందుదురు. కారాగృహమువనుండువారు విముక్తులగుదురు. భయమునొందినవారు భయంబునుబాయుదురు. ఓమునులారా! వేయేల యీకలియుగంబున సత్యనారాయణవ్రతమే మహాఫలప్రదమైనది. ఈవ్రతకథను విన్నవారును, జదివినవారును సత్యదేవునిప్రసాదమువలన సకలపాపములనుండి తొలఁగుదురు.

శ్రీ సత్యనారాయణవ్రతకథ సంపూర్ణము.

రథసప్తమీవ్రతము.

(అస్యాం స్నానవిధిరుక్తః. అరుణోదయవ్యాపిన్యాంస్నానం కార్యమ్. తదుక్తం మదనరత్నే స్మృతిసంగ్రహే—సూర్యగ్రహణతుల్యా సా శుక్లా మాఘస్య సప్తమీ, అరుణోదయవేళాయాం స్నానం తత్ర మహాఫలమ్. మాఘే మాసి సితే పక్షే సప్తమీ కోటిపుణ్యదా, కుర్యాత్స్నానార్ఘ్యదానాని చాయురారోగ్యసంపదః. దినద్వయే అరుణోదయవ్యాప్తే పూర్వైవ గ్రాహ్యా సౌవర్ణే రాజతే. తామ్రే భక్త్యా లోహమయే తథా, తైలేన వర్తిర్దాతవ్యా మహాపాత్రే తు.

(సమాహితమనా భూత్వా దీపం శిరసి ధారయేత్,
౦ హృదయే ధ్యాత్వా చేదం మన్త్రముదీరయేత్.
నమస్తే రుద్రరూపాయ రసానాం పతయే నమః, .అరుణార్క
నమస్తేఽస్తు హారిదశ్వ నమోఽస్తుతే. జలే ప్రదీపాన్ సంస్థా
ప్య సంతర్ప్య పితృదేవతాః, లోలార్కరథసప్తమ్యాం స్నా
త్వా గంగాదిసంగమే. సప్తజన్మకృతైః పాపైర్ముక్తిర్భవతి
తత్క్షణాత్. ఇతిగర్గః. షష్ఠీసప్తమియోగే వా రథారూఢాంశు
మాలినః, యోగోఽయం పద్మకో నామ సహస్రార్కగ్రహై
స్సమః.)

(ఏదినమున సప్తమి యరుణోదయకాలమున కున్నదో,
ఆదినముననే స్నానమును రథసప్తమీవ్రతంబును జేయవలెను.
ఒకవేళ రెండుదినములలో నరుణోదయమున సప్తమియున్న
యెడల మొదటిదినమే గ్రాహ్యము. షష్ఠినాఁ డేకభుక్తముతో
నుండి, సప్తమినాఁ డరుణోదయముననే స్నానముచేసి, సువర్ణ
రజత, తామ్రలోహపాత్రములలో దేనియందైనను దైలము
పోసి దీపము వెలిఁగించి, సూర్యప్రతిమను లిఖించి, షోడశోప
చారంబులఁ బూజింపవలయును. ఆ పుణ్యకాలము సంక్రాంతి
పుణ్యకాలముంబోలినది. అట్టిపుణ్యకాలమున గంగాదినదులందు
దీపములను విడిచి, పితృతర్పణము మొదలగువాని నాచరించి,
సూర్యుని నుపాసించిన వారికి సప్తజన్మములందుఁ జేసిన పాపం
బులు దొలఁగిపోవును. షష్ఠీసప్తమి యోగము పద్మక మనఁ
బడును. ఇట్టి యోగము వేయిసూర్యగ్రహణములతో సమ
మని గర్గమహామునిచే వచింపఁబడియున్నది.)

అత్ర వ్రతే షష్ఠ్యామేకభుక్తం కృత్వా సప్తమ్యా మరుణోదయవేళాయాం శిష్టాచారాత్ సప్తార్కపర్ణాని సప్తబదరీపర్ణాని శిరసి నిధాయ స్నానం కార్యమ్. తత్ర మన్త్రః. యదా పన్మత్కృతం పాపం మయా జన్మసు జన్మసు, తన్మే రోగం చ శోకం చ మాకరీ హన్తు సప్తమీ. ఏతజ్జన్మకృతం పాపం. యచ్చ జన్మాన్తరార్జితం, మనోవాక్కాయజం యచ్చ జ్ఞాతాజ్ఞాతే చ యే పునః. ఇతి సప్తవిధం పాపం స్నానాన్మే సప్తసప్తికే, సప్తవ్యాధిసమాయుక్తం హర మాకరి సప్తమి. స్నానానన్తరమర్ఘ్యం చ దాతవ్యం మన్త్రపూర్వకమ్ సప్తసప్తివహ ప్రీత సప్తలోకప్రదీపన, సప్తమీసహితో దేవ గృహాణార్ఘ్యం దివాకర. ఇత్యర్ఘ్యం దత్వా. స్నానానంతరం ఆచమనాది దేశకాలకీర్తనాన్తే మమ శ్రీసూర్యనారాయణప్రీతి ద్వారా ఇహ జన్మని జన్మాన్తరే చ అఖణ్డసౌభాగ్య పుత్రపౌత్ర ధనధాన్యాది మనసీప్సితకామనాసిద్ధయే శ్రీసూర్యనారాయణ పూజాం కరిష్యే. ఇతి సంకల్ప్య, గణపతిపూజనకలశార్చన సంభారప్రోక్షణాన్తే రక్తచన్దనేన రథారూఢం సూర్యం విలిఖ్య తస్మిన్ సూర్యయన్త్రే వా. ధ్యేయః సదా సవితృమణ్డలమధ్యవర్తీ నారాయణః సరసిజాసనసన్నివిష్టః, కేయూరవాన్మకరకుండలవాన్ కిరీటీ హారీ హిరణ్మయవపుర్ధృతశఙ్ఖచక్రః. ఇతి సూర్యం ధ్యాత్వా. పద్మాసనః పద్మకరః పద్మగర్భసమద్యుతిః, సప్తాశ్వరథసంస్థశ్చ ద్విభుజః స్యాత్సదా రవిః. ఇత్యావాహనాది షోడశోపచారానర్పయేత్. నైవేద్యార్థం తత్రైవ పాయసం నిర్మాయార్పయతీత్యాచారః. పూజాన్తే. నమః సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతిస్థితినాశహేతవే, త్రయీ

నమ త్రిగుణాత్మ ధారిణే విరించినారాయణశంకరాత్మనే.
త్వా, రక్తాక్షతపుష్పాల్యోపేతాన్యర్ఘ్యాణి దద్యాత్. సప్త
సప్తి...వాకర. ఇతి మన్త్రేణాథ వామిత్రాయ నమ ఇదమర్ఘ్యం
సమర్పయామి ఏవం రవయే ఇదమ...యామి. సూర్యాయ
ఇదమ్ భానవే ఖగాయ. పూష్ణే హిరణ్యగర్భాయ. మరీ
చయే ఆదిత్యాయ సవిత్రే. అర్కాయ భాస్కరాయ ఇదమ్.
ఇతి. ఏకచక్రో రథో యస్య దివ్యః కనకభూషితః, స మే భవతు
సుప్రీతః పద్మహస్తో దివాకరః, ఆవాసనమ్ యస్య స్మృత్వా
చ...ఇత్యాదిపూజాం సమాపయేత్.

రథసప్తమీవ్రతకల్పః సమాప్తః.

సంకటచతుర్థీవ్రతము.

ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ మమ సర్వ
విఘ్న నివృత్తిద్వారా సకలకార్యసిద్ధ్యర్థం స్కాన్దపురాణోక్త
ప్రకారేణ సంకటచతుర్థీకల్పోక్తసిద్ధి వినాయక పూజాం కరిష్యే.
తదంగకలశపూజాం కరిష్యే, ఇతి సంకల్ప్య. శుచౌదేశే గోమయే
నోపలిప్య తత్రాష్టదళపద్మం లిఖిత్వా తత్ర కలశం స్థాప్య
తస్యోపరి వేణుపాత్రే గణేశం ప్రతిష్ఠాప్య తత్రాదౌ ద్వార
పూజా. పూర్వద్వారే ద్వారశ్రియైనమః, దక్షిణద్వారే ద్వార
శ్రియై నమః, గౌర్యై నమః, గౌరీపతయే నమః, పశ్చిమద్వారే
ద్వారశ్రియై నమః, రత్యై నమః, రతిపతయే నమః, ఉత్తర
ద్వారే ద్వారశ్రియై నమః, మహ్యైనమః, యజ్ఞవరాహాయ
నమః. అథ పీఠపూజా. గం గణపతయే నమః, దక్షిణదిశి

